Pubilshed from Tirupathi

PRGI NO : APTEL/25/A2316

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




తిరుపతి TIRUPATHI | సంపుటి : 01 Vol.No : 01 | సంచిక : 291 Issue No : 291 | మంగళవారం Tuesday | జూలై 7, 2026 7 JULY 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana

## వనరుల సద్వినియోగంతోనే

# రాష్ట్ర సమగ్రాభివృద్ధి

- హార్టీకల్చర్ సిరులకు లింగాల మండలం కేస్ స్టడీ
- 51.88 చదరపు కి.మీ. విస్తీర్ణంలో 'వైజాగ్ బే సిటీ'
- ప్రైవేట్ భాగస్వామ్యంతో 3 రీజియన్లలో స్పోర్ట్స్ సిటీలు
- 2 నెలల్లో ఏఈఆర్, టీఈఆర్ మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయండి
- ప్రజలు, ప్రజాప్రతినిధుల అభిప్రాయాల తర్వాతే తుది ప్రణాళిక
- విశాఖ, అమరావతి, తిరుపతి ఎకనామిక్ రీజియన్లపై సమీక్షలో సీఎం చంద్రబాబు

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : ఉద్యానవన పంటల సాగుతో తలసరి ఆదాయంలో సరికొత్త రికార్డ్ సృష్టించిన కడప జిల్లా లింగాలం మండలం స్ఫూర్తితో రాయలసీమను గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. తిరుపతి ఎకనామిక్ రీజియన్ పురోగతికి హార్టికల్చర్ గ్రోత్ ఇంజిన్ అవుతుందని...25కు పైగా ఉద్యాన ఉత్పత్తులు సాధించేలా చూడాలన్నారు. ఈ ప్రాంత స్థితిగతులు మార్చే శక్తి హార్టికల్చర్‌కు ఉందని...తిరుపతి ఎకనామిక్ రీజియన్ మాస్టర్ ప్లాన్‌లో రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని నిర్దేశించారు.



పూర్వోదయ పథకం కింద రూ.40,000 కోట్లు, ప్రైవేట్ పెట్టుబడుల రూపంలో వచ్చే మరో రూ.60,000 కోట్లు ఉద్యానవన రంగానికి ఊతమిస్తాయని అధికారులకు సీఎం చెప్పారు. పారిశ్రామికంగా అత్యంత అభివృద్ధి చెందిన ప్రాంతాల కన్నా...సీమలోని ఓ మండలంలో ప్రజల తలసరి ఆదాయం అధికంగా ఉండటాన్ని అధ్యయనం చేయాలని సీఎం అన్నారు. కడప జిల్లా లింగాల మండలంలో ప్రజలు రూ. 7.30 లక్షలు తలసరి ఆదాయం కలిగి ఉండడం హార్టికల్చర్ పంటల సాగు వల్ల కలిగే లాభాలకు నిదర్శనమని సీఎం స్పష్టం చేశారు. హార్టికల్చర్ కు అత్యంత అనువైన రాయలసీమలో ఆ దిశగా ప్రజలను మరింత ప్రోత్సహించాలన్నారు. సీమలో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలను తీసుకువస్తే అక్కడ ప్రజల జీవన ప్రమాణాలు పూర్తిగా మారుతాయని సీఎం అన్నారు. ఆ దిశగా జిల్లా అధికారుల నుంచి ఎమ్మెల్యేలు, మంత్రుల వరకు ప్రణాళికతో పనిచేయాలన్నారు.

2 పేజీలో..



## జకార్తాలో మోదీకి అరుదైన


# గౌరవం..

### స్వయంగా వచ్చి ఆహ్వానించిన ఇండోనేషియా అధ్యక్షుడు

- ఇండోనేషియాకు చేరిన ప్రధాని మోదీ
- స్వయంగా వచ్చి ఆహ్వానించిన అధ్యక్షుడు ప్రబోవో
- యుద్ధ విమానాలతో మోదీ విమానానికి ఎస్కార్ట్
- ద్వైపాక్షిక సంబంధాల బలోపేతంపై చర్చలు
- ప్రంబనన్ ఆలయ సముదాయం సందర్శించనున్న మోదీ
- రక్షణ, వాణిజ్య సహకార విస్తరణపై దృష్టి

- మిగతా 2లో..

## ఏపీలో పలువురు ఐపీఎస్‌ల బదిలీ




ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి: రాష్ట్రవ్యాప్తంగా పలువురు ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ కూటమి ప్రభుత్వం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. పలు జిల్లాలకు ఓఎస్డీలు ,అదనపు ఎస్పీలను నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అధికారిక ఆదేశాలు జారీ అయ్యాయి. మార్కాపురం జిల్లా ఓఎస్డీ అడ్మిన్‌గా నవజ్యోతి మిశ్రా, రాజమహేంద్రవరం అదనపు ఎస్పీ అడ్మిన్‌గా పాటిల్ దేవ్ రాజ్‌ను నియమించింది.

2 లో



## ఏపి హైకోర్టులో ముగ్గురు అదనపు న్యాయమూర్తులు ప్రమాణ స్వీకారం

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి: ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానంలో అదనపు న్యాయమూర్తులుగా సునీత గంధం,ఆలపాటి గిరిధర్, పురుషోత్తమ్ కుమార్ చింతలపూడి అలియాస్ సీహెచ్ పురుషోత్తమ కుమార్ లు సోమవారం ప్రమాణం చేశారు.

2 లో



## బంకీపూర్ ఉప ఎన్నికలో పోటీ చేస్తున్నా

### ప్రశాంత్ కిశోర్

పాట్నా : ప్రత్యక్ష ఎన్నికల బరిలోకి దిగనున్నట్లు ఎన్నికల వ్యూహకర్త, జన్ సురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిశోర్ ప్రకటించారు. బిజెపి అధ్యక్షుడు నితిన్ నబిన్ రాజీనామాతో ఖాళీ అయిన బీహార్‌లోని బంకీపూర్ అసెంబ్లీ సీటుకు జరిగే ఉప ఎన్నికలో తాను పోటీ చేస్తానని కిశోర్ వెల్లడించారు. ఈ ఎన్నిక రాష్ట్రంలోని బిజెపి ప్రభుత్వంపై రిఫరెండం వంటిదని, అక్కడున్న 4 లక్షల ఓటర్లు మార్పు కోరుతూ తనకు ఓటేయాలని పిలుపునిచ్చారు. ఆదివారం ప్రశాంత్ కిశోర్ పాట్నాలో మీడియాతో మాట్లాడుతూ .

- మిగతా 2లో..

## అంతర్జాతీయ టూరిజం హబ్‌గా

# తెలంగాణ



ప్రజాభూమి ప్రతినిధి, తెలంగాణను : తెలంగాణను అంతర్జాతీయ స్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. ఈ దిశగా ఎంసీఆర్ హెచ్ఆర్‌డీలోని బోధి పెవిలియన్‌లో సోమవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యాటక శాఖపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు.

- సీఎం రేవంత్ కీలక ఆదేశాలు
- పర్యాటక రంగంపై సీఎం రేవంత్ ఉన్నతస్థాయి సమీక్ష
- తెలంగాణను అంతర్జాతీయ టూరిజం హబ్‌గా తీర్చిదిద్దే లక్ష్యం
- తారామతి బారాదరి, దుర్గం చెరువు అభివృద్ధికి ఆదేశాలు
- వికారాబాద్, వీరభద్రస్వామి ఆలయ అభివృద్ధిపై దృష్టి
- మరిన్ని ఎకో పార్కులు, ఫ్యూచర్ సిటీలో అర్బన్ ఫారెస్ట్ ప్రాజెక్టులు
- పురానాపూల్‌ను పర్యాటక కేంద్రంగా మార్చే ప్రతిపాదన

రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాలను ప్రపంచ స్థాయి ప్రమాణాలతో అభివృద్ధి చేయాలని అధికారులను ఆదేశించారు. తారామతి బారాదరిని ప్రముఖ పర్యాటక కేంద్రంగా మరింత అభివృద్ధి చేయాలని, దుర్గం చెరువును పూర్తిస్థాయి టూరిజం హబ్‌గా తీర్చిదిద్దాలని సూచించారు. మంజీరా, దిల్‌కుషా గెస్ట్‌హౌస్‌లను ఆధునికీకరించాలని చెప్పారు. టూరిజం హబ్ డెవలప్‌మెంట్ పథకం కింద వికారాబాద్‌ను అభివృద్ధి చేయాలని, అక్కడి వీరభద్రస్వామి ఆలయ అభివృద్ధికి యాదాద్రి తరహాలో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పర్యావరణహిత పర్యాటకానికి ప్రాధాన్యమిస్తూ 'క్యూర్' పరిధిలోని అటవీ భూములను 'ఎకో టూరిజం' కింద అభివృద్ధి చేయాలని సీఎం సూచించారు.

2 పేజీలో..



## పీజీఆర్ఎస్ దరఖాస్తుల

# పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

- పట్టణ ప్రాంత స్థానిక సంస్థల్లో జీరో వేస్ట్ లక్ష్యం
- రియల్ టైమ్ గవర్నెన్స్ నుంచి వివిధ అంశాలపై సీఎం చంద్రబాబు సమీక్ష

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి: రియల్ టైమ్ గవర్నెన్స్ కేంద్రం నుంచి రియల్ టైమ్‌లోనే ప్రజల సమస్యలు, ఇబ్బందులపై రెస్పాన్స్ అందాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు దిశానిర్దేశం చేశారు. వేగంగా స్పందించగలిగితేనే పౌరులకు మెరుగైన సేవల్ని అందించగలుగుతామని ఆయన స్పష్టం చేశారు. సీఎస్ ఆధ్వర్యంలో మల్టీ డిపార్ట్మెంట్ కోఆర్డినేషన్ సమావేశం జరగాలి. విశాఖ సముద్రం తీరంలో బోటు మునిగి మత్స్యకారులు గల్లంతైన ఘటనలో తక్షణ స్పందనగా ఏపీ విభాగాలు ఎలా స్పందించాయన్నదే కీలకమని అన్నారు. ఆర్టీజీఎస్ కేంద్రం 24 గంటలూ ప్రజలకు సేవలందించేలా చర్యలు చేపట్టాలని సీఎం నిర్దేశించారు. 5 రోజుల జిల్లాల పర్యటన అనంతరం అమరావతికి చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు సచివాలయంలోని ఆర్టీజీఎస్ కేంద్రంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

2 పేజీలో..



## ప్రశ్నిస్తే అక్రమ కేసులా?

### మాజీ మంత్రి అంబటి రాంబాబు

ప్రజాభూమి ప్రతినిధి, గుంటూరు : రాజకీయ కక్షలతో ప్రజాస్వామ్యాన్ని కూటమి ప్రభుత్వం ఖూనీ చేస్తుం దని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు మండిపడ్డారు. సోమవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. రాష్ట్రంలో శాంతిభద్రతలు కాపాడాల్సిన పోలీసులు ప్రతిపక్షాలపై కేసులు పెడుతున్నారని.. సోషల్ మీడియా యాక్టివిస్టులను లక్ష్యంగా చేసుకుని వరుస అరెస్టులు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

2 లో



## కాన్పుల మధ్య విరామం..

# తల్లీబిడ్డకు క్షేమం

- 11 నుంచి 18 వరకు ప్రపంచ జనాభా దినోత్సవ ప్రచారం
- ముగ్గురు పిల్లలు కలిగిన దంపతులకు నగదు పురస్కారం
- మంత్రి సత్య కుమార్ యాదవ్

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి: కాన్పుల మధ్య తగిన విరామం పాటిం చడం, అవాంఛిత గర్భధారణలను నివా రించడం, కుటుంబ నియంత్రణ సేవల ను ప్రజలకు చేరువ చేయడమే లక్ష్యంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేక ప్రచార కార్యక్ర మా లు చేపట్టనున్నారు. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా జూలై 11 నుంచి 18వ తేదీ వరకు అన్ని జిల్లాల్లో

2 పేజీలో..

## శ్రీలంక జైలులో ఖైదీల ఘర్షణ

### ఘర్షణలో 25 మంది మృతి

కొలంబో: శ్రీలంకలోని నెగొంబో జైలులో ఖైదీల మధ్య జరిగిన ఘర్షణలో 25 మంది మరణించినట్లు సమాచారం. ఈ ఘటనలో 100 మందికి పైగా గాయపడ్డారని రాయిటర్స్ నివేదించింది. కొలంబోకు సుమారు 35 కిలోమీటర్ల దూరంలో ఉన్న నెగొంబోలోని జైలులో ఆదివారం ఈ ఘటన జరిగింది. దాడిని ఆపేందుకు ప్రయత్నించిన నలుగురు జైలు గార్డులు కూడా మరణించారు. రెండు డ్రగ్ ముఠాలకు చెందిన ఖైదీల మధ్య తలెత్తిన వివాదం ఈ పెద్ద ఘర్షణకు దారితీసింది. ఘర్షణ తీవ్రతరం కావడంతో, మహిళల సెల్‌లోని ఖైదీలు పైకప్పుపైకి ఎక్కి తమను విడుదల చేయాలని డిమాండ్ చేసినట్లు ఎన్‌డిటివి విడుదల చేసిన నివేదికలో పేర్కొంది.

2 పేజీలో..



# వనరుల సద్వినియోగంతోనే రాష్ట్ర సమగ్రాభివృద్ధి

సచివాలయంలో సోమవారం రాష్ట్రంలోని మూడు ఎకనామిక్ రీజియన్లపై అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. విశాఖ, అమరావతి, తిరుపతి కేంద్రాలుగా 3 రీజియన్ల అభివృద్ధికి కార్యాచరణపై పలు మార్గదర్శకాలను సూచించారు. ఇప్పటికే విశాఖ ఎకనామిక్ రీజియన్ ప్రణాళిక ఆవిష్కరించగా... వచ్చే 2 నెలల్లో అమరావతి, తిరుపతి ఎకనామిక్ రీజియన్ల మాస్టర్ ప్లాన్ కూడా సిద్ధం చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. మాస్టర్ ప్లాన్ సిద్ధమయ్యాక ముసాయిదాను ప్రజలు, ప్రజాప్రతినిధులకు అందుబాటులో ఉంచి అభిప్రాయాలు తీసుకోవాలని సూచించారు. దానికి అనుగుణంగా తుది ప్రణాళికను రూపొందించాలని చెప్పారు. జిల్లాల కలెక్టర్లు ఏ రంగాల్లో తమ ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు అవకాశం ఉందో ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు.

**అంతర్జాతీయ ప్రమాణాలతో స్పోర్ట్స్ సిటీలు :** అమరావతి, తిరుపతి, విశాఖలో అంతర్జాతీయ క్రీడా పోటీలు నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సీఎం స్పష్టం చేశారు. ప్రైవేట్ భాగస్వామ్యంతో మూడు ప్రాంతాల్లోనూ స్పోర్ట్స్ సిటీల అభివృద్ధి జరగాలన్నారు. ఏపీకి ఉన్న సుదీర్ఘ తీరప్రాంతంలో సూర్య లంక సహా వివిధ ప్రాంతాల్లోని బీచ్ ఫ్రంట్ లను అభివృద్ధి చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేయాలని సూచించారు. సూర్య లంక బీచ్ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ తయారు చేయాలని సీఎం నిర్దేశించారు. తీరప్రాంత పర్యాటకం, గ్లోబల్ బిజినెస్-ఇన్నోవేషన్ ఎకో సిస్టమ్, గ్లోబల్ టాలెంట్-ఎలైట్ లివింగ్ అనే 3 పిల్లర్లపై 'వైజాగ్ బే సిటీ' అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. విశాఖ ఎకనామిక్ రీజియన్‌లోని 51.88 చదరపు కి.మీ. విస్తీర్ణంలో 'వైజాగ్ బే సిటీ' అభివృద్ధికి పెట్టుబడులు పెట్టేలా ప్రముఖ సంస్థల్ని ఆహ్వానించాలన్నారు. బే సిటీలో 3,291 ఎకరాల ప్రభుత్వ భూమి లభ్యత ఉందని గుర్తించినట్టు ఈ సందర్భంగా అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. అలాగే విశాఖ ఎకనామిక్ రీజియన్లో ఇప్పటికి మొత్తం 49 ప్రాజెక్టులు రాగా...వీటిలో 18 ప్రాజెక్టులు గ్రౌండ్ అయ్యాయని, మరో 12 త్వరలో గ్రౌండ్ కానున్నాయని అధికారులు వివరించారు. మరో 19 ప్రాజెక్టులు ప్రణాళిక దశలో ఉన్నాయని చెప్పారు. అయితే వీటితో పాటు వచ్చే 3 నెలల్లో లక్ష చదరపు అడుగుల్లో ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్, హోటళ్లు, ఐటీ ప్రాజెక్టులు వచ్చేలా చూడాలని సీఎం లక్ష్యాన్ని నిర్దేశించారు. అరకు-పాడేరు-విశాఖను పర్యాటక సర్కిల్‌గా రూపొందించి ప్రత్యేక ఆకర్షణ తీసుకురావాలన్నారు. పోర్టులు, ఫిషింగ్ హార్బర్లతో విశాఖ ఎకనామిక్ రీజియన్ అభివృద్ధికి ఎంతో ఆస్కారం ఉందన్నారు. వెల్నెస్ సెంటర్లకు ప్రత్యేకంగా భూ కేటాయింపులు జరపాలన్నారు.

**అమరావతి ఎకనామిక్ రీజియన్ :**
రాష్ట్ర జనాభాలో 32 శాతం అమరావతి ఎకనామిక్ రీజియన్‌లో నివసిస్తున్నారని... భౌగోళికంగా 33 శాతం విస్తరించి ఉందని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. భౌగోళికంగా రాష్ట్రానికి మధ్యలో ఉండటం, నైపుణ్యం కలిగిన మానవ వనరులు ఉండటం ఏఈఆర్‌కు కలిసొచ్చే అంశమని అన్నారు. పశ్చిమ గోదావరి, ఏలూరు,
కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, మార్కాపురం, ప్రకాశం...మొత్తం 9 జిల్లాలు అమరావతి ఎకనామిక్ రీజియన్ పరిధిలో ఉండగా... వీటిలో అన్నింటికన్నా కృష్ణా జిల్లా తలసరి ఆదాయంలో ముందుందని అధికారులు చెప్పారు. జిల్లాల వారీగా రీజియన్ అభివృద్ధి జరిగేలా వర్క్ షాపులు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఆక్వా, పామాయిల్, కోకో ఉత్పత్తులతో పాటు...కొల్లేరు సరస్సును రీజియన్ అభివృద్ధి కోసం వినియోగించుకునేలా ప్రణాళికలు రూపొందించాలని సీఎం సూచించారు.

**వీఈఆర్, ఏఈఆర్‌తో పోటీపడేలా టీఈఆర్ :** ఖనిజ సంపద నుంచి హార్టికల్చర్ వరకు...పుణ్యక్షేత్రాల నుంచి పర్యాటక ప్రాంతాల వరకు రాయలసీమకు ఉన్న అనుకూలతను మార్కెటింగ్ చేసుకోవాలని సీఎం అన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు కలిసి పనిచేస్తే పెద్దఎత్తున పెట్టుబడులు... తద్వారా యువతకు ఉపాధి లభిస్తుందన్నారు. విశాఖ, అమరావతి రీజియన్లతో పోటీ పడేలా తిరుపతి ఎకనామిక్ రీజియన్ అభివృద్ధి జరగాలన్నారు. తిరుపతి, శ్రీకాళహస్తి, శ్రీశైలం వంటి ఆధ్యాత్మిక ప్రదేశాలు, ఐఐటీ వంటి విద్యా సంస్థలు, గోల్డ్, ఐరన్ ఓర్, లైమ్ స్టోన్ వంటి ఖనిజ వనరులు రాయలసీమ అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. గండికోట, హార్సిలీహిల్స్, తలకోన వంటి పర్యాటక ప్రాంతాలను ఇంటిగ్రేట్ చేయాలన్నారు. శ్రీసిటీ దేశంలోనే నెంబర్ వన్ ఇండస్ట్రియల్ పార్క్‌గా నిలుస్తోందని...అలాగే ఓర్వకల్లు, కొప్పర్తి పారిశ్రామికవాడలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. స్పేస్, ఏరోస్పేస్, డిఫెన్స్, డ్రోన్స్, రెన్యువబుల్ ఎనర్జీ, ఆటోమొబైల్, ఫుడ్ ప్రాసెసింగ్, ఎలక్ట్రానిక్స్... ఇలా అన్ని రంగాల్లోనూ పెట్టుబడులకు తిరుపతి రీజియన్ అనుకూలమన్నారు. ఇచ్ఛాపురం నుంచి చెన్నయ్ వరకు నాలుగు వరుసల రైల్వే లైన్ వస్తోందని... మౌలిక వసతులను వినియోగించుకుని టీఈఆర్‌ను మరింతగా ఎలా అభివృద్ధి చేయాలో ఆలోచన చేయాలన్నారు.

**0.90 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా టీఈఆర్ :** స్వర్ణాంధ్ర 2047 విజన్ మేరకు 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఏపీని తయారు చేయాలన్న లక్ష్యంలో భాగంగా ..తిరుపతి ఎకనమిక్ రీజియన్ వాటాగా 0.90 ట్రిలియన్ డాలర్లకు చేరుకోవాలని లక్ష్యం పెట్టుకున్నట్టు ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. టీఈఆర్ ప్రణాళికల కోసం ముగ్గురు సభ్యులతో కూడిన కమిటీ ఏర్పాటు చేశామన్నారు. తిరుపతి, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు, కడప, అనంతపురం, శ్రీ సత్యసాయి, కర్నూలు, నంద్యాల, చిత్తూరు, అన్నమయ్య...మొత్తం 9 జిల్లాలను సమగ్రంగా అభివృద్ధి చేసేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని అధికారులు చెప్పారు. ప్రతీ 2 నెలలకు ఒకసారి 3 ఎకనామిక్ రీజియన్లపై సమీక్ష నిర్వహిస్తామని... వచ్చే సమావేశం నాటికి ఏఈఆర్, టీఈఆర్ మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయాలని అధికారులు ముఖ్యమంత్రి ఆదేశించారు. సమీక్షలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్, ఈ మూడు రీజియన్ల ప్రత్యేక అధికారులు ముఖేష్ కుమార్ మీనా, సురేశ్ కుమార్, యువరాజ్ లు పాల్గొన్నారు.

## సంపాదకీయం

### హోటళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలి

కుళ్లిన ఆహార పదార్థాలు, బొద్దింకలు, చెత్తా చెదారం నిండిన కిచెన్, కాలం చెల్లిన ఆహార పదార్థాలు, ఇలా ఒక్కటేమిటీ అన్నీ కంపే. ఇటీవలి కాలంలో తెలంగాణ రాజధ్వాని ఘనత వహించిన హైదరాబాద్‌లో వరుస దాడుల్లో మన హోటళ్ల బండారం బయటపడింది. ఆకలితో నకనకలాడుతున్న వారంతా ఆవురావురుమని తింటున్న ఆహారపదార్థాలు కుళ్లిన, కాలం చెల్లిన పదార్థాలతో తయారు చేస్తున్నారని అధికారులు బయట పెట్టారు. ఎంతో నమ్మకంతో హోటల్‌కు వెళ్లిన వారికి ఇలాంటి తిండి పెడుతూ కోట్లు వెనకేసుకుంటున్న హోటళ్లను మూసేయాల్సిందే. వారిని వెనక ఉండి నడిపిస్తున్న రాజకీయ నాయకుల భరతం పట్టాల్సిందే.ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న వారిని అస్సలు వదలకూడదు. ఎందుకంటే వీరి వండివారుస్తున్న తిండి వల్ల ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు. కొత్త కొత్త జబ్బులు కొని తెచ్చుకుంటున్నారు. ఇవన్నీ గుర్తించి ఇలాంటి హోటల్ వాళ్లపై కఠిన చర్యలు తీసుకుంటే తప్ప హైదరాబాద్ పరువు కాపాడుకోలేం. ఇటీవల నగరరంలో వరుసగా ఫుడ్ సేఫ్టీ అధికారులు దాడులు చేసి వందల కేసులు నమోదు చేశారు. ప్రఖ్యాత హోటళ్లలోనే కంపు కొట్టేలా కిచెన్‌లు ఉంటున్నాయి. కుళ్లిన మాంసాన్ని ఫ్రీజర్‌లో పెట్టి వండి మన ముఖాన పడేస్తున్నారు. ఇకపోతే మేక మాంసంలో ఎద్దుమాసం కలిపి అమ్ముతున్న వారు హోటళ్లకు కూడా దానిని సరఫరా చేస్తున్నారు. ఇవన్నీ చూస్తుంటే హైదరాబాద్ హోటళ్లు అంటేనే భయమేసేలా దారుణమైన పరిస్థితి తయారయ్యింది. కొంతకాలం పాటు ఎవకవరు కూడా హోటల్‌కు వెళ్లకుండా ఉంటే వారు దారికొచ్చేలా ఉన్నారు. ప్ర.ంలో హైదరాబాద్ అంటే ఎంతో పేరుంది. పర్యాటక రంగంలో ప్రపంచంలో మంచి స్థానం సంపాదించుకుంది. అంతర్జాతీయ పెట్టుబడులన్నీ హైదరాబాద్‌లోనే పెడుతున్నారు. ఐటి రంగంలో బాగా విస్తరించింది. అనేక అంతర్జాతీయ కంపెనీలు ఇక్కడ ఉన్నాయి. దీంతో దేశవిదేశీయులు అనేకమంది ర ఓజూ హైదరాబాద్ సందర్శనకు వస్తుంటారు. ఇలాంటి ప్రతిభ ఉన్న భాగ్యనగరం కాస్తా మసకబారిపోతోంది. నగరంలోని హోటళ్లు, రెస్టారెంట్లు ఇలా కుళ్లిన, కాలం చెల్లిన ఆహార పదార్థాలను వండిపెడితే వారి ఆరోగయం ఏం కాను. మనం తినే ఆహారం పరిస్థితి దారుణంగా ఉ ందన్న నిజాలు దాడులతో తెలిసింది. ఇటీవలి కాలంలో వరుసగా ఆహార భద్రతా అధికారులు జరిపిన మెరుపు దాడుల్లో వెలుగుచూసిన దృశ్యాలు చూ స్తుంటే, మనం తింటున్నది ఆహారమా లేక విషమా అనే భయం కలుగుతోంది. ఒకవైపు పర్యాటక భాగ స్వామ్యాల గురించి చర్చలు జరుపుకుంటూనే, మరోవైపు మన నగరంలోని కనీస పరిశుభ్రతను కూడా కాపాడుకోలేక పోతున్నాం. ప్రజలు కూడా తమ పరిసరాలు కాపాడుకోవడం లేదు. నగరాన్ని చెత్తతో నింపి నరకకూపంగా మార్చేస్తున్నారు. ఇది రకమైన అభివృద్ధి అన్నది ప్రజలు ఆలోచించాలి. ట్రాఫిక్ జామ్‌లు, వరదలొస్తే నాలాలు పొంగడం, రోడ్లు చెరువులను తలపించడం, ఎక్కడ పడితే అక్కడ చెత్తకుప్పలు తలపించడం దారుణం కాక మరోటి కాదు. ఇలాంటి దుర్భర పరిస్థితులు మంచిదా అన్నది ప్రజలు కూడా ఆలోచన చేయాలి. ఇది ఖచ్చితంగా మన నగరాన్ని మనమే చేజేతులా నాశనం చేసుకుంటున్నామని గుర్తించాలి. హైదరాబాద్ నగరం గ్లోబల్ వేదికగా మారుతున్న వేళ ప్రజలుగా మనమంతా ఎలా ఉండాలో తెలుసుకోవాలి. అందమైన ఆకాశ హర్మ్యాలు ఉంటే సరిపోదు. ఇక్కడికి వచ్చే పర్యాటకులు హైదరాబాద్ అందాలను చూసి మురిసి పోవాల్సిందే. అలాగే పరిశు భ్రత కూడా ఇక్కడ ముఖ్యం. అలాగే ఇక్కడ దొరికే తిండి మంచిదనే భరోసా ఉండాలి. సామాన్యుడు కడుపు నిండా భోజనం చేసి, ఆరోగ్యంగా బయటకు వస్తాడనే భరోసా కల్పించడం పాలకుల ప్రాథమిక బాధ్యత. కానీ, నేడు పరిస్థితి దానికి విరుద్ధంగా ఉంది. అధికారులు దాడులు చేసిన ప్రతిసారీ గడువు
ముగిసిన నిల్వలు, కుళ్ళిన మాంసం, అపరిశుభ్రమైన వంటశాలలు, ఎలుకలు, బొద్దింకల స్వైరవిహారం దర్శనమిస్తున్నాయి. ఇదంతా ఒకేరోజులో పుట్టుకొచ్చిన సమస్యలు కావు. సంవత్సరాల తరబడి వ్యవస్థలో పెనవేసుకుపోయిన అవినీతికి, అధికారుల నిర్లక్ష్యానికి, యజమానుల కాసుల కక్కుర్తికి నిదర్శనం. అధికారులు తనిఖీలు చేసి, ఏదో నామమాత్రపు జరిమానాలు విధించి, హోటల్ యజమానిని వదిలేయడం వల్ల వస్తున్న ఉపద్రవంగా గుర్తించాలి. హోటళ్లలో అపరిశుభ్రత, కాలం చెల్లిన పదర్థాలను వాడితే కఠిన చర్యలు ఉండాలి. అవసరమైతే ఆ హోటల్‌లను మూసేయాలి.
జరిమానాలు విధించాఇ. హోటల్ నిర్వహణలో నిబంధనలు పాటించకపోతే, అది ప్రజారోగ్యంతో చెలగాటంగానే చూడాలి. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న నేరంగా పరిగణించి, అందుకు తగ్గట్లుగా కఠిన చర్యలు తీసుకోవాలి. ఆయా హోటళ్ల యజమానులను రక్షించే రాజకీయ దగుల్బాజీలను పట్టుకోవాలి. దాడులు జరిగినప్పుడు కొన్ని రోజులు హడావుడి చేయడం, ఆ తర్వాత మళ్లీ మామూలే అనిపించడం వల్లనే ఈ వ్యాపారస్తుల్లో ఏమాత్రం భయం ఉండటం లేదు. నిజానికి, మన నగరం ప్రపంచ స్థాయి పర్యాటక కేంద్రంగా ఎదగాలంటే, హోటల్ పరిశ్రమలో కఠినమైన 'ఫుడ్‌సేఫ్టీ ఆడిట్ విధానాన్నితీసుకు రావాలి. నిబంధనలు అతిక్రమించిన హోటల్ లైసెన్స్ ను శాశ్వతంగా రద్దు చేయాలి. ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా కఠిన చర్యలు తీసుకుంటారన్న భయం కల్పించాలి. అప్పడే మన హోటల్ వ్యవస్థ బాగుపడుతుంది. లేకుంటే ఇలాగే కుళ్లిన ఆహార పదార్థాలతో ప్రజల ప్రాణాలతో చెలగటం తప్పదు.

# 'కాన్పుల మధ్య విరామం.. తల్లీబిడ్డకు క్షేమం'

కార్యక్రమాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు. 'పిల్లల మధ్య ఎడం పాటిద్దాం.. ఆరోగ్యవంతమైన, సంతోషకరమైన కుటుంబాన్ని నిర్మిద్దాం' అనే నినాదంతో ఈసారి ప్రచారం సాగనుంది. గర్భధారణకు సరైన సమయాన్ని ఎంచుకోవడం, కాన్పుల మధ్య తగిన విరామం పాటించడం వల్ల తల్లీబిడ్డల ఆరోగ్యానికి మేలు కలుగుతుందనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లనున్నారు. ముగ్గురు అంతకంటే ఎక్కువ మంది పిల్లలు కలిగిన దంపతులకు నగదు పురస్కారాన్ని అందచేయనున్నామని మంత్రి సత్యకుమార్ తెలిపారు. ప్రతి జిల్లాలో మూడు జంటల(మొత్తం 54 జంటలు)కు రూ.5 వేల చొప్పున నగదును అందచేస్తామని తెలిపారు. కాన్పు, కాన్పునకు మధ్య కనీసం రెండేళ్లపాటు ఎడమ పాటించిన దంపతులకు కూడా నగదు పురస్కారాన్ని ఇస్తామని తెలిపారు. ప్రతి జిల్లాలో ఆరు గంటలకు పై విధంగానే రూ.5వేల చొప్పున నగదు అందచేస్తామని మంత్రి తెలిపారు. ఎక్కువ మంది ఉంటే లక్కీ డిప్ ద్వారా లబ్ధిదారులను ఎశిపిక చేస్తామని తెలిపారు. కాన్పు, కాన్పునకు మధ్య కనీసం రెండేళ్ల వరకు విరామం పాటిస్తే తల్లీబిడ్డల ఆరోగ్యానికి మంచిదని వైద్యులు సూచిస్తున్నారు. ఈ విధానాన్ని పాటిస్తే మాతృత్వ మరణాల్లో 30 శాతం, శిశు మరణాల్లో 10 శాతం వరకు తగ్గుతాయని పేర్కొన్నారు. యుక్తవయస్సు గర్భధారణలు ఎక్కువగా నమోదవుతున్న జిల్లాలు, మండలాలపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నారు. ప్రసవానంతరం అమర్చే గర్భనిరోధక సాధనం, 'అంతరా' సూది తదితర పద్ధతులపై అవగాహన కల్పించనున్నారు.
జిల్లా, మండల స్థాయిలో సమావేశాలు, ర్యాలీలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. పంచాయతీరాజ్ సంస్థలు, పురపాలక సంఘాలు, స్వయం సహాయక సంఘాలు, మహిళా శిశు అభివృద్ధిశాఖ సిబ్బంది, ఇతర ప్రజా భాగస్వామ్య సంస్థలను ప్రచారంలో భాగస్వాములను చేస్తున్నట్లు రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఖ. ఎ. చీ.చక్రధర్ బాబు తెలిపారు.

**వైద్యులు ఇతర సిబ్బందికి కూడా :** ఉత్తమంగా పనిచేసిన వైద్యులు, సిబ్బందికి నగదు పురస్కారాలు ఇవ్వనున్నట్లు చక్రధర్ బాబు తెలిపారు. కార్యక్రమాల నిర్వహణకు రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు కలిపి రూ.2 లక్షల చొప్పున మొత్తం రూ.56 లక్షలను విడుదల చేశామని చెప్పారు.

## బంకీపూర్ ఉప ఎన్నికలో పోటీ చేస్తున్నా

... 2006 నుంచి బంకీపూర్ నుంచి ఎన్నికవుతున్న నితిన్ నబీన్ ఈ ఏడాది ఏప్రిల్‌లో రాజ్యసభకు ఎన్నికవడంతో ఎమ్మెల్యే సీటుకు రాజీనామా చేశారని తెలిపారు. ఈ నెల 30వ తేదీన ఈ స్థానానికి ఉప ఎన్నిక జరగనుందని, తనకు మద్దతివ్వాలని కాంగ్రెస్, ఆర్జేడీలతో పాటు బిజెపి ని కోరుతానన్నారు. తాము పోటీ చేస్తామని ఆర్జేడీ ప్రకటించిందన్నారు. బీహార్ రాజకీయాల్లో బంకిపూర్ అసెంబ్లీ ఉప ఎన్నిక బిజెపి, జన్ సూరజ్ పార్టీలకు ప్రతిష్టాత్మక పోరుగా మారింది. బిజెపి కి కంచుకోటగా భావించే ఈ స్థానానికి జూలై 30న పోలింగ్ జరగనుంది. ఆగష్టు 3వ తేదీన ఓట్ల లెక్కింపు జరుగనుంది. ఈ ఎన్నిక ఒకవైపు బిజెపి సంస్థాగత బలానికి, నితిన్నబీన్ రాజకీయ వారసత్వానికి పరీక్ష కాగా, మరో వైపు 2025 బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలైన ప్రశాంత్ కిషోర్.. ఈ ఉప ఎన్నిక తన పార్టీ బలోపేతానికి అవకాశంగా భావిస్తున్నారు.

## ప్రశ్నిస్తే అక్రమ కేసులా?

"యూట్యూబర్ ప్రశ్న రావణ్, జర్నలిస్టు కేవీఆర్ మా పార్టీకి చెందినవారు కాకపోయినా వారిపై నమోదు చేసిన అక్రమ కేసులను వ్యతిరేకిస్తున్నాం. తప్పు చేస్తే కోర్టులో నిరూపించాలి. కేసుల మీద కేసులు పెట్టి వేధించడం చట్టవిరుద్ధం. ప్రశ్న రావణ్‌పై ఐదుసార్లు అరెస్ట్, బెయిల్, మళ్లీ అరెస్ట్ చేయడం అధికార దుర్వినియోగానికి నిదర్శనం...రిమాండ్ ఇవ్వని కోర్టులను దాటేందుకు యూఏపీఏ కేసు పెట్టడం న్యాయవ్యవస్థకే సవాల్. ఉగ్రవాదులపై ఉపయోగించే చట్టాన్ని ఓ యూట్యూబర్‌పై ప్రయోగించడం దారుణం. అన్యాయంగా కేసులు ఎదుర్కొంటున్న వారికి వైఎస్సార్‌సీపీ లీగల్ సపోర్ట్ అందిస్తుంది. సాయి కృష్ణ, కాంతికుమార్, ప్రశ్న రావణ్, కేవీఆర్.. ఎవరు మా పార్టీ వాళ్లు కాకపోయినా అన్యాయానికి వ్యతిరేకంగా నిలుస్తాం. బాధితులనే నిందితులుగా మార్చే ధోరణిని వైఎస్సార్‌సీపీ సహించదు. ప్రభుత్వాన్ని విమర్శిస్తే యూఏపీఏ.. అధికారాన్ని పొగిడితే రక్షణ అనే పరిస్థితి నెలకొంది. రాష్ట్ర సమస్యలను వదిలేసి సోషల్ మీడియా యాక్టివిస్టులపై ప్రభుత్వం కక్ష సాధింపు చేస్తోంది. మమ్మల్ని దూషించే వారిపై చర్యలు లేవు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే మాత్రం అరెస్టులా?. జనవరి 31న నా ఇంటిపై జరిగిన దాడిపై నిందితుల అరెస్టు కోరుతూ ఈ నెల 29న డీజీపీ కార్యాలయానికి వెళ్లి వినతిపత్రం ఇస్తాం. ఈ దుర్మార్గమైన పాలనను ప్రజలు గమనించి తగిన తీర్పు ఇవ్వాలి" అని అంబటి రాంబాబు పేర్కొన్నారు.

## శ్రీలంక జైలులో ఖైదీల ఘర్షణ

దీంతో పైకప్పులోని కొంత భాగం కూలిపోయి పలువురు మహిళలు గాయపడ్డారు. ఈ ఘర్షణకు కారణమేమిటో స్పష్టంగా తెలియరాలేదు. గాయపడిన వారిని వెంటనే ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటన వెలుగులోకి వచ్చిన తర్వాత సోమవారం ఉదయం ఖైదీల బంధువులు జైలు ముందు గుమిగూడారు. మృతులు, గాయపడిన వారి గురించి అధికారులు సమాచారం సేకరిస్తున్నారు.



# జకార్తాలో మోదీకి అరుదైన గౌరవం..

**ఇండోనేషియా :** మూడు దేశాల పర్యటనలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం ఇండోనేషియా రాజధాని జకార్తాకు చేరుకున్నారు. రెండు రోజుల పర్యటన కోసం అక్కడి చేరుకున్న ఆయనకు ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో స్వయంగా విమానాశ్రయానికి వచ్చి స్వాగతం పలకడం విశేషం. ఇరు దేశాల మధ్య ఉన్న సన్నిహిత సంబంధాలకు ప్రతీకగా ఈ ప్రత్యేక ఆతిథ్యాన్ని భావిస్తున్నారు.భారత ప్రధాని ప్రయాణిస్తున్న ప్రత్యేక విమానం ఇండోనేషియా గగనతలంలోకి ప్రవేశించిన వెంటనే ఆ దేశ వైమానిక దళానికి చెందిన యుద్ధ విమానాలు ఎస్కార్ట్ చేశాయి. జకార్తా విమానాశ్రయంలో సంప్రదాయ ఇండోనేషియా నృత్య ప్రదర్శనలతో మోదీకి ఆత్మీయ స్వాగతం లభించింది.ఈ పర్యటనలో మోదీ అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటోతో ద్వైపాక్షిక చర్చలు జరపనున్నారు. భారత్-ఇండోనేషియా సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడం, వాణిజ్యం, రక్షణ, సముద్ర భద్రత, పెట్టుబడులు, సాంకేతిక రంగాల్లో సహకారాన్ని విస్తరించడంపై ఇరువురు నేతలు
చర్చించనున్నారు.పర్యటనకు ముందు విడుదల చేసిన ప్రకటనలో 2018లో భారత్-ఇండోనేషియా సంబంధాలను సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యంగా అభివృద్ధి చేశామని మోదీ గుర్తు చేశారు. ఈ భాగస్వామ్యం తర్వాత తన తొలి ద్వైపాక్షిక పర్యటన ఇదేనని పేర్కొన్నారు. అలాగే ఈ ఏడాది గణతంత్ర దినోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రబోవో పర్యటనకు కొనసాగింపుగానే ఈ భేటీ జరుగుతోందని తెలిపారు.ఇండోనేషియాలోని భారతీయ ప్రవాసులతో మోదీ సమావేశం కానున్నారు. అలాగే ప్రబోవోతో కలిసి యోగ్యకర్తలోని ప్రసిద్ధ ప్రంబనన్ ఆలయ సముదాయాన్ని సందర్శించనున్నారు. ఈ ఆలయం భారత్-ఇండోనేషియా సాంస్కృతిక బంధానికి ప్రతీకగా నిలుస్తుందని మోదీ పేర్కొన్నారు. ఇటీవలి కాలంలో ఇరు దేశాల మధ్య రక్షణ, సముద్ర భద్రత రంగాల్లో సహకారం మరింత బలపడింది. బ్రహ్మోస్ క్షిపణుల విక్రయం, ఇండో-పసిఫిక్ ప్రాంతంలో సముద్ర భద్రత, సైనిక శిక్షణ, రక్షణ పరిశ్రమల్లో భాగస్వామ్యం విస్తరిస్తోంది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో భారత్-ఇండోనేషియా ద్వైపాక్షిక వాణిజ్యం 24.78 బిలియన్ డాలర్లకు చేరగా, 130కి పైగా భారత కంపెనీలు ఇండోనేషియాలో పెట్టుబడులు పెట్టాయి. ఇండోనేషియా పర్యటన అనంతరం ప్రధాని మోదీ ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌లలో పర్యటించనున్నారు.

## ఏపీలో పలువురు ఐపీఎస్‌ల బదిలీ

పోలవరం జిల్లా ఓఎస్డీ అడ్మిన్‌గా మందా జావలి అల్ఫోన్స్, అమరావతి ఓఎస్డీ లాండ్ ఆర్డర్‌గా మనోజ్ రామనాథ్ హెగ్డే, పల్నాడు జిల్లా అదనపు ఎస్పీగా రోహిత్ కుమార్ చౌదరి, నంద్యాల ఏఎస్పీగా సుస్మిత నియమితులయ్యారు.

## ఏపి హైకోర్టులో ముగ్గురు అదనపు న్యాయమూర్తులు ప్రమాణ స్వీకారం

హైకోర్టు మొదటి కోర్టు హాల్లో అదనపు న్యాయమూర్తులుగా సునీత గంధం,ఆలపాటి గిరిధర్,పురుషోత్తమ్ కుమార్ చింతలపూడిలచే హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లీసా గిల్ ప్రమాణ స్వీకారం చేయించారు. రాష్ట్ర హైకోర్టుకు ముగ్గురు అదనపు న్యాయమూర్తుల నియామకానికి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆమోదముద్ర వేయడంతో కేంద్ర న్యాయశాఖ అధికారికంగా నోటిఫికేషన్ జారీ చేసింది. ఈనియామకాలతో ఏపీ హైకోర్టులో మొత్తం న్యాయమూర్తుల సంఖ్య 29 నుంచి 32కు చేరింది. ఈకార్యక్రమంలో హైకోర్టు ఫుల్ బెంచ్ న్యాయమూర్తులు,బార్ కౌన్సిల్ ప్రతినిధులు, హైకోర్టు అడ్వకేట్స్ అసోసియేషన్ సభ్యులు,సీనియర్ న్యాయవాదులు,న్యాయాధికారులు, రిజిస్ట్రార్లు,న్యాయశాఖ అధికారులు,న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ టూరిజం హబ్‌గా తెలంగాణ



గుర్రంగూడ ఎకో పార్క్ తరహాలో నగరంలో మరిన్ని ఎకో పార్కులు ఏర్పాటు చేయాలని చెప్పారు. ఫ్యూచర్ సిటీలోని అటవీ ప్రాంతాలను అంతర్జాతీయ ప్రమాణాలతో అర్బన్ ఫారెస్ట్ ప్రాజెక్టులుగా తీర్చిదిద్దాలని తెలిపారు. ఈ ప్రాజెక్టుల పర్యవేక్షణకు ప్రత్యేక అధికారిని నియమించాలని ఆదేశించారు. పాతబస్తీలోని చారిత్రక పురానాపుల్ వంతెనను ప్రత్యేక పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసే అవకాశాలను పరిశీలించాలని సీఎం సూచించారు. అవసరమైతే అక్కడి ట్రాఫిక్‌ను మళ్లించి పర్యాటక జోన్‌గా మార్చాలని అధికారులకు తెలిపారు.

# పీజీఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

మొదటి పేజీ తరువాయి

పురపాలక, పంచాయితీరాజ్, హోం, ఎక్సైజ్ తదితర శాఖల ద్వారా అందిస్తున్న ప్రభుత్వ సేవలపై సమావేశంలో చర్చించారు. దీనిపై ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. "ఏఐ మెథడాలజీ ద్వారా చిత్తూరు జిల్లాలో సంతృప్తి స్థాయి నమోదు చేస్తున్నాం. అధికారులు క్షేత్రస్థాయి పర్యటనల వల్ల ప్రజాభిప్రాయం నేరుగా తెలుసుకునే అవకాశం ఉంటుంది.
నియోజకవర్గస్థాయిలో లాస్ట్ మైల్ గవర్నెన్స్ ప్రజలకు అందాలి. రాష్ట్ర అభివృద్ధిలో ప్రజాపాలనలో పొలిటికల్ మేనేజ్మెంట్-బ్యూరోక్రటిక్ యాక్షన్ సమపాళ్లలో ఉండాలి. పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టమ్‌లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి. వివిధ కేటగిరీలు, శాఖలకు చెందిన పీజీఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారానికి ఓ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలి. క్షేత్రస్థాయిలో ఫలితాలు కనిపించేలా కలెక్టర్లు, ఉన్నతాధికారులు భాద్యత తీసుకోవాలి." అని అన్నారు.

**మూడు నెలల్లో**
**యూఎల్‌బీల్లో చెత్త తొలగింపు :** గిరిజన ప్రాంతాల్లో అన్నా క్యాంటీన్ల ఏర్పాటు చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. రాష్ట్రంలో మహిళలపై నేరాలు గణనీయంగా తగ్గాలని... గంజాయి మూలాలను పూర్తిగా నియంత్రించాలన్నారు. గంజాయి నిర్మూలనపై తీసుకుంటున్న చర్యలపై సమాచారాన్ని ప్రజల్లోకి వెళ్లేలా చూడాలని సీఎం నిర్దేశించారు. కేంద్రం కూడా డ్రగ్ ఫ్రీ కంట్రీగా భారత్‌ను తయారుచేసేలా కార్యాచరణ చేపట్టిందని దానికి అనుగుణంగానే లక్ష్యాలను నిర్దేశించుకోవాలని స్పష్టం చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, కార్యక్రమాల ద్వారా ఎలాంటి ఫలితాలు సాధిస్తున్నామో
అన్న అంశాన్ని కూడా ఎప్పటికప్పుడు విశ్లేషించాలని సీఎం అధికారులకు సూచించారు. క్షేత్రస్థాయిలో తాగునీరు, వ్యర్థాల సేకరణకు స్వచ్ఛ రథాలు, ఇంటింటికీ చెత్త సేకరణ లాంటి అంశాల్లో నిర్దుష్టమైన ఎస్ఓపీ జారీ చేయాలని సీఎం అన్నారు. మున్సిపాలిటీలు, కార్పోరేషన్లలో పేరుకున్న 23 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను మూడు నెలల్లోగా తొలగించాలని దీనిపై ప్రజాప్రతినిధులు కూడా శ్రద్ధ పెట్టాలని ఆదేశించారు. జీరో వేస్ట్ మున్సిపల్ ప్రాంతాలు మన లక్ష్యం కావాలని ముఖ్యమంత్రి అన్నారు.

**ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి పెద్ద పీట :** ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు, పీజీఆర్ఎస్ ద్వారా వస్తున్న దరఖాస్తుల ను ఆర్థిక, ఆర్థికేతర కేటగిరీలుగా విభజించి పరిష్కారం చూపాలని సీఎం స్పష్టం చేశారు. ఈ విషయంలో కలెక్టర్లు అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించాలని సూచించారు. వివిధ సమస్యల్ని ఎదుర్కోనేలా ఇతర ప్రాంతాల్లో అనుసరిస్తున్న ఉత్తమ విధానాలను అనుసరించటంతో పాటు ఆవిష్కరణలపై దృష్టి పెట్టాలన్నారు. ప్రతీ అంశంలోనూ పొదుపు మంత్రం పాటించాలని సీఎం నిర్దేశించారు. నెలరోజుల్లోగా అన్ని ప్రభుత్వ శాఖలూ అవేర్ 2.0 ద్వారా ఏమేరకు ఫలితాలు వచ్చాయో విశ్లేషించాలని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా కమ్యూనికేషన్ నెట్వర్క్ కనెక్టివిటీ కోసం మారుమూల ప్రాంతాల్లో టవర్లను ఏర్పాటు చేసేందుకు కార్యాచరణ చేపట్టాలన్నారు. ఆపరేటర్లను సంప్రదించి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమీక్షకు మంత్రి కొలుసు పార్థసారధి, సీఎస్ సాయి ప్రసాద్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, పురపాలక, ఎక్సైజ్, పోలీసు ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# జూలై 14లోపు ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించండి

**ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు ప్రతి ఓటరూ సహకరించాలి**

**సహాయం కోసం మీ బిఎల్ఓ ను సంప్రదించాలి**

**జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజి**

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

ఓటర్ల జాబితాను సంపూర్ణంగా, పారదర్శకంగా రూపొందించే లక్ష్యంతో చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమానికి కృష్ణా జిల్లా ఓటర్లందరూ సహకరించాలని జిల్లా ఎన్నికల అధికా రి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ కోరారు. బీఎల్ఓల ద్వారా అందజేస్తున్న ఎన్యూమరేషన్ ఫారాలను వెంటనే నింపి తిరిగి అందజేయడం ద్వారా ప్రతి అర్హుడి ఓటు హక్కును పరిరక్షించవచ్చని ఆయన తెలిపారు.సోమవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ సమావేశపు మందిరంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం కొనసాగుతోందన్నారు. ఇందులో భాగంగా బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు) ఇంటింటికీ వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేస్తున్నారని తెలిపారు.క్షేత్రస్థాయిలో పర్యటించిన సందర్భంగా చాలా మంది ఓటర్లు ఫారాలు తీసుకున్నప్పటికీ వాటిని తిరిగి సమర్పించడంలో జాప్యం జరుగుతున్నట్లు గుర్తించామని చెప్పారు. జూలై 14వ తేదీలోపు అన్ని ఫారాలను డిజిటలైజ్ చేయాల్సి ఉన్నందున ప్రతి ఓటరు వెంటనే తమ ఎన్యూమరేషన్ ఫారాన్ని సంబంధిత బీఎల్ఓకు అందజేయాలని విజ్ఞప్తి చేశారు.ఇంకా ఫారం అందని వారు తమ బీఎల్ఓను సంప్రదించి సహాయం పొందవచ్చని తెలిపారు. అలాగే voters.eci.gov.in వెబ్‌సైట్ లేదా ECI NET యాప్‌లోని "Book a Call with BLO" సదుపాయం ద్వారా బీఎల్ఓతో నేరుగా సంప్రదించి ఫారం పొందడం, ఫారం నింపడంపై మార్గదర్శకత్వం, ఇతర అవసరమైన సహాయం పొందవచ్చని వివరించారు.ప్రతి నియోజకవర్గ కేంద్రంలో ప్రత్యేక హెల్ప్‌డెస్క్‌లను ఏర్పాటు చేశామని, వాటి ఫోన్ నంబర్లను ప్రజల కు అందుబాటులో ఉంచామని చెప్పారు. సందేహాలు ఉన్నవారు హెల్ప్‌డెస్క్‌లను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని సూచిం చారు. సాంకేతిక పరిజ్ఞానం ఉన్న ఓటర్లు తమ ఎపిక్ (EPIC) నంబర్ ఆధారంగా voters.eci.gov.in వెబ్‌సైట్ లో స్వయంగా కూడా ఎన్యూమరేషన్ ఫారాన్ని ఆన్‌లైన్‌లో సమర్పించవచ్చని తెలిపారు.ప్రతి అర్హుడైన పౌరుడికి ఓటు హక్కు కల్పించడం, ఒక్క అర్హుడూ ఓటర్ల జాబితా నుంచి మినహాయింపుకు గురికాకుండా చూడడమే ఎన్నికల సంఘం లక్ష్యమని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో కృష్ణా జిల్లా ప్రజలందరూ చురుకుగా భాగస్వాములు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



**కృష్ణా జిల్లా ఓటర్ల హెల్ప్‌డెస్క్ ఫోన్ నంబర్లు**

జిల్లా కాల్ సెంటర్: 1950కృష్ణా, మచిలీపట్నం: 855582414871 – గుడివాడ నియోజకవర్గం గుడివాడ రూరల్ – 08676-252394, 98495 31437గుడ్లవల్లేరు – 91544 21421ఉండివాడు – 99126 9009472 – గుడ్లవల్లేరు నియోజకవర్గంగుడివాడ మున్సిపాలిటీ – 87126 24774నందివాడ – 90007 57704, 99593 39569వీరంకిలాకు – 86882 3220674 – పెదన నియోజకవర్గంపెదన – 91218 98555పెదన మున్సిపాలిటీ – 94948 88236గూడూరు – 90002 93252, 92906 19283బంటుమిల్లి – 91216 27563కృత్తివెన్ను – 95424 24463, 90143 0000075 – మచిలీపట్నం నియోజకవర్గంమచిలీపట్నం (గ్రామీణ) – 96400 29918మచిలీపట్నం (పట్టణం) – 88977 33535మచిలీపట్నం మున్సిపల్ కార్పొరేషన్ – 93981 6984776 – అవనిగడ్డ నియోజకవర్గంఅవనిగడ్డ – 99599 06480చల్లపల్లి – 96762 12791మోపిదేవి – 81432 99118నాగాయలంక – 63042 35007కోడూరు – 91337 88610ఘంటసాల – 93981 5679577 – పామర్రు (ఎస్సీ) నియోజకవర్గంపామర్రు – 97033 94919పమిడిముక్కల – 81850 65950గుడ్లవల్లేరు – 63048 81697మొదినేపల్లి – 84660 34359కలిదిండి – 83749 216178 – పెనమలూరు నియోజకవర్గంపెనమలూరు – 93980 25224కంకిపాడు – 70135 39973విజయవాడ రూరల్ – 97055 36206ఉయ్యూరు మున్సిపాలిటీ – 90001 68972కంకిపాడు మున్సిపాలిటీ – 99661 42299పాత్రికేయుల సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎం నవీన్, సహాయ కలెక్టర్ నమ్రత అగర్వాల్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్ ను మర్యాదపూర్వకంగా కలిసిన జనసేన యువ నాయకులు కూనపురెడ్డి రాజశేఖర్

ప్రజాభూమి పెడన



మెంబర్షిప్ జనసేన పార్టీ సంస్థాగత పునర్వ్యవస్థీకరణ కార్యక్రమంలో భాగంగా చేపట్టిన "మెంబర్ షిప్ టు లీడర్ షిప్" ప్రక్రియకు సంబంధించిన దరఖాస్తును ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాజకీయ కార్యదర్శి, శాసనమండలి సభ్యులు (MLC), ప్రభుత్వ విప్, మచిలీపట్నం పార్లమెంట్ పరిశీలకులు పిడుగు హరి ప్రసాద్ జనసేన యువ నాయకులు కూనపరెడ్డి రాజశేఖర్ అందజేశారు.ఈ సందర్భంగా పిడుగు హరి ప్రసాద్ దరఖాస్తును స్వీకరించి కూనపరెడ్డి రాజశేఖర్ ను అభినందించారు. పార్టీ సిద్ధాంతాలను విశ్వసిస్తూ గత కొన్నేళ్లుగా ఎన్నికల ప్రచార కార్య క్రమాలు, వారాహి యాత్ర, సేవా కార్యక్రమాలు, పార్టీ సంస్థాగత కార్యక్రమాల్లో చురుకుగా సేవలందిస్తున్న కూనపరెడ్డి రాజశేఖర్ , పార్టీ బలోపేతానికి మరింత సమర్థవంతంగా సేవలందించాలనే లక్ష్యంతో ఈ దరఖాస్తును సమర్పించినట్లు తెలిపారు.

## కృష్ణా యూనివర్సిటీలో డా.శ్యామా ప్రసాద్ ముఖర్జీ 125వ జయంతి సంస్మరణ వారోత్సవాలు



మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

దేశ సమైక్యత కోసం, అఖండ భారత సంకల్పం కోసం జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత దేశభ క్తుడు, భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకుడు డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీ 125వ జయంతి సంస్మ రణ వారోత్సవాల సందర్భంగా మచిలీపట్నంలోని కృష్ణా యూనివర్సిటీలో విద్యార్థులకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. కృష్ణా జిల్లా బీజేపీ యువ మోర్చా (BJYM) అధ్యక్షులు యిర్రింకి నాగ శ్రీనివాస్ నాయుడు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం అత్యంత ఘనంగా జరిగింది.నేటి భారతదేశానికి ఆయనే స్ఫూర్తి: రాజ్యసభ సభ్యులు పాకా సత్యనారాయణఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాజ్యసభ సభ్యులు పాకా సత్యనారాయణ జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడారు. 1901 జూలై 6న జన్మించిన శ్యామా ప్రసాద్ ముఖర్జీ కేవలం ఒక రాజకీయ నాయకుడు మాత్రమే కాదని, 33 ఏళ్ల చిన్న వయసులోనే కలకత్తా విశ్వవిద్యాలయ వైస్-చాన్సలర్‌గా బాధ్యతలు చేపట్టిన అసాధారణ విద్యావేత్త అని కొనియాడారు."ఒక దేశంలో రెండు రాజ్యాంగాలు, ఇద్దరు ప్రధానులు, రెండు జెండాలు ఉండవు!" అనే అచంచల సంకల్పంతో కాశ్మీర్ సంపూర్ణ విలీనానికి బీజం వేసిన దార్శనికుడు ముఖర్జీ అని కొనియాడారు.విద్యా సంస్కర్త మాతృభాషలో విద్యకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చిన దార్శనికుడు. భారతీయ సంస్కృతి, స్వాభిమానాన్ని విద్యా వ్యవస్థలో ప్రతిష్ఠించిన సంస్కర్త.జాతీయ చైతన్యం: "వందేమాతరం" నినాదంతో విద్యాసంస్థల్లో జాతీయ చైతన్యాన్ని నింపిన మహనీయుడు. దేశ భవిష్యత్తు కేవలం విద్య ద్వారానే నిర్మితమవుతుందని ఆయన బలంగా నమ్మారు.యువతకు పిలుపు: భారత జాతీయవాదానికి మార్గదర్శకుడిగా నిలిచిన ఆయన జీవిత చరిత్రను, ఆదర్శాలను ఈనాటి యువత, విద్యార్థులు తప్పక తెలుసుకోవాలని పిలుపునిచ్చారు.విచ్చేసిన ప్రముఖులు – వక్తలుఈ సంస్మరణ కార్యక్రమంలో ప్రత్యేక అతిథులుగా పాల్గొన్న పలువురు ప్రముఖులు శ్యామా ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి నివాళులర్పించి, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.హాజరైన ముఖ్య నాయకులు, అధికారులు:రామ్ జి (కృష్ణా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్)తాతినేని శ్రీరామ్ (కృష్ణా జిల్లా బీజేపీ అధ్యక్షులు)మట్ట ప్రసాద్ (రాష్ట్ర ప్రధాన కార్యదర్శి)లక్ష్మీ ప్రసన్న (రాష్ట్ర ప్రధాన కార్యదర్శి & గోదావరి జోనల్ ఇన్‌చార్జ్)భోగిరెడ్డి ఆదిలక్ష్మి (బీజేపీ కృష్ణా జిల్లా ఇన్‌చార్జ్)పంతం వెంకట గజేంద్రరావు (రాష్ట్ర కార్యవర్గ సభ్యులు)పామర్తి రామకృష్ణ (జిల్లా ప్రధాన కార్యదర్శి)గోరంట్ల ప్రసాద్, బొమ్మిడి నారాయణస్వామి (BJYM జిల్లా ప్రధాన కార్యదర్శులు)ఈ కార్యక్రమంలో కృష్ణా యూనివర్సిటీ అధ్యాపకులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు, యువమోర్చా ప్రతినిధులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.



## బాబూ జగ్జీవన్ రామ్ పనితీరు ఆదర్శనీయం

**- కెయూ ఉపకులపతి ఆచార్య కె. రాంజీ**

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి



మాజీ ఉప ప్రధానమంత్రి బాబూ జగ్జీవన్ రామ్ 40 వ వర్ధంతి సందర్భముగా కృష్ణా విశ్వవిద్యాలయం లో ఘనంగా నివాళులు అర్పించారు. సోమవారం ఫార్మసీ కళాశాల ఎన్ ఎస్ ఎస్ విభాగం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఉపకులపతి ఆచార్య కె. రాంజీ మాట్లాడుతూ మూడు దశా బ్దాల పాటు పార్లమెంటేరియన్ గా, కేంద్రం లో కీలకమైన పలు శాఖల మంత్రిగా సమర్థవంతంగా పనిచేసి న ఘనత బాబూ జగ్జీవన్ రామ్ ది అని కొనియాడారు. ఈ నెలలో అనేక మంది ప్రముఖులు జన్మించగా మరి కొంతమంది ప్రముఖులు మరణించిన చరిత్ర ను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. తొలుత బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో రెక్టర్ ఆచార్య ఎంవి. బసవేశ్వరరావు, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డా.రాంబాబు, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ అధికారులు డా. శాంతికృప, డా. రవి పలువురు సహాయ ఆచార్యులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

### కానూరు పిఏసిఎస్ బోర్డు సమావేశం

## రైతులకు ఎరువులపై అవగాహన సదస్సు

మచిలీపట్నంరూరల్ /ప్రజాభూమి ప్రతినిధి



కానూరు వెంకటేశ్వర ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పిఏసిఎస్) కార్యాలయంలో సోమవారం బోర్డు సమావేశం నిర్వహిం చారు. ఈ సంద ర్భంగా రైతులకు రసాయన ఎరువుల వాడకం తగ్గించడం, ప్రకృతి వ్యవసాయ పద్ధ తు లపై ప్రత్యేక అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ సాగులో రసాయన ఎరువుల వినియోగాన్ని క్రమంగా తగ్గించుకుంటూ, ప్రకృతి వ్యవసాయ విధానాల వైపు మళ్లడం ద్వారా భూసారాన్ని కాపాడుకోవచ్చని రైతులకు సూచించారు.ఫెర్టిలైజర్ సేల్ యాప్ ద్వారా కొనుగోళ్లుఎరువుల విక్రయాల కోసం రూపొం దించిన 'ఫెర్టిలైజర్ సేల్ యాప్ ఫ్రేమ్‌వర్క్' (ఎరువుల విక్రయ యాప్ విధానం) ద్వారా డిజిటల్ పద్ధతిలో ఎరువులను ఏ విధంగా సులభంగా కొనుగోలు చేయాలో ఈ సదస్సులో రైతులకు క్షుణ్ణంగా వివరిం చారు. అనంతరం గ్రామానికి చెందిన రైతులకు ఎరువుల కార్డులను (ఫెర్టిలైజర్ కార్డ్స్) పంపిణీ చేశారు.పాల్గొన్న ప్రముఖులు, రైతులుఈ అవగాహన సదస్సులో సొసైటీ ప్రెసిడెంట్ గోపు ప్రతాప్ నరేష్ కుమార్, డైరెక్టర్లు దివి మహేష్, చెక్కా నాగరాజు, సొసైటీ సెక్రెటరీ అడపా శ్రీనివాసరావు, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ (వీఏఏ) కె. స్వామి పాల్గొన్నారు. అలాగే గ్రామానికి చెందిన రైతులు గణపబతుల చూడమని రావు, గణపబతుల తాతయ్య, బొలిశెట్టి నానితో పాటు పెద్ద సంఖ్యలో ఇతర రైతులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

## బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి.. మచిలీపట్నం టిడిపి కార్యాలయంలో ఘన నివాళులు

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి




భారత మాజీ ఉప ప్రధానమంత్రి, స్వాతంత్ర్య సమరయోధుడు బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా మచిలీపట్నంలోని తెలుగు దేశం పార్టీ జిల్లా కార్యాలయంలో ఆయనకు ఘన నివాళులర్పించారు. కృష్ణా జిల్లా టిడిపి అధ్యక్షుడు, రాష్ట్ర గౌడ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు.బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం: వెంకట గురుమూర్తిఈ సందర్భంగా వీరంకి వెంకట గురుమూర్తి మాట్లాడుతూ, భారత రాజకీయ చరిత్రలో జగ్జీవన్ రామ్ ఒక చిరస్మరణీయమైన మహానేత అని కొనియాడారు.సామాజిక న్యాయం: సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతి, సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన జీవితాంతం కృషి చేశారు.

వ్యవసాయ రంగం: దేశ వ్యవసాయ రంగ అభివృద్ధికి, ఆహార భద్రతను బలోపేతం చేయడానికి విశేష సేవలు అందించారు.

రక్షణ రంగం: రక్షణ శాఖ మంత్రిగా సేవలందిస్తున్న సమయంలో, 1971 యుద్ధంలో సమర్థవంతమైన నాయకత్వాన్ని అందించి దేశ విజయానికి కీలక పాత్ర పోషించారు.

ఆదర్శప్రాయం: ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడుతూ ప్రజాసేవకే అంకితమైన ఆయన జీవితం నేటి తరానికి ఆదర్శం.కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య నేతలుఈ నివాళులర్పించిన వారిలో జిల్లా ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ, రాష్ట్ర కార్యదర్శి బచ్చుల బోస్, జిల్లా ఉపాధ్యక్షుడు మోటమర్తి బాబా ప్రసాద్, జిల్లా అధికార ప్రతినిధి కోస్తా మురళి, జిల్లా కార్యదర్శి వసంత కుమారి, జిల్లా కార్యాలయ కార్యదర్శి బత్తిన దాస్ ఉన్నారు. వీరంతా జగ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలను స్మరించుకుంటూ నివాళులు అర్పించారు



## బోళ్ళపాడు దళితులకు స్మశాన భూమి కేటాయించాలి

**మచిలీపట్నం ధర్నా చౌక్ వద్ద కేవీపీఎస్ ఆధ్వర్యంలో మహాధర్నా**

**రోడ్డు మార్జిన్లలోనే శవాల భూస్థాపన.. ఆవేదన వ్యక్తం చేసిన సీహెచ్ రాజేష్**

**జాయింట్ కలెక్టర్ కి వినతిపత్రం సమర్పణ**

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

కృష్ణా జిల్లా ఉయ్యూరు మండలం బోళ్ళపాడు గ్రామంలోని దళితులకు వెంటనే స్మశాన వాటిక కొరకు భూమిని కేటాయించాలని డిమాండ్ చేస్తూ సోమవారం మచిలీపట్నంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద గల ధర్నా చౌక్‌లో భారీ ధర్నా నిర్వహించారు. అనంతరం గ్రామస్తులు, ప్రజా సంఘాల నాయకు లతో కలిసి జాయింట్ కలెక్టర్ గారికి వినతిపత్రం అందజేశారు.రోడ్డు మార్జిన్లలోనే అంత్యక్రియలు.. ఇదెక్కడి న్యాయం?ఈ సందర్భంగా కేవీపీఎస్ (కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం) జిల్లా కార్యదర్శి సి హెచ్ రాజేష్ మాట్లాడుతూ.. బోళ్ళపాడు గ్రామంలో దళితులకు స్మశాన వాటిక లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చనిపోయిన వారి మృతదేహాలను భూస్థాపన చేయడానికి స్థలం లేక, గ్రామస్తులు గత్యంతరం లేని స్థితిలో ఆర్ అండ్ బీ (R&B) రోడ్డు మార్జిన్‌లో ఉన్న కేవలం ఒక సెంటు భూమిలోనే అంత్యక్రియలు నిర్వహించుకోవాల్సి వస్తోందని మండిపడ్డారు.ప్రధాన డిమాండ్లు ఇవే..బోళ్ళపాడు గ్రామంలోని 'చింతల మడ' వద్ద ఉన్న 5 ఎకరాల పంచాయతీ భూమిలో దళితులకు, గ్రామ ప్రజలకు స్మశాన భూమిని కేటాయించాలి.జీవో నెంబర్ 1235 ప్రకారం భూమి లేని దళితులకు ప్రభుత్వమే భూమి కొనుగోలు చేసి ఇవ్వాల్సి ఉన్నా.. ఆ జీవో ఎక్కడా అమలుకు నోచుకోవడం లేదు, వెంటనే దీనిపై చర్యలు తీసుకోవాలి.కూటమి ప్రభుత్వం స్పందించి సబ్ ప్లాన్ నిధుల నుంచి దళితుల స్మశానం కొరకు భూమిని కొనుగోలు చేయాలి.ప్రభుత్వాల చిత్తశుద్ధి ఎక్కడ?దళితులు, గిరిజనుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని, సమస్యలను 24 గంటల్లో పరిష్కరిస్తామని ప్రచారాలు చేసుకుంటున్న ప్రభుత్వాలకు, వారి ప్రాథమిక అవసరాలు తీర్చేందుకు మాత్రం చేతులు రావడం లేదని రాజేష్ ధ్వజమెత్తారు.

గత ప్రభుత్వ హయాంలో కూడా అనేకసార్లు అధికారులను కలిసినా 'నిధులు లేవు' అనే సాకు చెప్పారని.. ఇప్పటికైనా ఈ కూటమి ప్రభుత్వం స్పందించి మాన వతా దృక్పథంతో సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ధర్నాలో పాల్గొన్న ముఖ్య నాయ కులు: ఈ నిరసన కార్యక్రమంలో కేవీపీఎస్ మండల అధ్యక్షులు మిర్యాల ఆనంద్ బెనర్జీ, జిల్లా కమిటీ సభ్యులు వసంతరావు, సీపీఎం సీనియర్ నాయకులు కొడాలి శర్మ, సీఐటీయూ జిల్లా నాయకులు చంద్రపాల్, మండల కార్యదర్శి సిహెచ్ జైరావు, కుమార్, బోళ్ళపాడు గ్రామ కమిటీ సభ్యులు వసంత, అరుణ కుమారి, లక్ష్మి, ఆకవరపు తిరుపతయ్య, చింతయ్య, సత్యనారాయణ తదితర గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# జంతువుల ఆరోగ్యాన్ని కాపాడితేనే మనుషులకూ రక్షణ



**మచిలీపట్నం పశువుల ఆసుపత్రిలో ఘనంగా 'ప్రపంచ జూనోసిస్ దినోత్సవం'**

**260 కుక్కలు, 30 పిల్లులకు ఉచితంగా రేబిస్ నివారణ టీకాలు**

**కూటమి ప్రభుత్వంలోనే పశువుల ఆసుపత్రికి మహర్దశ**

**టీడీపీ సీనియర్ నేత గొర్రెపాటి గోపీచంద్**

మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి

జంతువుల ఆరోగ్యాన్ని కాపాడడం అంటే మను షుల ఆరోగ్యాన్ని కూడా రక్షించినట్లే" అని తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకుడు, కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్ మరియు బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పి. వి. ఫణి కుమార్ పేర్కొన్నారు. సోమవారం మచిలీపట్నం పశువు ల ఆసుపత్రిలో ప్రపంచ జూనోసిస్ దినోత్సవం పురస్కరించుకుని జంతు ప్రేమికులకు రేబిస్, బర్డ్ ఫ్లూ, స్వైన్ ఫ్లూ వంటి వ్యాధులపై అవగాహన కల్పించి, ఉచి తం గా జంతువులకు టీకాలు వేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన గొర్రెపాటి గోపీచంద్, పి. వి. ఫణి కుమార్ లు మాట్లాడుతూ.. మన ఆరో గ్యం, జంతువుల ఆరోగ్యం, మరియు పర్యావరణ ఆరోగ్యం అన్నీ పరస్పరం అనుసంధానమై ఉన్నా యనే విషయాన్ని జూనోసిస్ దినోత్సవం గుర్తు చేస్తుందన్నారు. జంతువులతో వ్యవహరించిన తర్వాత చేతులను శుభ్రంగా కడుక్కోవడం, పెం పుడు జంతువులకు సమయానికి టీకాలు వేయిం చడం ద్వారా జూనోటిక్ వ్యాధుల ప్రమాదా న్ని తగ్గించవచ్చునని పిలుపునిచ్చారు.కూటమి ప్రభు త్వంతోనే పశు వైద్యశాలల పునరుద్ధరణ:గత వైసీపీ ప్రభుత్వం పశువుల ఆసుపత్రులను పూర్తి గా పట్టించుకోలేదని నేతలు మండిపడ్డారు. ప్రస్తు తం అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచితంగా మందులు ఇస్తూ అనేక వసతులు కల్పించిందన్నారు. గతంలో చెరువును తలపించేలా ఉన్న మచిలీపట్నం పశువుల ఆసుపత్రి ప్రాంగణాన్ని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ వల్లభనేని బాలశౌరిల సహకారంతో మెరక చేయించి రూపురేఖలు మార్చారని కొనియాడారు. శిథిలావస్థకు చేరిన ఆసుపత్రి బిల్డింగ్‌ను కూడా త్వరలోనే వారి ఆధ్వర్యంలో మరమ్మతులు చేయిస్తామని, జంతు సంరక్షణకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.ఉచిత వ్యాక్సినేషన్ వివరాలు:జిల్లా పశు సం వర్ధక శాఖ అధికారి డా.ఎం. శ్రీనివాసరావు మా ట్లా డుతూ.. జంతువుల నుంచి మనుషులకు వ్యాపించే వ్యాధులను జూనోటిక్ వ్యాధులు అంటారని, వీటిని అరికట్టేందుకు జంతువులకు నిర్దేశిత సమయాల్లో టీకాలు వేయించడం తప్పనిసరి అని తెలిపారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో 260 పెంపుడు కుక్కల కు, 30 పిల్లులకు ఉచితంగా రేబిస్ టీకాలు వేసినట్లు వెల్లడించారు.

గో సంరక్షణ మన బాధ్యత: గోవులను రోడ్లమీద వదిలేయడం వల్ల అవి ప్లాస్టిక్ కవర్లు తిని అనారోగ్యం బారిన పడుతున్నాయని, గోయజమానులు బాధ్యతగా వ్యవహరించాలని అధికారులు కోరారు. గోవును పూజిస్తే సకల దేవతలను పూజించినట్లేనని పేర్కొంటూ, జూనోసిస్ దినోత్సవం సందర్భంగా తొలుత పశు వుల ఆసుపత్రిలో గోమాతకు ప్రత్యేక పూజా కార్య క్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్ర మం లో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి ఎం. శ్రీనివాసరావుతో పాటు డా.ఎస్. నాగభూషణ బాబు, వీరంకి మధుసూదన్ రావు, డా.వీరంకి మధు బాబు, ఎస్పీసీఏ (SPCA) మెంబర్ ఏ. విజయ్ తదితర సిబ్బంది, జంతు ప్రేమికులు పాల్గొన్నారు.



ప్రజాభూమి

ఏలూరు, పశ్చిమగోదావరి

4

మంగళవారం 7 జూలై 2026

# బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే జగ్జీవన్ రామ్‌కు నిజమైన నివాళి

## ఎమ్మెల్యే బడేటి చంటి

**ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు**

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య సమరయోధుడిగా ప్రారంభమైన ఆయన ప్రస్థానం భారత ఉప ప్రధానమంత్రి పదవి వరకు చేరుకోవడం దేశ రాజకీయ చరిత్రలో స్ఫూర్తి దాయకమని కొనియాడారు. డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 40వ వర్ధంతి సందర్భంగా సోమవారం ఏలూరులో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బడేటి చంటి పాల్గొన్నారు. స్థానిక ఫైర్ స్టేషన్ సెంటర్ సమీపంలోని ఫ్లైఓవర్ ప్రారంభంలో ఉన్న డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ తన జీవితాన్ని సామాజిక న్యాయం, సమానత్వం, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి అంకితం చేశారని అన్నారు. సమాజంలోని వెనుకబడిన వర్గాలకు రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాల్లో సముచిత స్థానం కల్పించేందుకు ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను భావితరాలకు చాటిచెప్పడం ప్రతి ఒక్కరి బాధ్యత అని,



ఆయన చూపిన మార్గంలో నడవడమే నిజమైన నివాళి అవుతుందని ఎమ్మెల్యే బడేటి చంటి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు జుంజు మోజేష్, కలపాల రవి, మేతర అజయ్ బాబు, టీడీపీ ఎస్సీ సెల్ నగర అధ్యక్షులు పెద్దాడ వెంకటరమణ, సెక్రటరీ మెలిపాక వెంకన్న, మాజీ కార్పొరేటర్ జజ్జవరపు ప్రతాప్, బీఎస్ఎన్ఎల్ అడ్వైజరీ బోర్డు సభ్యులు లంకపల్లి మాణిక్యాలరావు, మేతర అశోక్, కందుల రమేష్, పెద్దపూడి లోవరాజు, శ్రీకాకుళం రమేష్, కడిమి యోహాను, శ్రీరామ్ రమేష్, పొలిమేర సురేష్ పాల్గొన్నారు.

# రైతులకు నాగేశ్వరరావు అందించిన సేవలు అభినందనీయం

-మంత్రి నిమ్మల రామానాయుడు



**ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు**

పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు సెక్షన్ ఇరిగేషన్ శాఖ కార్యాలయంలో డెల్టా లస్కర్ గా విధులు నిర్వహించి రైతులకు కిల్లంపల్లి నాగేశ్వరరావు అందించిన సేవలు అభినందనీయమైనవని ఏపీ రాష్ట్ర జలవనుర్ల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో నాగేశ్వరరావు పదవి విరమణ వీడ్కోలు అభినందన సభ జరిగింది. ఈ సందర్భంగా నాగేశ్వరావు, వెంకటరమణ దంపతులకు మంత్రి నిమ్మల అభినందనలు తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పెచ్చెట్టి బాబు, ఇరిగేషన్ శాఖ డిఇ సిహెచ్ వెంకట నారాయణ, జేఈ చల్లపూడి శ్రీనివాసరావు, డిస్ట్రిబ్యూటర్ కమిటీ చైర్మన్ పిన్నెచ్చ రాంభద్రరాజు, దేవరపు దొరబాబు, కదలి ఆంజనేయులు, మాత రత్నరాజు, పులకండం వీర రాఘవులు, అడ్డాల వాసు, వెంకట్రాజు, గుర్రాల వెంకట్రావు, వీరవల్లి రాంబాబు తదితరులు పాల్గొని నాగేశ్వరరావు దంపతులను గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత నాగేశ్వ రరావు మాట్లాడుతూ తన సర్వీసులో సహకరించిన రైతులందరికీ, ఇరిగేషన్ డిపార్ట్మెంట్ అధికా రులకు, ఇబ్బందికి ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

# జిల్లా పరిషత్ సీనియర్ అసిస్టెంట్ ఉద్యోగులకు

# అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్లుగా పదోన్నతి

## పదోన్నతి పత్రాలను అందజేసిన జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ .

**ప్రజా భూమి ప్రతినిధి ఏలూరు జిల్లా.**

ఏలూరు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ క్యాంపు కార్యాలయంలో, జిల్లా పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్లుగా విధులు నిర్వహిస్తున్న ముగ్గురు ఉద్యోగులకు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్లుగా (ఏవో) పదోన్నతి పత్రాలను ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మ శ్రీ అందజేశారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ ఘంటా పద్మ శ్రీ ప్రసాద్ పదోన్నతి పొందిన అధికారులను అభినందిస్తూ, వారి సేవలు మరింత సమర్థవంతంగా ప్రజలకు అందించాలని ఆకాంక్షించారు. ఉద్యోగుల కృషికి తగిన గుర్తింపు లభించడం ఎంతో సంతోషకరమని పేర్కొన్నారు. పదోన్నతి



పొందిన వారిలో జి. రాధారాణి పదోన్నతి ఎన్నో రోజులుగా పెండింగ్‌లో ఉండగా, దీనిపై ప్రత్యేక చొరవ తీసుకుని పదోన్నతి ప్రక్రియ పూర్తయ్యేలా చర్యలు తీసుకున్నందుకు చైర్ పర్సన్ కు కృతజ్ఞతలు తెలిపారు. దృష్టి లోపం ఉన్న ఉద్యోగిగా జి. సుధారాణి కు న్యాయం జరిగేలా సహకరించినందుకు బ్లైండ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రతినిధులు చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ను కలిసి ప్రత్యేకంగా అభినందిస్తూ తమ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆచంట జడ్పీటీ సి సభ్యులు ఉప్పలపాటి సురేష్ బాబు , జంగారెడ్డిగూడెం జడ్పీటీసి సభ్యులు పోల్నాటి శ్రీనివా స్ , పదోన్నతి పొందిన అధికారులు పాల్గొన్నారు.

# శ్యాం ప్రసాద్ ముఖర్జీకి ఘనంగా నివాళులు



**ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి**

ఆగిరిపల్లి మండలం పెనమరెడ్డిపల్లి గ్రామంలో సోమవారం డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు సంగా రంగారావు ఆధ్వర్యంలో నివాళుల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్యాం ప్రసాద్ ముఖర్జీ దేశానికి చేసిన సేవలను, ఆయన ఆశయాలను స్మరించుకుని ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో జలసూత్రం శేషగిరిరావు, మగధాటి వెంకటేశ్వరరావు, రామారావు, సొంగ ధీనరాజు, పి. రెడ్డి వేణుగోపాల్ రెడ్డి, కలపాల రాంబాబు, కొవ్వలి బాబురావు, కిరణ్ కుమార్ రాజు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# కాళ్ల నొప్పులను తేలిగ్గా తీసుకోవద్దు.. అవయవాలు కోల్పోయే ప్రమాదం




**ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు**

కాళ్లలో నొప్పి, పాదాలు చల్లబడటం, వేళ్ల రంగు మారడం, పుండ్లు త్వరగా మానకపోవడం వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేస్తే పెరిఫెరల్ ఆర్టరీ డిసీజ్ (పెరిఫెరల్ ఆర్టరీ డిసీజ్) తీవ్రరూపం దాల్చి చివరకు అవయవాలను తొలగించాల్సిన పరిస్థితి తలెత్తే ప్రమాదం ఉందని యశోద హాస్పిటల్స్ వాస్క్యులర్ సర్జన్ డాక్టర్ వినయ్ కుమార్ హెచ్చరించారు. నగరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ముఖ్యంగా మధుమేహం, అధిక రక్తపోటు, ధూమపానం చేసే వారిలో ఈ వ్యాధి ఎక్కువగా కనిపిస్తోందన్నారు. రక్తనాళాల్లో కొవ్వు పేరుకుపోవడంతో కాళ్లకు రక్తప్రసరణ తగ్గి ఈ సమస్య ఏర్పడుతుందని తెలిపారు. ముఖ్యంగా మధుమేహ బాధితులకు చిన్న గాయం కూడా పెద్ద పుండుగా మారి తీవ్ర ఇన్ఫెక్షన్‌కు దారితీసే అవకాశం ఉందన్నారు. యాంకిల్-బ్రాకియల్ ఇండెక్స్, కలర్ డాప్లర్, యాంజియోగ్రఫీ వంటి ఆధునిక పరీక్షలతో వ్యాధిని తొలిదశలోనే గుర్తించి, మందులు, యాంజియోప్లాస్టీ, స్టెంట్ అమరిక లేదా బైపాస్ సర్జరీ ద్వారా రక్తప్రసరణను పునరుద్ధరించవచ్చని వివరించారు. ప్రతి పుండుకూ కాలు తొలగించాల్సిన అవసరం లేదని, సకాలంలో వైద్యులను సంప్రదిస్తే అవయవాలను కాపాడుకోవచ్చన్నారు. ధూమపానం పూర్తిగా మానేయడం, రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచడం, రోజూ నడక, వ్యాయామం చేయడం ద్వారా ఈ వ్యాధి ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించుకోవచ్చని సూచించారు.

# క్రీడల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం

# అపరిమిత అవకాశాలు కల్పిస్తున్నది, క్రీడలకు యువత ప్రాధాన్యత ఇవ్వాలి


## అమరావతి ఛాంపియన్‌షిప్ -2026 గోడపత్రికలను ఆవిష్కరించిన జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి.

**ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా.**

ఏలూరు జిల్లా కలెక్టరేటు గోదావరి సమావేశ మందిరంలో సోమవారం అమరావతి ఛాంపియన్‌షిప్-2026 - ఒకే స్ఫూర్తి, ఒకే ఛాంపియన్‌షిప్, అపరిమితమైన అవకాశాలు అనే అంశాలతో ముద్రించిన గోడ పత్రికలను జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లోని యువత తమ క్రీడాప్రతిభను చాటుకునేందుకు అమరావతి ఛాంపియన్‌షిప్ -2026 ఒక చక్కని వేదికగా నిలుస్తుందని అన్నారు. క్రీడలు ద్వారా శారీరక దారుఢ్యం, క్రమశిక్షణ, జట్టు భావన పెంపొందుతాయని పేర్కొన్నారు. జిల్లాలోని అర్హులైన క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అమరావతి ఛాంపియన్‌షిప్ - 2026 ను విజయవంతం చేసేందుకు సంబంధిత శాఖలు అధికారులు సమన్వయంతో పనిచేయాలని, పోటీలు నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను ముందస్తుగా పూర్తి చెయ్యాలని సూచించారు.

**ఛాంపియన్‌షిప్-2026 పోటీలు వివరాలు**

వయో పరిమితి విభాగాలు 17 సంవత్సరాలు లోపు బాలురు బాలికలు, 23 సంవత్సరాలు లోపు యువకులు యువతులు పాల్గొనవచ్చున్నారు. విలువిద్య, అథ్లెటిక్స్, బాక్సింగ్, బ్యాడ్మింటన్, బాస్కెట్‌బాల్, చెస్, హాకీ, కబడ్డీ, ఖో-ఖో,వాలీబాల్, వెయిట్ లిఫ్టింగ్, యోగా మొత్తం 12 రకాలు పోటీలు నిర్వహించడం




జరుగుతుందని అన్నారు. నియోజకవర్గ స్థాయి ఎంపికలు, పోటీలు జూలై 15 నుండి 25 వరకు, జిల్లా స్థాయి పోటీలు మరియు ఎంపికలు జూలై 26 నుండి ఆగస్టు 10 వరకు, రాష్ట్ర స్థాయిపోటీలు ఆగస్టు 21 నుండి 26 వరకు జరుగుతాయని తెలిపారు. నగదు బహుమతులు మొత్తం విలువ రూ 91.90 లక్షలు రూపాయలు బహుమతులు ప్రదానోత్సవం ఆగస్టు 29 తేదీ జాతీయ క్రీడాదినోత్సవం రోజున (వేదిక నిర్ణయించవలసి ఉంది) అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడ, అసిస్టెంటు కలెక్టరు సి.హెచ్.శ్రావణ్ కుమార్ రెడ్డి, ఆర్డీవో కె.ప్రసన్నలక్ష్మి, జిల్లా స్పోర్ట్స్ అభివృద్ధి అధికారి సయ్యద్ అబ్దుల్ అజీజ్, విద్యాశాఖ సహాయ సంచాలకులు ఏ.డి. వెంకటఅప్పయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యాన పథకాలపై రైతులు సద్వినియోగం చేసుకోవాలి



**ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి**

ఆగిరిపల్లి మండలానికి 2026--27 సంవత్సరానికి ఆయిల్ పామ్ సాగుకు 300 హెక్టార్ల లక్ష్యాన్ని కేటాయించగా, ఇప్పటివరకు 103 హెక్టార్లలో 61 మంది రైతులను ఎంపిక చేసినట్లు ఉద్యానవన శాఖ అధికారిణి కె. జ్యోతిప్రియాంక తెలిపారు. గత ఏడాది 441 హెక్టార్ల లక్ష్యానికి గాను 402 మంది రైతులు లబ్ధి పొందినట్లు పేర్కొన్నారు. ఈ ఏడాది కూడా ఆయిల్ పామ్ మొక్కల కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నామని తెలిపారు. అలాగే సమగ్ర ఉద్యానాభివృద్ధి పథకం కింద కొమ్మల కత్తిరింపు, పండ్ల సంచులు, పండ్ల తోటల విస్తరణ, ఆర్‌కేవైవై పథకం కింద శాశ్వత పందిరుల నిర్మాణానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. ఆసక్తి గల రైతులు రైతు సేవా సిబ్బంది లేదా ఉద్యానవన శాఖ అధికారులను సంప్రదించి ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

# 2028 లక్ష్యంగా ఏలూరు అభివృద్ధి.. భారీ నిధులతో పనులు వేగవంతం

## ఎమ్మెల్యే బడేటి చంటి

**ఏలూరు**

ఏలూరు నియోజకవర్గ అభివృద్ధిని యజ్ఞంలా ముందుకు తీసుకెళ్తున్నామని జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యే బడేటి చంటి తెలిపారు. సోమవారం తన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, తాగునీటి ప్రాజెక్టులు, వీధిదీపాల ఏర్పాటు వంటి అభివృద్ధి పనులకు భారీగా నిధులు సమీకరిస్తున్నట్లు వెల్లడించారు. ఎంఐజీ లేఅవుట్ అభివృద్ధి, పంపుల చెరువు వంతెన పూర్తి, శనివారపు పేట వద్ద కొత్త బ్రిడ్జి నిర్మాణం,



పవర్‌పేట ఆర్‌వోబీ పనులను వేగవంతం చేయనున్నట్లు చెప్పారు. అలాగే రూ.109 కోట్లతో డ్రైనేజీ వ్యవస్థ, రూ.148 కోట్లతో ప్రతి ఇంటికి గోదావరి తాగునీరు అందించే ప్రణాళికను అమలు చేస్తామని పేర్కొన్నారు. 2028 నాటికి ఏలూరును పూర్తిస్థాయి అభివృద్ధి చెందిన నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం సహకారంతో అవసరమైన నిధులు సమీకరించి పనులను వేగంగా పూర్తి చేస్తామని ఎమ్మెల్యే బడేటి చంటి తెలిపారు.

# 25 రోజులకు గ్యాస్ రీఫిల్ బుకింగ్ అవకాశం

**ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి**

శ్రీ భాగ్యలక్ష్మి ఇండియన్ గ్యాస్ వినియోగదారులకు గ్యాస్ రీఫిల్ బుకింగ్ గడువును సోమవారం నుంచి 45 రోజుల నుంచి 25 రోజులకు తగ్గించినట్లు గ్యాస్ ఏజెన్సీ అధినేత పాలడుగు శ్రీనివాసరావు తెలిపారు. ఇకపై గ్యాస్ సిలిండర్ తీసుకున్న 25 రోజుల తర్వాతే రీఫిల్ బుక్ చేసుకోవచ్చన్నారు. వినియోగదారులందరూ తప్పనిసరిగా ఈ-కేవైసీ పూర్తి



చేయించుకోవాలని సూచించారు. కొత్త గ్యాస్ కనెక్షన్ లేదా రెండో సిలిండర్ అవసరమున్నవారు కార్యాలయంలో తమ పేరు, ఫోన్ నంబరు నమోదు చేసుకుంటే వీలైనంత త్వరగా కనెక్షన్ అందజేస్తామని తెలిపారు. గ్యాస్ సురక్ష హౌస్ ట్యూబ్‌ను ఐదేళ్లకోసారి తప్పనిసరిగా మార్చుకోవాలని సూచించారు. అలాగే గ్యాస్ కనెక్షన్ ఉన్న వ్యక్తి మరణించినట్లయితే, ఆ కనెక్షన్‌ను కుటుంబ సభ్యుల పేరుపై బదిలీ చేసుకోవచ్చని పాలడుగు శ్రీనివాసరావు తెలిపారు.

# 4 డి ఏ సరెండర్ లీవుల నగదు హెల్త్ కార్డు క్రమబద్ధీకరించాలి

**ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా**



ఏలూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం లో గోదావరి సమావేశ మందిరంలో ఏలూరు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధ్యక్షతన జరుగుతున్న (మీ కోసం) కార్యక్రమంలో పాల్గొని రాష్ట్ర జె ఏ సి చైర్మన్.. కామ్రేడ్ అలపర్తి విద్యాసాగర్ ..సెక్రటరీ జనరల్ కామ్రేడ్ కె ఎస్ ఎస్ ప్రసాద్.. జె ఏ సి కార్యవర్గ నిర్ణయం మేరకు ఉద్యోగ, ఉపాధ్యాయులు.. పెన్షనర్ల కి సంబంధించిన 12 పిఆ ర్సి..కమిటీ ని వేసి కమిషనర్ నియామకం..పెండింగులో ఉన్న 4 డిఏ..సరెండర్ లీవ్ నగదు చెల్లింపు... హెల్త్ కార్డ్స్ క్రమబద్ధీకరణ..ఉపాధ్యాయులు కి టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ నుంచి మిన హాయింపు ..కాంట్రాక్టు,ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఏలూరు జిల్లా తరపున లేఖ వ్రాసి.. ప్రభుత్వానికి నివేదించాలని కోరిన ఏపీ ఎన్జీజివోస్ మరి యూ జె ఏ సి పక్షాన కోరిన ఏలూరు జిల్లా జె ఏ సి చైర్మన్ చోడగిరి శ్రీనివాస్..జె ఏ సి సెక్రటరీ జనరల్ తాళ్లూరి రామారావు.. రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆర్ ఎస్ హరనాథ్.. ఏలూరు జె ఏ సి చైర్మన్ గొన్నూరి శ్రీధర్ రాజు. కార్యదర్శి గంటా చంద్రశేఖర్.. జిల్లా కోశాధికారి పి. శ్రీనివాస్ జె ఏ సి నాయకులు .ఉద్యోగులు..

# ప్రశ్నించే గొంతుకలపై అక్రమ కేసులు ఆపాలి

-ఏఐఎస్ఎఫ్-ఏఐవైఎఫ్



**ప్రజా భూమి ప్రతినిధి-చింతలపూడి**

రాష్ట్రంలో ప్రజా సమస్యలపై ప్రశ్నించే జర్నలిస్టులు, యూట్యూబర్లు, సోషల్ మీడియా కార్యకర్తలపై అక్రమ కేసులు నమోదు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు డి. శివకుమార్, ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ తొర్లపాటి రాజు విమర్శించారు. సోమవారం చింతలపూడిలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ, విమర్శలను స్వీకరించాల్సిన ప్రభుత్వం పోలీసు యంత్రాంగాన్ని ఉపయోగించి భయానక వాతావరణం సృష్టిస్తోందన్నారు. ప్రజల భావప్రకటన స్వేచ్ఛను కాలరాయడం సరికాదని, జర్నలిస్టు 'ప్రశ్న రామన్'తో పాటు సోషల్ మీడియా కార్యకర్తలపై నమోదైన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తన తీరు మార్చుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ప్రజా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకులు కృష్ణ, జగదీష్, మధు, గోపి పాల్గొన్నారు.

# పిజిఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్‌లలో వచ్చిన అర్జీలుపై శాశ్వత పరిష్కారం చూపాలి

## జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి.

**ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా**

ఏలూరు జిల్లా కలెక్టరేటు గోదావరి సమావేశ మందిరంలో సోమవారం ప్రజా సమస్యలు పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా స్థాయి అధికారులతో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి నిర్వహించారు. జిల్లా కలెక్టరుతో పాటు జిల్లా జాయింటు కలెక్టరు యం.జె. అభిషేక్ గౌడ, అసిస్టెంటు కలెక్టరు సి.హెచ్. శ్రావణ్ కుమార్ రెడ్డి, ఇంచార్జి డిఆర్వో ఎల్.దేవకీదేవి, ఆర్డీవో కె.లక్ష్మీప్రసన్న లు ప్రజలు నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో అధికారులు అర్జీలపై ప్రత్యేక శ్రద్ధపెట్టి, అర్జీదారులు సంతృప్తి చెందేలా పరిష్కారం చూపాలని సూచించారు.



ప్రజా సమస్యలు పరిష్కారంలో అధికారులు మరింత బాధ్యతతో వ్యవహరించి, పిజిఆర్ఎస్ మరియు రెవెన్యూ క్లినిక్‌లలో అందిన అర్జీలను నిర్ణీత గడువులోపు నాణ్యమైన విధంగా పరిష్కరించాలని ఆదేశించారు. అధికారులు లబ్ధిదారులతో ప్రత్యక్షంగా మాట్లాడి సమస్యలను అర్థం చేసుకుని పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. అర్జీలు పునరావృతం కాకుండా నాణ్యతతో పరిష్కారాలు ఉండాలని, అర్జీదారులు సంతృప్తి స్థాయిని మరింత పెంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వివిధ శాఖలు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

కాకినాడ, తూర్పుగోదావరి



మంగళవారం 7 జూలై 2026

### రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శిగా

# కె.శ్రీనివాస్, రాష్ట్ర కమిటీ సభ్యుడిగా కట్టా భాస్కరరావు ఎన్నిక.



**ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా.**

ఈనెల 3,4,5 తేదీల్లో ఏలూరులో జరిగిన ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర 23వ మహాసభల్లో ఆ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శిగా కె.శ్రీనివాస్, రాష్ట్ర కమిటీ సభ్యుడిగా జిల్లా నుండి ఎన్నికయ్యారు.రాష్ట్ర మహాసభల్లో ఆక్వా, వర్జీనియా పొగాకు, ఆయిల్ పామ్, కోకో, కొబ్బరి,మామిడి,పాడి,ధాన్యం తదితర పంటలు, చింతలపూడి ఎత్తిపోతల పథకం, పోలవరం భూ నిర్వాసితులు, సాగునీటి ప్రాజెక్టులు, కొల్లేరు ప్రజలు,రైతుల సమస్యలపై తీర్మానాలు చేసినట్టు కె. శ్రీనివాస్ చెప్పారు. పెదవేగిలో నూతన ఆయిల్ ఫెడ్ కర్మాగారం నిర్మించాలని, ఓ.ఈ.ఆర్ పేరుతో ప్రైవేట్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీలు రైతులను దోపిడీ చేసే విధానం ఆపాలని డిమాండ్ చేశారు. కోకో పంటకు ధరల పాలసీ ప్రకటించి అంతర్జాతీయ మార్కెట్ ధరకు అనుగుణంగా కోకో గింజల ధర ప్రకటించాలని కోరారు. రాష్ట్ర కోకో బోర్డు తక్షణం ఏర్పాటు చేయాలన్నారు. చింతలపూడి ఎత్తిపోతల పథకం పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు. భూములు కోల్పోతున్న రైతులకు న్యాయమైన పరిహారం అందించాలన్నారు. గ్రీన్ ఫీల్డ్ హైవే కు సర్వీస్ రోడ్ల నిర్మాణం చేయాలన్నారు. వర్జీనియా పొగాకుకు కిలోకు సరాసరి ధర రూ.350 ఇవ్వాలని డిమాండ్ చేశారు. కొల్లేరు కాంటూరు 5 నుండి 3కు కుదించి కొల్లేరు ప్రజల,రైతాంగ సమస్యలు తక్షణం పరిష్కారం చేయాలన్నారు.

**మహాసభల నిర్వహణకు సహకరించిన అందరికీ కృతజ్ఞతలు..**

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర 23వ మహాసభలు అత్యంత విజయవంతంగా ఏలూరులో జరిపేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ రాష్ట్ర మహాసభ ఆహ్వాన సంఘం తరపున ఆహ్వాన సంఘం కార్యదర్శి కె. శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్ లో రైతాంగ సమస్యలు పరిష్కారానికి ఈ మహాసభలు ఇచ్చిన ఉత్సాహంతో రైతు ఉద్యమాల సాగుతాయని చెప్పారు.

## పనికి ఆహార పథకం కార్మికులకు చీరలు పంపిణీ



**ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు**

పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు మండలం గవరపేట గ్రామం లో మంత్రి నిమ్మల రామానాయుడు ఆధ్వర్యంలో సీనియర్ టీడీపీ నాయకులు, ఫారెస్ట్ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మళ్ల వెంకట మురళి,టీడీపీ క్లస్టర్ ఇంచార్జి యల్లపు లోకేశ్వర రావు నేతృత్వం లో మహిళా ఉపాధి హామీ కార్మికులకు చీరెలు పంపిణీ చేశారు. అదేవిదంగా కార్మికులు అందరికి భోజనాలు ఏర్పాటు చేశారు. ఆట పాటల తో ఉల్లాసం గా, ఉత్సాహం గా గడిపారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ ఉమామహేశ్వర రావు, ఎం ఈ ఓ వీరాస్వామీ,పాముల రజనీ,యల్లపు శ్రీనివాస్, సత్యనారాయణ,దాడి వీర బాబు,సూరిశెట్టి ఆదినారాయణ, బీసెట్టి దార శివ, సత్యనారాయణ, కాండ్రేగుల గాంధీ, ఎం తరుణ్, దాడి బులి అప్పారావు,శివ మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

## శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి



**ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు**

స్థానిక గజలక్ష్మి సెంటర్ వద్ద యువమోర్చ నాయకులు గవర పవన్ నాయుడు నివాసం వద్ద పట్టణ అధ్యక్షుడు కొల్లి కొండ ప్రసాద్ అధ్యక్షతన మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు.నాయకులు మాట్లాడుతూ పార్టీని బలోపేతం చేయడంలో కార్యకర్తలు కీలక పాత్ర పోషించాలని అన్నారు.బి ఎల్ ఏ 2 లు బి ఎల్ ఓ లకు సహకరించి బూత్ లలో పార్టీని బలపరచాలని అన్నారు.ఈ సమావేశం లో జన సంఘ్ రూపకర్త శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ఉన్నమట్ల కబర్ది, రావూరి సుధ, జక్కంపూడి కుమార్, అల్లూరి పద్మవర్మ,గవర పవన్ నాయుడు, వేరుకొండ దుర్గాప్రసాద్ మల్లవోలూ సురేష్, చెరుకూరి శ్రీనివాస్, పసుపులేటి నందబాబు, నాళం బాబీ,అడ్డాల మూర్తి,బెల్లంకొండ నరసింహారావు,కొణిజేటి గుప్తా బైల శ్రీధర్, పలివెల భాస్కర్,చందాని లక్ష్మీనారాయణ, కోరాడ సూరిబాబు,యడ్ల జగన్నాథం,చంద్రశేఖర్,పడవల ఉమా శ్రీనివాస్, అవేన్ జైన్, బైల ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

### మంత్రి పార్థసారథి చొరవతో

## ప్రత్యేక పాఠశాలగా ఆగిరిపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాల ఎంపిక

- రూ.3 కోట్లకు పైగా నిధులతో మౌలిక సదుపాయాల అభివృద్ధి
- విద్యార్థులకు నాణ్యమైన విద్యకు మరింత ప్రోత్సాహం



**ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి**

నూజివీడు అసెంబ్లీ నియోజకవర్గంలో మంత్రి కొలుసు పార్థసారథి చొరవతో ఆగిరిపల్లి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రత్యేక పాఠశాలగా ఎంపికైంది. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రవేశపెట్టిన ప్రత్యేక పాఠశాల మౌలిక సదుపాయాల అభివృద్ధి కార్యక్రమం కింద రాష్ట్రంలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక పాఠశాలను ఎంపిక చేయగా, నూజివీడు నియోజకవర్గంలోని నాలుగు మండలాల పరిధిలో ఉన్న 35 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ఆగిరిపల్లి పాఠశాలకు ఈ అవకాశం దక్కింది. ఈ పథకం ద్వారా రూ.3 కోట్లకు పైగా వ్యయంతో తరగతి గదులు, గ్రంథాలయం, ప్రయోగశాలలు, క్రీడా వసతులు, తాగునీరు, పారిశుద్ధ్య సౌకర్యాలు అభివృద్ధి చేయనున్నట్లు సమగ్ర శిక్ష అభియాన్ సహాయ ఇంజనీరు బాబూరావు తెలిపారు. ఈ ఎంపిక పట్ల మండల విద్యాధికారి హేబేలు ఆనంద్‌కుమార్, ప్రధానోపాధ్యాయురాలు పులి పుష్పలత, పాఠశాల విద్యా కమిటీ సభ్యులు, మండల తెదేపా నాయకుడు నక్కనబోయిన వేణు, పామర్తి నరసింహారావు, మదుపల్లి గోపాల్, మాదల సత్య కుమార్, సంగా రంగారావు, ముక్కు మహేష్ మరియు గ్రామస్తులు, హర్షం వ్యక్తం చేస్తూ మరొకసారి మంత్రి సారథికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ అభివృద్ధి పనులతో విద్యార్థులకు మరింత మెరుగైన విద్యా వాతావరణం కల్పించబడుతుందని పేర్కొన్నారు.

## వైద్యుల నిర్లక్ష్యంతో నాలుగేళ్ల చిన్నారి మృతి

**ప్రజాభూమి ప్రతినిధి-బుట్టాయిగూడెం**



వైద్యుల నిర్లక్ష్యం, సకాలంలో సరైన వైద్యం అందకపోవడంతో నాలుగేళ్ల చిన్నారి ప్రాణాలు కోల్పోయిన ఘటన బుట్టాయిగూడెం మండలంలో చోటుచేసుకుంది. మండలంలోని మోతుగూడెంకు చెందిన గోగుల శ్రీ రిత్విక (4) గత కొన్ని రోజులుగా జ్వరంతో బాధపడుతోంది.దీంతో ఆమె తల్లిదండ్రులు వారి నివాసిత గ్రామం మోతుగూడెంలో ఒక ఆర్ఎంపీ వైద్యుడిని ఆశ్రయించారు. ఆర్.ఎం.పి వైద్యుడు అందించిన వైద్యసహాయంతో రిత్వికకు జ్వరం తగ్గకపోవడంతో, ఈ నెల 4వ తేదీ రాత్రి చిన్నారిని బుట్టాయగూడెం సామాజిక ఆరోగ్య కేంద్రానికి తీసుకువచ్చారు.అక్కడ వైద్యులు పాపకు ప్రాథమిక చికిత్స అందించినప్పటికీ, చిన్నారి ఆరోగ్యం క్రమంగా క్షీణిస్తూ వచ్చింది. పరిస్థితి చేయి దాటుతుండటంతో సోమవారం తెల్లవారుజామున వైద్యులు పాపను మెరుగైన చికిత్స కోసం జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రికి రిఫర్ చేశారు. వైద్యుల సూచన మేరకు తల్లిదండ్రులు ఆ చిన్నారిని జంగారెడ్డిగూడెం తరలిస్తుండగా, మార్గమధ్యంలోనే పాప ప్రాణాలు విడిచింది. సామాజిక ఆసుపత్రిలో వైద్యుల నిర్లక్ష్యం, సకాలంలో అత్యవసర వైద్య సేవలు అందకపోవడం వల్లే పాప మరణించిందని గిరిజన సంఘాలు ఆరోపిస్తున్నాయి.

### ప్రభుత్వానికి -ప్రజలకు వారధిలా

## సమాచార శాఖ బాధ్యతగా పనిచేసి లక్ష్యాలను అధిగమించాలి

**జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ని, మర్యాదపూర్వకంగా కలిసి నూతన డిపిఆర్వో సి.హెచ్. కనకదుర్గ ప్రసాదు లింగం**



**ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా.**

ఏలూరు,జిల్లా కలెక్టరేటు గోదావరి సమావేశ మందిరంలో సోమవారం జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్విని, మర్యాదపూర్వకంగా కలిసి పదోన్నతి పొంది విధుల్లో జాయిను అయిన డిపిఆర్వో సి.హెచ్.కనక దుర్గప్రసాదు లింగం పూలమొక్కను అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో ప్రజా సంబంధాలు శాఖ ద్వారా చేపట్టాల్సిన కార్యక్రమాలు మరింత వేగవంతం చెయ్యాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు సమాచారాన్ని మరింత సమర్థవంతంగా చేరవేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలు వివరాలు, సమాచారాన్ని పారదర్శకంగా, వేగవంతంగా చేరవేసేందుకు ప్రజా సంబంధాలు శాఖ సమర్థవంతంగా కలిసికట్టుగా పనిచేసి లక్ష్యాలను అధిగమించాలని అన్నారు. మారుతున్న కాలాన్ని అనుగుణంగా సోషల్ మీడియాను వినియోగించాలని అన్నారు. జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకుంటూ, సమాచార శాఖ బాధ్యతలను మరింత సమర్థంగా పనిచేసి అందరి మన్ననలు పొందాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడ, అసిస్టెంటు కలెక్టరు సి.హెచ్.శ్రావణ్ కుమార్ రెడ్డి, జిల్లా ఉప కార్యనిర్వాహక సమాచార ఇంజనీరు యు.సురేంద్రనాథ్, ఏవిఎస్ సి.హెచ్.శ్రీనివాస నెహ్రూ, ఫోటో గ్రాఫరు పత్తి సాగర్, వీడియో గ్రాఫర్ వి.సంధ్యకమల, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**ప్రజాభూమి ప్రతినిధి-బుట్టాయగూడెం.**



మండలలోని కంసాలికుంట వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బుట్టాయిగూడెం మండలం, చింతలగూడెం గ్రామానికి చెందిన మొడియం గంగరాజు (45) సోమవారం బ్యాంకు పని నిమిత్తం బుట్టాయిగూడెం వచ్చారు.బ్యాంకులో పని ముగించుకుని తిరిగి తన ద్విచక్ర వాహనం పై తన పెద్దనాన్న మొడియం చంద్రయ్యతో కలసి చింతలగూడెం వెళ్తుండగా, కంసాలికుంట వద్ద ముందు వెళ్తున్న ట్రాక్టర్‌ను గంగరాజు తన ద్విచక్ర వాహనంతో వెనుక నుంచి బలంగా ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో గంగరాజుకు బలమైన దెబ్బ తగలడంతో అక్కడికక్కడే మరణించాడు. ద్విచక్ర వాహనంపై వెనుక ఉన్న చంద్రయ్యకు స్వల్ప గాయాలయ్యాయి. గాయాల పాలైన చంద్రయ్యను 108 లో స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రమాద సంఘటనపై సమాచారం అందుకున్న బుట్టాయిగూడెం ఎస్సై పి. చెన్నారావు తన సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ప్రమాదం జరిగిన తీరుపై వివరాలు సేకరించి, మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కుక్కలకు రేబిస్ వ్యాధి రాకుండా వ్యాక్సిన్ వేయించాలి

**ప్రజాభూమి ప్రతినిధి-చాట్రాయి**

కుక్క కరవడం వల్ల రేబీస్ వ్యాధి రాకుండా పెంపుడు కుక్కకన్నింటికీ రేబీస్ వ్యాక్సిన్ తప్పని సరిగా వేయించుకోవాలని నూజివీడు నియోజక వర్గ తెలుగు రైతు అధ్యక్షుడు మోరంపూడి శ్రీనివాస రావు సూచించారు. సోమవారం చాట్రాయి మండలం, చనుబండ గ్రామంలో ప్రపంచ "జురోసిస్"దినోత్సవం సందర్భంగా చనుబండ పశు వైద్యశాల వద్ద పెంపుడు కుక్కలకు ఎల్ ఎస్ ఏ పవన కుమారి రెబీస్ వ్యాక్సిన్ వేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మోరంపూడి శ్రీనివాస రావు మాట్లాడుతూ జంతువుల నుంచి మనుషులకు సంక్రమించే వ్యాధులను "జూరోసిస్"అంటారని, జంతువుల నుంచి, పక్షుల నుంచి అంటువ్యాధులు మనుషులకు సంక్రమించకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అన్నారు.కుక్క, పిల్లి వంటివి కరిస్తే రేబీస్ వ్యాధి వస్తుందని, పశువుల ద్వారా "బ్రూసెల్లోసిస్"వ్యాధి, ఎలుకల మూత్రం ద్వారా కలుషితమైన నీటితో "లెప్టోస్పిరోసిస్"వ్యాధి, పక్షుల ద్వారా "ఏవియన్ ఇన్ఫ్లుఎంజా"వ్యాధి వస్తుందని,కావున మనుషులు ఈ వ్యాధుల బారిన పడకుండా ఉండడానికి తగిన వ్యాక్సిన్స్ వేయించుకోవాలని మోరంపూడి చెప్పారు.వీటి మీద అవగాహన కోసమే "ప్రపంచ జూరోసిస్ దినోత్సవాన్ని" జరుపుతున్నారని మోరంపూడి తెలిపారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు నెక్కళపు వెంకటేశ్వర రావు, బిజె పీ సీనియర్ నేత కొత్తగుండ్ల రమేష్, ఫిరంగి పుల్లయ్య, నాయుడు రాంబాబు, ఎల్ ఎస్ ఏ పవన కుమారి, గోపాల మిత్ర విస్సంపల్లి వెంకటేశ్వర రావు, ఏ హెచ్ ఏ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామసభల్లో పీఎంజేఏవై అర్హుల పరిశీలన



**ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి**

ఆగిరిపల్లి మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో అబ్దుల్ సలాం తెలిపారు. సోమవారం అడవినెక్కలం గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో పీఎంజేఏవై గృహ నిర్మాణ పథకానికి సంబంధించిన అర్హులు, అనర్హుల జాబితాను హౌసింగ్ ఈవో సుందర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో ఈ నెల 6, 7, 8 తేదీల్లో నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం గ్రామసభలు నిర్వహించి పీఎంజేఏవై పథకానికి అర్హులైన లబ్ధిదారులను గుర్తించి ఎంపిక చేస్తామని తెలిపారు. గ్రామస్థులు తమ వివరాలను గ్రామసభల్లో తెలియజేసి పరిశీలనకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి లక్ష్మి, హౌసింగ్ ఏఈ సుందర్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ మినహాయింపు ఇవ్వాలి: ఎస్‌టీయూ

**ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి**



ఆగిరిపల్లి మండల ఎస్‌టీయూ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మొదటి రోజు సుమారు 120 మంది ఉపాధ్యాయులు సభ్యత్వం పొందినట్లు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి లైన అంకం వెంకటేశ్వరావు రామెళ్ల సాంబశివరావు తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు. ఎస్‌టీయూ జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు తాడి నరసింహారావు మాట్లాడుతూ, ఇన్‌సర్వీస్ ప్రభుత్వ ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష నుంచి మినహాయింపు ఇవ్వాలని, 12వ వేతన సవరణ సంఘాన్ని వెంటనే నియమించి పెండింగ్‌లో ఉన్న నాలుగు కరువు భత్యాలను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం బాబు జగజ్జీవన్‌రామ్ వర్థంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చౌటపల్లి సురేష్‌కుమార్, షేక్ అబ్దుల్ హక్, బి.జె. సుందరరావు, ఆర్. వెంకటేశ్వరరావు, యు.ఆర్.కె. రాజు పాల్గొన్నారు.

## ముసునూరులో మురుగునీటి సమస్యకు మోక్షం

**ప్రజాభూమి ప్రతినిధి-నూజివీడు**



ఎంపీ నిధులతో రూ.15 లక్షల డ్రైన్ తొలగింపు డ్రైనేజీ పనులకు శ్రీకారం ముసునూరు గ్రామంలోని బడుగు, బలహీన వర్గాల కాలనీల్లో మురుగునీరు బయటకు వెళ్లే మార్గం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితిని గుర్తించిన ముసునూరు మండల అధ్యక్షుడు గద్దె. రఘు, గ్రామ పార్టీ అధ్యక్షుడు గార్లపాటి నరసింహారావు ఎస్సీ సెల్ నూజివీడు నియోజకవర్గం అధ్యక్షుడు కొండేటి ఉదయ్ కిరణ్( బాబి), బీసీ సెల్ నూజివీడు నియోజకవర్గ ఉపాధ్యక్షుడు తోట శ్రీను ఈ సమస్యనులి రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు.ఈ మురుగు కాలువ డ్రైన్ సమస్య తీవ్రతను వివరించిన , వెంటనే స్పందించిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఎంపీ స్థానిక ప్రాంత అభివృద్ధి నిధులు(ఎంపీలాడ్స్) నుంచి రూ.15 లక్షలుశీ మంజూరు చేసిమురుగు కాలువ డ్రైన్ పనులకు ఆమోదం తెలిపారు.

ఈ నిధులతో గ్రామంలో డ్రైన్ పనులకు శ్రీకారం చుట్టగా, సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో నక్కా యోహాను, టీడీపీ కార్యకర్తలు,అభిమానులు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

### మంత్రి నిమ్మల ఆధ్వర్యంలో

## నారినమెరక లో ఉపాధి శ్రామికుల ఆత్మీయ కలయిక, ఆటలు.....



**ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు**

పేదల సేవే మా సేవ కార్యక్రమంలో భాగంగా మంత్రి నిమ్మల రామానాయుడు ఆధ్వర్యంలో యలమంచిలి మండలం నారినమెరక గ్రామంలో ఉపాధి హామీ శ్రామికుల శ్రమకు గౌరవం... ఆత్మీయ భోజనాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో మహిళా శ్రామికులు మ్యూజికల్ చైర్స్, లెమన్ స్పూన్, తాడు తదితర ఆటపాటలతో ఉత్సాహంగా సందడి చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి రామానాయుడు ఆటలను తిలకించి విజేతలకు బహుమతులను, లక్కీ డీప్ ద్వారా మహిళలకు చీరలు అందజేశారు. శ్రామికులంతా కలిసి ఒకే చోట భోజనాలు చేయడంతో ఒక పండుగ వాతావరణం చోటు చేసుకుంది. గ్రామ కూటమి నాయకుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొని శ్రామికుల ఆటలను తిలకించారు.

## చను బండలో గ్రామసభ

**ప్రజా భూమి ప్రతినిధి-చాట్రాయి**



చాట్రాయి మండలం, చనుబండ గ్రామంలో సచివాలయం 1 వద్ద ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ, ఆవాస్ ప్లస్ గ్రామ సభ సోమవారంఇంజనీరింగ్ అసిస్టెంట్,హౌసింగ్ సిబ్బంది ఆధ్వర్యంలో జరిగినది.ఈ గ్రామసభలో పీ ఎం అవాస్ యోజన గ్రామీణ పథకంలో ఆన్లైన్ చేయించు కున్న వారిలో అర్హులు, అనర్హుల జాబితాను చదివి వినిపించడం జరిగింది.ఈ కార్య క్రమంలో నూజివీడు నియోజక వర్గ తెలుగు రైతు అధ్యక్షుడు మోరంపూడి శ్రీనివాస రావు, నియోజక వర్గ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి నక్కా రాము, బీజేపీ జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు నెక్కళపు వెంకటేశ్వర రావు, చీదిరాల మారేశ్వర రావు, కూటమి నాయకులు, ఈ ఏ దివ్య, హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా 6

మంగళవారం 07 జూలై 2026

## జిల్లాలో 'ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు -2026' ప్రతి కార్యాలయం, విద్యా సంస్థలు, వ్యాపార సముదాయాలు మార్కెట్లలో ఖచ్చితంగా అమలు కావాలి జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

జిల్లాలోని అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేట్ కార్యాలయాల్లో, విద్యా సంస్థలు, వ్యాపార సముదాయాలు మరియు మార్కెట్లలో సుప్రీంకోర్ట్ ఆదేశాలైన 'ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు (ఎస్ డబ్ల్యు ఎం రూల్స్) 2026'ను అత్యంత ప్రతిష్టాత్మకంగా మరియు ఖచ్చితంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశించారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్ నుంచి స్వచ్ఛ ప్రోటోకాల్ ను ప్రతి ఒక్కరు పాటించాలని జిల్లాలోని అన్ని శాఖల అధిపతులు(హెచ్ఓడిలు), మండల అభివృద్ధి అధికారులతో జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వ



హించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రభుత్వ కార్యాలయాలు రోల్ మోడల్గా నిలవాలని పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా ప్రతి ప్రభుత్వ కార్యాలయం నందు ఉత్పత్తి అయ్యే వ్యర్థాలను తప్పనిసరిగా 4 రకాలుగా వర్గీకరించాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ మరియు ప్రైవేట్ కార్యాలయాల్లో, విద్యా సంస్థలు, వ్యాపార సముదాయాలు, మార్కెట్లలో చేరే చెత్తను వేర్వేరుగా సేకరించేందుకు తగిన ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ఎస్ డబ్ల్యు ఎం నియమాల అమలును పర్యవేక్షించడానికి ఒక 'నోడల్ ఆఫీసర్'ను తక్షణమే నియమించాలన్నారు. జిల్లా స్థాయిలో ఈ ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించేందుకు ఒక 'ప్రత్యేక పర్యవేక్షణ సెల్' ను ఏర్పాటు చేయడం జరిగింది. జవాబుదారీతనం ఉండాలని, వ్యర్థాల వర్గీకరణ మరియు నిర్మూలనలో ఏమాత్రం అలసత్వం వహించినా సంబంధిత అధికారులపై చర్యలు ఉంటాయి. ప్రతి నెల రోజులకొకసారి జిల్లా నోడల్ ఆఫీసర్ అయిన జెడ్పి సిఈఓకి యాక్షన్ టేకెన్ రిపోర్ట్ ప్రతి కార్యాలయం నుండి నివేదించవలెనన్నారు. ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు–2026' పాటించని ప్రభుత్వ ప్రైవేట్ కార్యాలయాల్లో, విద్యా సంస్థలు, వ్యాపార సముదాయాలు, మార్కెట్లపై చర్యలు తీసుకోబడునని తెలియజేశారు. అనంతరం, జిల్లాలో ఘన వ్యర్థాల నిర్వహణపై ప్రజల్లో, సిబ్బందిలో విస్తృత అవగాహన కల్పించేందుకు రూపొందించిన 'ఎస్ డబ్ల్యు ఎం రూల్స్ 2026' ప్రత్యేక గోడ పత్రికలను జిల్లా కలెక్టర్, ఇతర శాఖల అధికారులతో కలిసి విడుదల చేశారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సీఈవో పి.విజయలక్ష్మి, డిపిఆర్సీ డిసి, ఎంపిడిఓ ఎస్.మాధవి, డిపిఆర్సీ సిబ్బంది పాల్గొన్నారు.

## 11న ఐటీఐ ప్రవేశాలకు కౌన్సిలింగ్

### -ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలి

ప్రజాభూమి, హిందూపురం టౌన్

శ్రీ సత్యసాయి జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఐటీఐలలో 2026-27 విద్యా సంవత్సరానికి ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు తొలి విడత కౌన్సిలింగ్ ఈ నెల 11వ తేదీన నిర్వహించనున్నట్లు జిల్లా కన్వీనర్, ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ వి.కె. మురళీకృష్ణ తెలిపారు. ఈ కౌన్సిలింగ్ హిందూపురం శ్రీకంఠాపురంలోని ఝాన్సీ లక్ష్మీబాయి పాఠశాల ఆవరణలో ఉన్న ప్రభుత్వ ఐటీఐలో ఉదయం 10 గంటల నుంచి ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. ప్రవేశాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు నిర్ణీత సమయానికి తప్పనిసరిగా హాజరై కౌన్సిలింగ్లో పాల్గొనాలని సూచించారు. కౌన్సిలింగ్‌కు హాజరయ్యే అభ్యర్థులు ఒరిజినల్ ఎస్ఎస్సీ మార్కుల మెమో, ట్రాన్స్ఫర్ సర్టిఫికేట్ (టీసీ), స్టడీ సర్టిఫికెట్లు, కుల , ఆదాయ ధ్రువీకరణ పత్రాలతో పాటు అవసరమైన విద్యా ధ్రువపత్రాలు తీసుకురావాలన్నారు. అలాగే వాటి జిరాక్స్ ప్రతులను వెంట తీసుకురావాలని తెలిపారు. అవసరమైన ఒరిజినల్ సర్టిఫికెట్లు లేకపోతే ప్రవేశ ప్రక్రియలో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని స్పష్టం చేశారు. అభ్యర్థులు కౌన్సిలింగ్‌కు సమయానికి హాజరై తమకు కేటాయించబడే ట్రేడ్‌లు, సీట్ల ఎంపికను పూర్తి చేసుకోవాలని జిల్లా కన్వీనర్ సూచించారు. ఐటీఐ విద్య ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని, సాంకేతిక విద్యను అభ్యసించాలనుకునే యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అర్హత, ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## పుట్లూరు మండలంలో శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి



ప్రజాభూమి, పుట్లూరు.

భారతీయ జనతా పార్టీ అదేశాలా మేరకు,శింగనమల నియోజకవర్గం ఇ కో కన్వీనర్ కుందూ శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యంలో డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ గారి జయంతి చేయడం జరిగినది. డా. శ్యామ ప్రసాద్ ముఖర్జీ జననం 1901,మరణం1953 స్వాతంత్ర్యానంతర భారతదేశంలోని ప్రముఖ రాజకీయవేత్త, విద్యావేత్త, న్యాయవాది, భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు. 'ఒకే దేశం, ఒకే రాజ్యాంగం, ఒకే జెండా' అనే దార్శనిక ఆలోచనతో దేశ సమైక్యత, సమగ్రత కోసం పోరాడారు.

1901, జూలై 6న కలకత్తాలో ప్రముఖ న్యాయమూర్తి, కలకత్తా విశ్వవిద్యాలయ మాజీ కులపతి అశుతోష్ ముఖర్జీ, జోగమయా దేవి దంపతులకు జన్మించారు. చిన్న వయస్సులోనే మేధస్సుకు పేరొందిన ఆయన, 23 ఏళ్ల వయసులో కలకత్తా విశ్వవిద్యాలయానికి అతి పిన్న వయస్కుడైన ఉపకులపతిగా నియమితులయ్యారు. 1929లోకాంగ్రెస్ పార్టీ తరపున బెంగాల్ శాసన మండలికి ఎన్నిక. 1941లోఅవిభక్త బెంగాల్ ప్రభుత్వంలో ఆర్థిక మంత్రిగా పనిచేశారు. 1939–46 హిందూ మహాసభలో చేరి, దాని అధ్యక్షులుగా పనిచేశారు. 1950లో కేంద్ర మంత్రివర్గంలో పరిశ్రమలు, సరఫరాల శాఖ మంత్రిగా పనిచేశారు. నెహ్రూ–లియాఖత్ ఒప్పందంపై విభేదాల కారణంగా 1950లో మంత్రి పదవికి రాజీనామా చేశారు. 1951లో ఆర్ఎస్ఎస్ సహకారంతో భారతీయ జనసంఘ్ స్థాపించి, దేశంలో తొలి హిందూత్వ రాజకీయ పార్టీని ప్రారంభించారు. 1952లో జమ్మూ కాశ్మీర్ కు ఆర్టికల్ 370 ద్వారా ప్రత్యేక హక్కులు కల్పించడాన్ని ముఖర్జీ తీవ్రంగా వ్యతిరేకించారు. 'ఒకే దేశంలో రెండు జెండాలు, ఇద్దరు ప్రధానులు, రెండు రాజ్యాంగాలు ఉండరాదు' అని పట్టుబట్టారు. 1953, మే 11న కాశ్మీర్లో ప్రవేశించేందుకు వేలాది మంది అనుచరులతో ఢిల్లీ నుంచి బయలుదేరారు. పర్మిట్ లేకుండా కాశ్మీర్లో ప్రవేశించిన ఆయనను అరెస్టు చేసి శ్రీనగర్లో నిర్బంధించారు. ఆయన స్థాపించిన భారతీయ జనసంఘ్ నేడు భారతీయ జనతా పార్టీ (బీజేపీ) గా రూపాంతరం చెంది, ఆయన ఆదర్శాలను ముందుకు తీసుకువెళ్తోంది. ఈ కార్యక్రమములో బిజెపి నాయకులు రామ్మోహన్, ఉత్తమ రెడ్డి, రామనాథ రెడ్డి,మధుసూదన్ రెడ్డి మరియు ఆర్ ఎస్ ఎస్ నాయకుడు కుప్పం హరి కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదలకు అండగా నిలబడటమే లక్ష్యం

### -దుప్పట్లు, ఆహారం పంపిణీ




ప్రజాభూమి, హిందూపురం టౌన్

నిరుపేదలను అన్ని విధాలా ఆదుకునేందుకు శక్తివంతన లేకుండా కృషి చేస్తామని యూత్ ఫర్ బెటర్ హిందూపురం ప్రతినిధులు పేర్కొన్నారు. సోమవారం యూత్ ఫర్ బెటర్ హిందూపురం ఆధ్వర్యంలో నిరుపేదలకు దుప్పట్లు, ఆహార పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకులు కిషోర్ సీటీ మాట్లాడుతూ, సమాజంలో అవసరమైన వారికి తోడుగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని తెలిపారు. మానవ సేవే మాధవ సేవ" అనే లక్ష్యంతో యూత్ ఫర్ బెటర్ హిందూపురం సంస్థ భవిష్యత్తులో కూడా ప్రజా సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దాతలు బెలుగూరి అజయ్ కుమార్, సురేంద్ర కుమార్, ప్రశాంత్, గంగాధర్, హర్షవర్ధన్, అంకిత, సందీప్ ఆకుల, మనోజ్ కుమార్ రెడ్డి, బేష్ట విజయ్, ఐశ్వర్య సుబ్రమణి, శివసాయి తదితరులు పాల్గొన్నారు.

## రైతులతో బలవంతంగా ఇన్సూరెన్స్ కట్టించుకోవద్దు

### వైయస్సార్సీపి మండల కన్వీనర్ మహేశ్వర్ రెడ్డి



ప్రజాభూమి, పుట్లూరు. పుట్లూరు మండల కేంద్రంలోని ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ నందు సోమవారం వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ మహేశ్వర్ రెడ్డి బ్యాంక్ మేనేజర్ కు వినతి పత్రం సమర్పించడం జరిగినది. ఈ సందర్భంగా మహేష్ రెడ్డి మాట్లాడుతూ బ్యాంకులలో రైతులు రెన్యువల్ చేసుకోవడానికి బ్యాంకుకు రావడం జరుగుతుందని అయితే బ్యాంక్ అధికారులు గత సంవత్సరంలో ఇన్సూరెన్స్ కు డబ్బులు కట్టేయాయని ఆ డబ్బును రెన్యువల్ చేయడానికి వచ్చిన రైతులతో బలవంతంగా కట్టించుకుంటున్నారని గత ప్రభుత్వంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రైతుల ఇన్సూరెన్స్ ను ఆయనే కట్టేవారని కానీ ఇప్పుడు అలా జరగడం లేదని రైతులతో బలవంతంగా ఇన్సూరెన్స్ కట్టించుకుంటున్నారన్నారు. రైతులతో కట్టించుకున్న ఇన్సూరెన్స్ డబ్బులను తిరిగి రైతులకు అందజేయాలని బ్యాంక్ మేనేజర్ ని కోరారు. మీరు ఏ కంపెనీ ద్వారా ఇన్సూరెన్స్ చేయించుకుంటున్నారు ఆ కంపెనీ యొక్క వివరాలను రైతులకు తెలియజేయాలని వీటితోపాటు బలవంతంగా రైతులతో ఇన్సూరెన్స్ కట్టించుకుంటే రాబోయే రోజులలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టవలసి వస్తుందని కావున ఇప్పటికైనా బ్యాంక్ అధికారులు స్పందించి రైతులతో బలవంతంగా ఇన్సూరెన్స్ కట్టించుకోవద్దని మహేశ్వర్ రెడ్డి బ్యాంక్ మేనేజర్ కు విన్నవించడం జరిగినది. అలాగే తహసిల్దార్ కార్యాలయం నందు వినతిపత్రం సమర్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో బీసీ నారాయణరెడ్డి, రామ్మోహన్ రెడ్డి, కే సురేష్ రెడ్డి, భీమేశ్వర్ రెడ్డి, బోర్ ప్రసాద్ రెడ్డి, సాంబశివారెడ్డి,రమణారెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

## జిల్లా పాఠశాల క్రీడా ఛాంపియన్‌షిప్ కోసం సప్తగిరి క్యాంపైర్ ప్రైవేట్ లిమిటెడ్ వారు రూ. 3 లక్షల సిఎస్ఆర్ విరాళాన్ని అందించడం అభినందనీయం జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..



ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

అనంతపురం జిల్లా పాఠశాల క్రీడా ఛాంపియన్‌షిప్ – 2026 కోసం సిఎస్ఆర్ కింద సప్తగిరి క్యాంపైర్ ప్రైవేట్ లిమిటెడ్ వారు మూడు లక్షల రూపాయల విరాళాన్ని అందించడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్లో జిల్లా పాఠశాల క్రీడా ఛాంపియన్‌షిప్ – 2026 కోసం సప్తగిరి క్యాంపైర్ ప్రైవేట్ లిమిటెడ్ వారు మూడు లక్షల రూపాయల విరాళానికి సంబంధించిన చెక్ ను జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ కు సప్తగిరి కర్పూరం ప్రైవేట్ లిమిటెడ్ తరపున సీనియర్ వైస్ ప్రెసిడెంట్ యు.మహమ్మద్ హనీఫ్, డిఎస్డీఓ మంజుల అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా పాఠశాల క్రీడా ఛాంపియన్‌షిప్ – 2026 కోసం సప్తగిరి క్యాంపైర్ ప్రైవేట్ లిమిటెడ్ వారు మూడు లక్షల రూపాయల విరాళం అందించడం గొప్ప విషయమన్నారు. ఈ సందర్భంగా సప్తగిరి కర్పూరం ప్రైవేట్ లిమిటెడ్ తరపున సీనియర్ వైస్ ప్రెసిడెంట్ యు.మహమ్మద్ హనీఫ్ మాట్లాడుతూ అనంతపురం జిల్లా పాఠశాల క్రీడా ఛాంపియన్‌షిప్ ను విజయవంతంగా నిర్వహించడానికి సప్తగిరి కర్పూరం ప్రైవేట్ లిమిటెడ్ తరపున మూడు లక్షల రూపాయలు సిఎస్ఆర్ నుంచి విరాళంను అందించడం జరిగిందన్నారు. జిల్లాలో క్రీడలను ప్రోత్సహించే, యువ ప్రతిభను ప్రోత్సహించే ఈ కార్యక్రమానికి మద్దతు ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. ఛాంపియన్‌షిప్ విజయవంతం కావాలని కోరుకుంటున్నామని, ఇది విద్యార్థులకు వారి సామర్థ్యాలను ప్రదర్శించడానికి ఒక అద్భుతమైన వేదికను అందిస్తుందని విశ్వసిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా డిఎస్డీఓ మంజుల మాట్లాడుతూ జిల్లా పాఠశాల క్రీడా ఛాంపియన్‌షిప్ కోసం జిందాల్ ఫ్యాక్టరీ వారు రెండు లక్షల రూపాయలు, గుత్తి రెన్యూ ఎనర్జీ వారు రెండు లక్షల రూపాయలు, అయ్యప్ప క్రాకర్స్ వారు 40 వేల రూపాయలు సిఎస్ఆర్ నుంచి విరాళాలను అందించడం జరిగిందని తెలిపారు.

## జిల్లా పోలీస్ పీజీ ఆర్ఎస్‌లో 134 పిటిషన్లు స్వీకరణ... ప్రజావాణి' ద్వారా అర్జీల రూపకల్పన



ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

అనంతపురం జిల్లా పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీ ఆర్ఎస్) లో జిల్లా ఎస్పీ పి.జగదీష్ బాధితుల నుండి మొత్తం 134 పిటిషన్లను స్వీకరించారు. తక్షణ పరిష్కారానికి ఆదేశాలు స్వీకరించిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి, చట్ట పరిధిలో ఎలాంటి జాప్యం లేకుండా నిర్ణీత సమయంలోగా పరిష్కరించి బాధితులకు తక్షణ న్యాయం చేయాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు. ప్రజావాణి' సాంకేతికత చదువుకోని లేదా తమ సమస్యలను లిఖితపూర్వకంగా రాయలేని బాధితుల కోసం ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజావాణి' విధానం విజయవంతంగా కొనసాగింది. వాయిస్ టు టెక్స్ట్ ఈ సాంకేతికత ద్వారా బాధితుల మాటలను (వాయిస్) స్వీకరించి, అత్యంత ఖచ్చితమైన చట్టపరమైన అర్జీగా డిజిటల్ రూపంలో ఇచ్చారు. పిటిషన్ రైటర్ల ప్రమేయం లేకుండా కేవలం మాటల రూపంలో సేకరించిన వివరాలతో 10 అర్జీలను చట్టబద్ధమైన ఫార్మాట్‌లో సిద్ధం చేశారు. ఎస్పీ ప్రత్యేక దృష్టి డిజిటల్‌గా త్వరితగతిన తయారైన ఈ అర్జీలను బాధితులు నేరుగా ఎస్పీ కి సమర్పించగా, ఆయన వాటిపై ప్రత్యేక శ్రద్ధ వహించి పరిష్కారానికి మార్గం సుగమం చేశారు. ఉచిత భోజన సదుపాయం పి జి ఆర్ ఎస్ కార్యక్రమానికి వచ్చే అర్జీదారుల కోసం ఇస్కాన్ సహకారంతో ఉచిత భోజన సదుపాయాన్ని కల్పించారు. పాల్గొన్న అధికారులు ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు అదనపు ఎస్పీలు ఎం.నాగభూషణం, మహబూబ్ బాషా, జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది, ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## ఉరవకొండ అభివృద్ధికి మరో మైలురాయి...

### రూ.91 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం ఎంపీ, మంత్రి



ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

ఉరవకొండ అభివృద్ధికి మరో మైలురాయి... రూ.91 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం ఉరవకొండ నియోజకవర్గంలోని బెలుగుప్ప మండలం బూదిగుమ్మ––రామసాగరం మార్గంలో రూ.91 కోట్ల వ్యయంతో నిర్మించనున్న 18 కిలోమీటర్ల రహదారి నూతన వంతెన నిర్మాణ పనులకు అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ తో కలిసి ఆదివారం భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ రహదారి, వంతెన నిర్మాణం పూర్తయితే స్థానిక ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం అందడంతో పాటు రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్లకు వేగంగా తరలించే అవకాశం కలుగుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి, ప్రజల ప్రయాణ సౌలభ్యానికి, ప్రాంతీయ ఆర్థిక పురోగతికి ఈ ప్రాజెక్టు ఎంతో దోహదపడుతుందన్నారు. ముఖ్యంగా ఈ నూతన వంతెన నిర్మాణం వల్ల బెలుగుప్ప మండలం, కూడేరు మండలం మధ్య రాకపోకలు మరింత సులభతరం కానున్నాయి. పండ్ల తోటల ఉత్పత్తులను మార్కెట్‌కు వేగంగా తరలించే అవకాశం లభించడంతో పాటు వాణిజ్య కార్యకలాపాలు మరింత విస్తరిస్తాయి. అదనపు భూములు సాగులోకి రావడంతో రైతుల ఆదాయం పెరిగే అవకాశాలు మెరుగవుతాయి అన్నారు. అలాగే అనంతపురం––రాయదుర్గం మధ్య సుమారు 20 కిలోమీటర్ల దూరం తగ్గి ప్రజలకు సమయం, రవాణా వ్యయం ఆదా అవుతుందన్నారు. ఈ ప్రాంతంలో భూముల విలువ కూడా రెండు నుంచి మూడు రెట్లు పెరిగే అవకాశం ఉండటం రైతులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. ఉరవకొండ నియోజకవర్గంలో తాగునీటి సౌకర్యాల మెరుగుదలకు ఎంపీ అంబికా నిధుల నుంచి రూ.60 లక్షలు కేటాయించానన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే సాగునీరు, తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా చర్యలు చేపడుతోందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ప్రాంతానికి నాణ్యమైన మౌలిక వసతులు కల్పిస్తూ అభివృద్ధిని వేగవంతం చేస్తోందన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను తీసుకువచ్చేందుకు నిరంతరం కృషి చేస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బాల బాలికలకు ఖబడి, ఖో ఖో, వాలీబాల్ , అట్లాటిక్స్ పోటీలు



ప్రజాభూమి, పుట్లూరు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల స్థాయి క్రీడా ఛాంపియన్ షిప్ గురించి ఎంపీడీవో కార్యాలయం నందు సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగినది. 01/01/2013 తర్వాత పుట్టిన అండర్ 14 బాల బాలికలకు కబడ్డీ, ఖో ఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీలను నిర్వహించడం జరుగుతుందని, జూలై 14 వ తేదీన బాలికలకు, జులై 15వ తేదీన బాలురులకు నిర్వహించడం జరుగుతుందని, మండల స్థాయి విజేతలకు నియోజకవర్గ స్థాయికి, నియోజకవర్గ స్థాయి విజేతలకు జిల్లా స్థాయికి అవకాశం ఉంటుందని ఈ క్రీడా పోటీలను విజయవంతం చేయడానికి ప్రతి పాఠశాల పూర్తి సహకారం అందించాలని అధికారులు కోరడమైనది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అలివేలమ్మ, ఎంఈఓ 1 శ్రీదేవి, ఎంఈఓ టు ప్రేమ్ కుమార్, జడ్పీహెచ్ఎస్ పుట్లూరు ప్రధానోపాధ్యాయులు ప్రమీల, మండల స్పోర్ట్స్ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, కడవకల్లు జడ్పీహెచ్ఎస్ స్కూల్ పీడి గంగరాజు, కేజీబీవీ పీడి శివ జ్యోతి, శ్రీరామ గ్లోబల్ స్కూల్ పీడి శ్రావణ కుమార్ లు తదితరులు పాల్గొన్నారు.

## జగజ్జీవన్ రామ్ కు ఘన నివాళి



ప్రజాభూమి, హిందూపురం టౌన్

దళితుల అభ్యున్నతి కోసం కృషి చేయడంతో పాటు దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయమని వక్తలు పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 77వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జగ్జీవన్ రామ్ అమర్ రహే అంటూ నినాదాలు చేశారు. అనంతరం దేశాభివృద్ధి కోసం జగ్జీవన్ రామ్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రామ్మూర్తి, రాష్ట్ర ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి శంకరయ్య, పట్టణ బీ–బ్లాక్ కన్వీనర్ శ్రీరాములు, రూరల్ మండల కో కన్వీనర్ కొల్లప్ప, అంబేద్కర్ నగర్ నవీన్, జంగం చందు, రవి, హనుమంతరాయప్ప, అమర్నాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కబ్జాదారుల నుండి స్మశాన వాటికను కాపాడాలి

### -విన్నవించిన ప్రజాసంఘాలు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణంలోని డీబీ కాలనీ సమీపంలో ఉన్న హిందూ స్మశాన వాటిక గురైందని, కబ్జాదారుల నుండి స్మశానవాటికను కాపాడాలని సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కారాలు వేదికలో ప్రజాసంఘాల నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ, ఎస్ డి జి ఎస్ కళాశాల యాజమాన్యం హిందూ స్మశాన వాటికను ఆక్రమించుకొని దురాక్రమణకు పాల్పడిందన్నారు. హిందూ స్మశాన వాటికి సంబంధించి అనేక సంవత్సరాలుగా కబ్జా చేసి దానికి చుట్టూ ప్రహరీ నిర్మయించుకున్నట్లు ఆరోపించారు. హిందువుల స్మశాన వాటికి సంబంధించిన స్థలాన్ని తక్షణం గోడలు పగలగొట్టి ఆ స్థలాన్ని స్మశాన వాటిక కమిటీకి ఇవ్వాలని కోరారు. అన్ని కులాల అనుకూలమైన అనువైన స్మశాన వాటిక స్థలాన్ని కబ్జా నుండి కాపాడాలని తహసిల్దార్ వెంకటేష్ కు వినతిపత్రం సమర్పించారు. అధికారుల వెంటనే స్పందించకపోతే ప్రత్యక్ష పోరాటాలకి సిద్ధమవుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు, మంజునాథ్, లక్ష్మీనారాయణ, గోవిందు తదితరులు పాల్గొన్నారు.


## ప్రత్యేక శ్రద్ధ పెట్టి ఎస్ఐఆర్ ను వేగవంతం చేయాలి..జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్..

### - : అనంతపురం నగరంలోని 135, 137, 203 ఢ 209, 237 పోలింగ్ స్టేషన్ల పరిధిలో ఎస్ఐఆర్ ను తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్..



ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

ప్రత్యేక శ్రద్ధ పెట్టి ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని, గడువులోగా పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం అనంతపురం నగరంలోని ఆదిమూర్తి నగర్ లోని పోలింగ్ కేంద్రం నంబర్ 135, 137 పరిధిలో, ఉమానగర్, నీరుగంటి వీధి లోని పోలింగ్ కేంద్రం నంబర్ 203 ఢ 209 పరిధిలో, అరవేటి నగర్, ఎల్లమ్మ కాలనీ ప్రాంతంలో పోలింగ్ కేంద్రం నంబర్ 237 పరిధిలో ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ను జాయింట్ కలెక్టర్ అనంతపురం



అర్బన్ అసెంబ్లీ నియోజకవర్గ నోడల్ అధికారి తనిఖీ చేశారు. పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి, ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను సమీక్షించారు. ప్రజలతో మాట్లాడి, ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం, ఓటు యొక్క ప్రాముఖ్యత గురించి జాయింట్ కలెక్టర్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని మరియు నిర్దేశిత గడువులోగా లక్ష్యాలను పూర్తి చేసేలా చూడాలని బిఎల్ఓలు, సూపర్‌వైజర్లు, ఏఈఆర్ఓలు మరియు ప్రత్యేక అధికారులను ఆదేశించారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ విషయంలో ఏవైనా లోపాలు, నిర్లక్ష్యం లేదా అశ్రద్ధ కనిపిస్తే తీవ్రంగా పరిగణించబడుతుందని సంబంధిత అధికారులపై తగిన చర్యలు తీసుకుంటామని జెసి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జి.రామకృష్ణారెడ్డి, నగర పాలక సంస్థ కమిషనర్ జశ్వంత్ రావు, ఎస్ఈ, ఏఈఆర్ఓలు, ప్రత్యేక అధికారులు, బిఎల్ఓలు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదుల పట్ల బాధ్యతగా స్పందించాలి..!

**- జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**

ప్రజాభూమి ప్రతినిధి,కడప : ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా అందిన ఫిర్యాదుల పట్ల బాధ్యతాయుతంగా స్పందిస్తూ.. అర్జీదారులకు సంతృప్త స్థాయిలో నాణ్యమైన పరిష్కారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సభా భవన్ సమావేశ హాలు నందు.. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీల స్వీకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డా. శ్రీదర్ చెరుకూరి ముఖ్య అతిథిగా హాజరు కాగా, జేసీ డా. నిధీమీనా, డిఆర్వో మల్లికార్జునుడు ఇతర జిల్లా స్థాయి అధికారులు ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు శ్రీధర్ చెరుకూరి మాట్లాడు



తూ...రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహిస్తోందన్నారు. ఈవేదిక ద్వారా అంతే అర్జీల పరిష్కారంలో అధికారులు అలసత్వం వీడి ప్రత్యేక శ్రద్ధ పెట్టి పనిచేయాలని, అర్జీలకు అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం అందించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రెవెన్యూ క్లినిక్ ల ద్వారా భూ సంబంధిత సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పరిశీలనలో.. పిజిఆర్ఎస్ వ్యవస్థ నిర్వహణలో జిల్లా పనితీరు బాగుందని.. అర్జీల పరిష్కారంలో ఇంకా కొద్దిపాటి ఆలస్యంపై అన్ని శాఖకు అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. పిజిఆర్ఎస్ ద్వారా అందిన ఫిర్యాదుల పట్ల పరిష్కార నివేదిక అందివ్వడంలో.. గ్రీవెన్స్ రిడ్రెసల్ అథారిటీ బాధ్య అధికారులు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. క్షేత్రస్థాయిలో ప్రత్యక్ష పరిశీలన, నేరుగా అర్జీదారులతో మాట్లాడటం జరగాలన్నారు. పొంతనలేని సమాధానాలు అర్జీదారులకు అందివ్వకూడదని, అర్జీదారుడు అందించే ఫిర్యాదుకు.. సరైన, సూటి సమాధానం ఇవ్వాలన్నారు. ఈ విషయంలో తహసీల్దార్లు శాఖాధిపతులు ఎల్లపుడు పైస్థాయి అధికారులు, పిజిఆర్ఎస్ సిబ్బంది, ఫిర్యాదుదారులు సమాచారం అందిపుచ్చుకునేలా అందుబాటులో ఉండాలని, ఎక్కడా కమ్యూనికేషన్ గ్యాప్ లేకుండా చేసుకోవాలన్నారు. కార్యాలయ వ్యవస్థను పదిలం చేయడంలో ప్రధాన భూమిక పోషించాలన్నారు.

# 12న జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఎంపిక పోటీలు

**- గోడపత్రాలను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**

ప్రజాభూమి ప్రతినిధి,కడప: జిల్లా అథ్లెటిక్స్ సంఘం ఆధ్వర్యంలో 2026-27 సంవత్సరానికి సంబంధించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఎంపిక పోటీలను ఈ నెల 12 నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సభాభవన్‌లో పీజీఆర్ఎస్ నిర్వహణా సమయంలో.. జిల్లా అథ్లెటిక్స్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్న పోటీలకు సంబంధించిన గోడ పత్రాలను జిల్లా కలెక్టర్ డం శ్రీధర్ చెరుకూరి.. జేసీ డా. నిధి మీనా, జిల్లా అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అండర్-17, అండర్-23 విభాగాల్లో బాలురు, బాలికలకు జిల్లా స్థాయి ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ఎంపికల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీల్లో జిల్లా తరఫున ప్రాతినిధ్యం వహించే





అవకాశం ఉంటుందన్నారు. ఎంపిక పోటీల్లో 100, 200, 400, 800, 1,500, 5,000 మీటర్ల పరుగులు, లాంగ్ జంప్, హైజంప్, ట్రిపుల్ జంప్, షాట్‌పుట్, జావెలిన్ త్రో తదితర విభాగాల్లో ప్రతిభను పరీక్షించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలను దృష్టిలో ఉంచుకుని ఎంపికైన క్రీడాకారులకు ప్రత్యేక శిక్షణా శిబిరాలు నిర్వహిస్తామని కలెక్టర్ వెల్లడించారు. తొలి శిబిరం జూలై 15 నుంచి 25 వరకు, రెండో శిబిరం జూలై 26 నుంచి ఆగస్టు 10 వరకు, మూడో శిబిరం ఆగస్టు 20 నుంచి 26 వరకు నిర్వహించనున్నట్లు చెప్పారు. రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలు ఆగస్టు 29న జరగనున్నట్లు తెలిపారు. జిల్లాలోని అర్హులైన యువ క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఎంపిక పోటీల్లో పాల్గొని రాష్ట్ర స్థాయికి అర్హత సాధించాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో మల్లికార్జునుడు, జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి షేక్ గౌస్ బాషా, జడ్పి సిఇఓ సుబ్రమణ్యం, ఇంచార్జి డీపీవో వెంకటసుబ్బయ్య, డిఆర్డీఏ పీడి రాజ్యలక్ష్మి, డీఎస్ఓ రఘురాం, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు

# టైర్లు ఊడిపోయిన ప్రైవేట్ స్కూల్ బస్సు

**30 మంది విద్యార్థులకు తప్పిన ప్రమాదం - బస్సుల ఫిట్‌నెస్‌పై తీవ్ర అనుమానాలు**

ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణానికి చెందిన ఓ ప్రైవేటు పాఠశాలకు చెందిన బస్సు సోమవారం ప్రమాదానికి గురైంది. 30 మంది విద్యార్థులకు ఘోర ప్రమాదం తప్పిన సంఘటన పులివెందులలో చోటుచేసుకుంది. ఓ ప్రైవేటు పాఠశాలకు చెందిన బస్సు విద్యార్థులను పాఠశాలకు తీసుకెళుతుండగా మార్కెట్ యార్డ్ సమీపంలోని వైయస్సార్ సర్కిల్ వద్ద ఒక్కసారిగా 2 టైర్ల నట్లు ఊడిపోవడంతో ప్రమాదం చోటు చేసుకుంది. ముందుగా ఒక టైరు ఊడిపోయిన గాని డ్రైవర్ అలానే పాఠశాల బస్సు నడుపుతుండడంతో స్థానికులు హెచ్చరించే




సమయానికి రెండవ టైరు కూడా ఊడిపోయింది. స్థానికల హెచ్చరికలతో బస్సు డ్రైవర్ అప్రమత్తంగా వ్యవహరించి బస్సును రోడ్డు ప్రక్కన నిలిపివేశాడు. అదృష్టవశాత్తు విద్యార్థులకు ఎటువంటి ప్రమాదం సంభవించలేదు దీంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి, బస్సు నిర్వహణలో నిర్లక్ష్యం లేదా ఫిట్‌నెస్ లోపాలు ఉన్నట్లు తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

పాఠశాల బస్సుల ఫిట్‌నెస్‌పై తీవ్ర అనుమానాలు

బస్సుల ఫిట్‌నెస్‌పై తీవ్ర అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పాఠశాలలు ప్రారంభమై నెల కూడా కాకముందే ఇలాంటి ప్రమాదం జరగడం ఆందోళన కలిగిస్తోంది. గతంలో మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ బస్సులను తనిఖీ చేసి ఫిట్నెస్ సర్టిఫికెట్లు అందజేసేవారు. అయితే ప్రభుత్వ ఆదేశాల మేరకు కడప ఆటోమెటిక్ టెస్టింగ్ సెంటర్లో బస్సుల పరీక్షలు పరీక్షించి ఫిట్నెస్ సర్టిఫికెట్లు అందజేస్తున్నారు. బస్సులను నిజంగా క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారా? ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు నిబంధనల ప్రకారమే జారీ చేస్తున్నారా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఉన్నతాధికారులు తక్షణమే చర్యలు తీసుకుని ఇలాంటి సంఘటనలు పునరావత్వం కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## కోలా ప్రసాద్ కుమారుడు స్టాన్లీ జన్మదిన సందర్భంగా అన్నదానం

**-మన పిల్లల జన్మదినాలు - దివ్యాంగులకు పర్వదినాలు**

**- దళిత ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షులు డా.కోలాప్రసాద్**

ప్రజాభూమి, పులివెందుల

సమాజంలో ఉన్నతస్థానంలో ఉన్నవారు తమ పిల్లల జన్మదినాలు, సంస్మరణ దినాలు నిరుపేదలు, అనాథలు, దివ్యాంగుల మధ్య జరుపుకోవాలని, వారికి అండగా నిలవాలని దళిత్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు డా. కోలా ప్రసాద్ పిలుపునిచ్చారు. కేపీ ఫౌండేషన్ అధ్యక్షులు కోలా ప్రసాద్ కుమారుడు స్టాన్లీ దయాకర్ 13వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం దివ్యాంగులకు మాంసాహార అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ముద్దనూరు రోడ్డులోని వికలాంగుల కమ్యూనిటీ భవనంలోని కేపీ ఫౌండేషన్ దివ్యాంగుల టైలరింగ్ శిక్షణ కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కోలా కుటుంబ సభ్యులు స్టాన్లీ జన్మదిన కేక్ కట్ చేసి దివ్యాంగులకు అందించారు. అనంతరం కోలా ప్రసాద్ 30 మంది దివ్యాంగుల కుటుంబాలకు బిర్యానీ రూపంలో మాంసాహార పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డా. కోలా ప్రసాద్ మాట్లాడుతూ జన్మదినాలు, వర్ధంతుల సందర్భంగా పెట్టే ఖర్చులో కొంతభాగం అభాగ్యులకు కేటాయించాలని సూచించారు. అన్నదానం, వస్త్రదానం, నిత్యావసరాల దానం వంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం ద్వారా భగవంతుడు కుటుంబాలకు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు ప్రసాదిస్తారని అన్నారు. "మన పిల్లల జన్మదినాలు దివ్యాంగులకు పర్వదినాలు కావాలి" అని పిలుపునిచ్చారు. దివ్యాంగులు స్టాన్లీకి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ మంచి విద్యాబుద్ధులతో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కోలా ప్రసాద్ దంపతులు, వికలాంగుల నెట్‌వర్క్ అధ్యక్షులు డా. ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, కార్యవర్గ సభ్యులు శివాజీ రాజారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## ఎస్ఐఆర్ ప్రక్రియ వేగవంతం చేయాలి

**ఆర్డీవో చిన్నయ్యకు వినతి పత్రం అందజేసిన వైకాపా నాయకులు**

ప్రజాభూమి,పులివెందుల




పులివెందుల మండలంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియను వేగవంతం చేయాలని కోరుతూ ఆర్డీవో చిన్నయ్యకు వైకాపా నాయకులు మాజీ చైర్మన్ చిన్నప్ప, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, రాష్ట్ర బూత్ కమిటీ సంయుక్త కార్యదర్శి దేరంగుల చంద్రమౌళి, పులివెందుల నియోజకవర్గ ఐటీ వింగ్ అధ్యక్షుడు శివ, తొండూరు మండల నాయకుడు రమేష్ లు సోమవారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ, పులివెందుల నియోజకవర్గంలో ఇప్పటివరకు ఎస్ఐఆర్ ప్రక్రియ కేవలం 46 శాతం మాత్రమే పూర్తైందని, గడువు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రక్రియను వేగవంతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. కొంతమంది బీఎల్‌వోల పనితీరు సంతృప్తికరంగా లేదని, వారికి అదనంగా మరొక సచివాలయ సిబ్బందిని కేటాయించి ప్రతి ఓటరు ఎన్యూమరేషన్ ఫారాన్ని గడువులోపు డిజిటలైజేషన్ చేయాలని కోరారు. ముఖ్యంగా తొండూరు మండలంలో ఎస్ఐఆర్ ప్రక్రియ చాలా నెమ్మదిగా సాగుతోందని, దీనిపై ప్రత్యేక దృష్టి సారించి సంబంధిత అధికారులతో సమన్వయం చేసి సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఓటర్లకు రసీదుగా ఇవ్వాల్సిన ఎన్యూమరేషన్ ఫారాలపై బీఎల్‌వోలు సంతకం చేసి అందజేయడం లేదని వారుఆర్డీవో దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆర్డీవో చిన్నయ్య మాట్లాడుతూ మీరు ప్రస్తావించిన ప్రతి సమస్యను పరిశీలించి, తగిన చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

# కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన మహానేత బాబు జగ్జీవన్ రామ్

**బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన వైయస్ మనోహర్ రెడ్డి**

ప్రజాభూమి,పులివెందుల

బాబు జగ్జీవన్ రావు వర్ధంతిని పురస్కరించుకొని సోమవారం పాత ఎమ్మెల్యే కార్యాలయంలో ఏర్పాటు చేసిన వేడుకలకు మున్సిపల్ వైకాపా ఇన్చార్జి వైయస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ వరప్రసాద్, మాజీ చైర్మన్ చిన్నప్ప, మాజీ చైర్మన్ రసూల్, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్య క్షుడు పార్నపల్లె కిషోర్, మాజీ కౌన్సిలర్ కోడి రమణ వైకాపా నాయకులు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూభారతదేశంలో సామాజిక న్యాయం, సమానత్వం, ప్రజాస్వామ్య విలువలు అణగారిన వర్గాల హక్కుల కోసం జీవితాంతం అంకితభావంతో సేవలందించిన మహోన్నత నాయకుడు బాబు జగ్జీవన్ రావ్ అన్నారు. ఆయనస్వాతంత్ర్య సమరయోధుడు గా, మాజీ



ఉప ప్రధానమంత్రి గా పని చేశాడు అన్నారు భారత రత్న బాబు జగ్జీవన్ రామ్ కుల వివక్షకు వ్యతిరేకంగా, సామాజిక అసమానతల నిర్మూలన కోసం, విద్య, ఉపాధి, సమాన అవకాశాలు రాజ్యాంగ హక్కుల పరిరక్షణ కోసం విశేషంగా కృషి చేశారన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి పౌరుడికి సమాన గౌరవం, న్యాయం అవకాశాలు లభించాలనే ఆయన ఆశయం భారత సమాజానికి శాశ్వత మార్గదర్శకంగా నిలిచింది అన్నారు. సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఆయన నిజాయితీ, నిబద్ధత, దూరదృష్టితో దేశ అభివృద్ధికి చేసిన సేవలు చిరస్మరణీయమైనవి వారు కొనియాడారు. సామాజికంగా వెనుకబడిన వర్గాలకు ఆత్మవిశ్వాసాన్ని నింపి, వారి సాధికారత కోసం నిరంతరం పోరాడిన మహానేతగా ఆయన చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారు అన్నారు. నేటి సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం, రాజ్యాంగ పరిరక్షణ , మానవ గౌరవాన్ని కాపాడే ప్రతి ప్రయత్నంలో బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలు మనకు స్ఫూర్తిగా నిలుస్తాయి అన్నారు. ఆయన చూపిన మార్గంలో నడవడం ద్వారానే ఆయనకు నిజమైన నివాళి అర్పించినవారమవుతాము అన్నారు. నేటి యువతబాబు జగ్జీవన్ రామ్ ఆశయాలతో ముందుకు వెళ్లాలన్నారు. ఆయన స్ఫూర్తి తరతరాలకు మార్గదర్శకంగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంబక పల్లె నారాయణ స్వామి, మాజీ వైస్ చైర్మన్ హాఫీజ్, దేరంగుల చంద్రమౌళి, దాసరి చంద్రమౌళి, కోళ్ల భాస్కర్, కొంగనపల్లె మురళి, కొంగనపల్లె రవి, కొంగనపల్లె విజయ్ కుమార్, ఎస్టి నాయకులు అంజనప్ప, రాయుడు, ఖాదర్ భాషా, శ్రీరాములు, తదితర వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## త్రాగునీటి కోసం ఖాళీ బిందెలతో మహిళల నిరసన



ప్రజాభూమి, సిద్ధవటం: మండలంలోని వంతాటిపల్లి గ్రామ ఎస్సీ కాలనీలో గత పది రోజులుగా త్రాగునీటి సరఫరా నిలిచిపోవడంతో మహిళలు సోమవారం ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేశారు. త్రాగునీరు అందక పంట పొలాల్లోకి వెళ్లి నీరు తెచ్చుకోవాల్సిన దుస్థితి నెలకొందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి త్రాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని మహిళలు కోరారు. ఈ విషయమై మండల విస్తరణ అధికారి మెహతాబ్ యాస్మిన్‌ను వివరణ కోరగా, వంతాటిపల్లి ఎస్సీ కాలనీలో త్రాగునీటి సరఫరా చేసే మోటారు మరమ్మతులో ఉందని తెలిపారు. మరో రెండు రోజుల్లో మరమ్మతులు పూర్తి చేసి త్రాగునీటి సరఫరాను పునరుద్ధరిస్తామని ఆమె వెల్లడించారు.

## నిత్య పూజయ్య కోనలో భక్తులకు ఉచిత శీతల పానీయాల పంపిణీ

ప్రజాభూమి, సిద్ధవటం:



లంకమల అభయారణ్యంలో వెలసిన శ్రీ నిత్య పూజయ్య కోన పంచలింగాల ఆలయం వద్ద భక్తులకు సోమవారం ఉచితంగా శీతల పానీయాలు పంపిణీ చేశారు. మండలంలోని పెద్దపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని మిట్టపల్లి గ్రామానికి చెందిన నగిరి సందీప్ నాయుడు (9) జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయన కుటుంబ సభ్యులు ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నిత్య పూజ్యేశ్వర కోనకు వచ్చే భక్తుల కోసం దాతలు ముందుకు వచ్చి అల్పాహారం, శీతల పానీయాలు వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ముఖ్యంగా కాలినడకన ఆలయానికి చేరుకునే వృద్ధులు, వయోవృద్ధులకు ఇలాంటి సేవలు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మిట్టపల్లి గ్రామస్థులు పాల్గొన్నారు.

## లంకమల అటవీ ప్రాంతంలో రెండు చెక్‌డ్యాంల నిర్మాణం



ప్రజాభూమి, సిద్ధవటం: సిద్ధవటం ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని లంకమల అటవీ ప్రాంతంలో జలధార--జలహారతి పథకం కింద రెండు చెక్‌డ్యాంల నిర్మాణ పనులు చేపట్టారు. పంచలింగాల గుడి సమీపంలోని చిల్లవాగు, వనేశ్వరం వంక వద్ద 100 రోజుల ఉపాధి హామీ పథకం ద్వారా ఈ పనులు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ఫారెస్ట్ రేంజర్ కళావతి మాట్లాడుతూ, సుమారు రూ.9 లక్షల వ్యయంతో చెక్‌డ్యాంల నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. పనులు పూర్తయిన అనంతరం వర్షపు నీరు నిల్వ ఉండటంతో భూగర్భ జలాల మట్టం పెరగడమే కాకుండా అటవీ ప్రాంతంలోని వన్యప్రాణులకు ఏడాది పొడవునా నీటి లభ్యత మెరుగుపడుతుందని ఆమె పేర్కొన్నారు.

## ప్రజాస్వామ్య స్ఫూర్తికి నిలువెత్తు నిదర్శనం శ్యామా ప్రసాద్ ముఖర్జీ

**- బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్**

ప్రజాభూమి, వేంపల్లె




ప్రజాస్వామ్య స్ఫూర్తికి నిలువెత్తు నిదర్శనం డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ అని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ అన్నారు. జనసంఘ్ వ్యవస్థాపకుడు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా స్థానిక పట్టణంలో బీజేపీ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా హరిప్రసాద్ మాట్లాడుతూ, ఆర్టికల్ 370కు వ్యతిరేకంగా తన కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేసి దేశ సమైక్యత కోసం పోరాడిన మహనీయుడు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ అని అన్నారు. ఏక్ దేశ్ మే దో నిషాన్, దో విధాన్, దో ప్రధాన్ నహీ చలేగా అనే నినాదంతో అఖండ భారతం కోసం ఉద్యమించారని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో ఆర్టికల్ 370 రద్దుతో ముఖర్జీ ఆశయాలు సాకారమయ్యాయని పేర్కొన్నారు. దేశ సమైక్యత కోసం ఆయన చేసిన త్యాగం చిరస్మరణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు లక్ష్మిరెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామచంద్రా రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పుష్పలత నాయక్, ఎస్సీ మోర్చా నాయకులు ముద్ది శివకృష్ణ, జగదీష్, సాయినాథ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ వేగవంతానికి మండలంలో స్పెషల్ క్యాంపెయిన్

ప్రజాభూమి, సిద్ధవటం: సిద్ధవటం మండలంలో ఎస్ఐఆర్ డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం



చేసేందుకు మండల స్థాయి అధికారులు, ఫీల్డ్ స్థాయి సిబ్బందితో కలిసి ప్రత్యేక క్యాంపెయిన్ నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ విజయ్ కుమార్ తెలిపారు. సోమవారం స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, రాజంపేట సబ్ కలెక్టర్ పర్యవేక్షణలో ప్రతి పోలింగ్ కేంద్రానికి బీఎల్ఓ, అదనపు బీఎల్ఓ, అంగన్‌వాడీ టీచర్, ఎస్‌హెచ్‌జీ వీఓఏ, ఫీల్డ్ అసిస్టెంట్‌తో కూడిన ఐదుగురు సభ్యుల బృందాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సోమవారం నాటికి 80 శాతం డిజిటలైజేషన్ పూర్తి చేయడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని చెప్పారు. మండలంలోని 40 పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక క్యాంపెయిన్ జూలై 15 వరకు కొనసాగుతుందని, ఎన్యుమరేషన్ ఫారాలు అందని ఓటర్లు తమ పోలింగ్ కేంద్రాల పరిధిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కేంద్రాల్లో వాటిని పొందవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఫణిరాజకుమారి, డిప్యూటీ ఎంపీడీఓ మెహెతాబ్ యాస్మిన్, ఉపాధి హామీ ఏపీఓ నరసింహులు, ఆర్ఐ ప్రసాద్, వెలుగు ఏపీఎం, బీఎల్‌ఓలు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## గాజులమండ్యం పోలీసుల దాడి: పశ్చిమ బెంగాల్ వ్యక్తి అరెస్ట్, 1.525 కిలోల గంజాయి స్వాధీనం

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట



రేణిగుంట మండలంలో గంజాయి విక్రయిస్తున్న పశ్చిమ బెంగాల్‌కు చెందిన వ్యక్తిని గాజులమండ్యం పోలీసులు అరెస్ట్ చేశారని రేణిగుంట రూరల్ సి.ఐ ఎం. మంజునాథ రెడ్డి తెలిపారు. తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఆదేశాల మేరకు ఈ దాడి జరిగింది. వినాయకపురం డంపింగ్ యార్డు వద్ద పోలీసులు వాహన తనిఖీలు చేస్తుండగా, రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్‌పై వస్తూ పారిపోవడానికి ప్రయత్నించిన ఇంద్రజిత్ రామ్ (42) అనే వ్యక్తిని సిబ్బంది అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు పశ్చిమ బెంగాల్‌లోని నార్త్ 24 పరగణాస్ జిల్లాకు చెందినవాడని, ప్రస్తుతం రేణిగుంట వినాయక నగర్‌లో నివసిస్తున్నాడని విచారణలో తేలింది.అతని వద్ద నుండి 1.525 కిలోల గంజాయి, బైక్‌ను స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సి.ఐ తెలిపారు. ఈ కేసుతో సంబంధం ఉన్న మరికొంతమందిని త్వరలోనే అరెస్ట్ చేస్తామన్నారు. కేసును ఛేదించిన సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు.

## డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి పక్షోత్సవాల

ప్రజాభూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్



శ్రీకాళహస్తి పట్టణంలోని 107, 109, 110 పోలింగ్ బూత్‌లలో డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి పక్షోత్సవాల జయంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారత మాత సుపుత్రుడు, మహోన్నత జాతీయవాది డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి, పుష్పాంజలి ఘటిస్తూ ఘన నివాళులర్పించారు. అనంతరం ఆయన దేశానికి చేసిన విశిష్ట సేవలను స్మరించుకొని, ప్రజలకు



స్వీట్లు, చాక్లెట్లు పంపిణీ చేసి జయంతి వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి పక్షోత్సవాల తిరుపతి జిల్లా కన్వీనర్, బీజేపీ అనంతపురం జిల్లా ఇంచార్జ్ డా. చంద్రప్ప ఆధ్వర్యంలో, బీజేపీ సీనియర్ నాయకురాలు కండ్రిగ ఉమా, జిల్లామహిళా మోర్చ ఉపాధ్యక్షురాలు ఉమా సింగ్ పోలింగ్ బూత్ అధ్యక్షులు, ప్రియాంక,అరుణ,లత, వార్డు సభ్యులు జ్ఞాన శేఖర్, పరంజ్యోతి, రవళి పార్టీ నాయకులు రవి,చంద్రశేఖర్,పవన్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిష్పక్షపాతంగా ఎస్ ఐ ఆర్ నిర్వహించాలి

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు



నెల్లూరు జిల్లా గూడూరు ఆర్డీవో గారికి సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా. బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి నాసిన భాస్కర్ గౌడ్ ఆధ్వర్యంలో ఆర్డీవో కి ఎస్ ఐ ఆర్ సమస్యపై వినతీ పత్రం సమర్పించడం జరిగింది ఆర్డీవో కి ఇచ్చిన అర్జీలోని వివరాలు ఎస్ ఐ ఆర్. నివేదికలో గూడూరు నియోజకవర్గంలో అతి స్వల్పంగా డిజిట్లేషన్ శాంతం 44'33. మాత్రమే నమోదు అయినట్టుగా జిల్లా అధికారి ప్రకటించారని దానిపై ప్రత్యేక శ్రద్ధ వహించి నిజమైన ఓటరుకు ఉన్న ఓటర్లు అందరికీ ఓటు పొందే విధంగా తమ వంతు ప్రత్యేక దృష్టి సారించాలని గూడూరు నియోజకవర్గంలో ఎస్సీ నియోజకవర్గ ఉన్నందున నియోజకవర్గంలో నిరక్షరాస్యులు కార్మిక వర్గాలు వలస కార్మికులు అధికంగా ఉన్నారు . బి ఎల్ వో లు ద్వారా పంపిణీ చేసిన ఫారాలు99-91. పంపిణీ చేసినట్టుగా నివేదికలు ప్రకటించినారు. ఇంకను 38990కీ డిజిట్లేషన్ చేసుకోవలసి ఉన్నది సమయం కేవలం ఎనిమిది రోజులు మాత్రమే ఉన్నదని గడువు పెంచేందుకు రాష్ట్ర ఎన్నికల అధికారుల ద్వారాపై అధికారుల ద్వారా ఓట్లు నమోదుకు తమరు సహకరించాలని బీఎస్పీ పార్టీ తరఫున ఆర్డీవో అరుణకుమారికి మనవి చేయడం జరిగింది కావున బిఎల్ఓ లు సంబదిత ఓటర్ల ఇంటి వద్దకు వెళ్లి వారి ద్వారా తిరిగి ఫారాలు సేకరించె విధంగా తమరు ఆదేశాలు ఇవ్వాలని లేనియెడల భారీగా ఓటర్ల సంఖ్య తగ్గుతుందని బి ఎల్ వో లు ఓటర్ లో ఇంటికి వచ్చినప్పుడు వారు అందుబాటులో లేకపోతే తిరిగి వెళ్ళిపోతున్నారు అందువలన నిజమైన ఓటర్లకు గడువు పెంచి సహకరించమనీ నిజమైన ఓటర్ లకు తమ ఓటును కల్పించవలసినదీ. ఆర్డీవోని కోరటం జరిగింది. అర్జీ ఇచ్చిన వారిలో నాశీన భాస్కర్ గౌడ్ ఎల్వి సుబ్బయ్య జి వెంకటేశ్వరరాజు బీసీ నాయకులు చంద్రశేఖర్ యాదవ్ మంద రవి తదితరులు పాల్గొన్నారు.

## జోనోసిస్ వ్యాధిపై అవగాహన

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,



జొనోసిస్ డే సందర్భంగా శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా గూడూరు పట్టణంలో ప్రాంతీయ పశువైద్యశాలలోపాడిరైతులకు, పెంపుడు కుక్కల యజమానులకు జంతువుల నుండి పశువులకు మరియు మనుషుల నుండి జంతువులకు సంక్రమించు వ్యాధులు జొనోటిక్ వ్యాధులు సుమారు 280 వరకు జొనోటిక్ వ్యాధులు ఉన్నట్లు గుర్తించడమైనది. లూయిస్ పాశ్చర్ అను శాస్త్రవేత్త మొదటి సరిగా 1885 జులై 6 వ తేదీ నాడు పిచ్చి కుక్క కాటుకి గురైన బాలునికి వ్యాధి నిరోధక టీకా మందు విజయ



వంతంగా ఇచ్చినందుకు ఈ రోజున జొనోసిస్ దినోత్సవం జరుపుకొంటున్నాము.

జొనోటిక్ వ్యాధులు

వైరస్ వలన వచ్చేవి : రేబిస్ మెదుడు వాపు వ్యాధి, హెపిటైటిస్, అమ్మవారు, డెంగ్యూ ఫీవర్ బర్డ్ ఫ్లూ.

బ్యాక్టీరియా వలన వచ్చేవి : అంతరాక్స్, బ్రుసెల్లోసిస్, సల్మొనెల్లోసిస్, లిస్టిరియోసిసాస్, టి.బి. పారసైట్ వలన వచ్చేవి : అమీబియాసిస్, టెనియాసిస్. గురించి అవగాహణ కల్పించారులి అనంతరం 45 కుక్కలకు రేబిస్ వ్యాధి రాకుండా, ఉచితంగా టీకాలు ను వేశారు ఈ సందర్భంగా డాక్టర్ సురేష్ సహాయ సంచాలకులు ప్రాంతీయ పశు వైద్యశాల-గూడూరు వారు మాట్లాడుతూ మూగ జీవులపట్లా ప్రతి ఒక్కరూ ప్రేమ కలిగి ఉండాలని , పెంపుడు జంతువులు పెంచుకుంటున్న యజమానులు ,జంతువులు పట్ల పరిశుభ్రత పాటించాలని, ఎప్పటికప్పుడు జంతువులు ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని ,వైద్యులు సూచించిన సూచనల మేరకు టీకాలు వేయించాలని తెలిపారు . పెంపుడు జంతువులకి ఇచ్చే ఆహారంలో తప్పకుండా సూచనల పాటించాలని తెలియజేశారు. మూగ జీవలు పట్ల నిర్లక్ష్య ధోరణితో ఉండకూడదని తెలపారు.

# ఏనుగుల దాడి బాధితులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని అనడానికి ఇదే నిదర్శనం

- పాకాలలో పంట నష్టపరిహారం చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పులివర్తి నాని
- 44 మంది రైతులకు 6,79,730 రూపాయలు మంజూరు.
- శాశ్వత చర్యల కోసం అటవీశాఖ అధికారులను ఆదేశించిన చంద్రగిరి ఎమ్మెల్యే

ప్రజా భూమి ప్రతినిధి,పాకాల:

చంద్రగిరి నియోజకవర్గంలోని పాకాల మండలం పరిధిలో ఏనుగుల దాడి కారణంగా పంటలు నష్టపోయి... ఆవేదనలో ఉన్న రైతుల కుటుంబాలకు కూటమి ప్రభుత్వం కొండంత అండగా నిలిచిందన్నారు. మండల పరిధిలోని వల్లివేడు, కావలివారిపల్లి, రాయవారిపల్లి, పదిబట్లబైలు, గుండ్లగుట్లపల్లి, పుల్లవాండ్లపల్లి తదితర గ్రామాల్లో ఏనుగుల దాడి వల్ల తీవ్రంగా నష్టపోయిన 44 మంది రైతులకు రూ. 6,79,730 (ఆరు లక్షల డెబ్బై తొమ్మిది వేల ఏడు వందల ముప్పై రూపాయలు) మంజూరైన పంట నష్టపరిహారం చెక్కులను చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని , అటవీ శాఖ అధికారులతో కలిసి పంపిణీ చేశారు.లి ముందుగా చెక్కుల పంపిణీ నిమిత్తం పాకాల మండల ప్రజా పరిషత్ కార్యాలయానికి చేరుకున్న ఎమ్మెల్యే పులివర్తి నాని కి మండల అధికారులు, కూటమి నాయకులు ఘనస్వాగతం





పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ఏనుగుల దాడి వల్ల రైతులు పడుతున్న ఇబ్బందులను తాము క్షేత్రస్థాయిలో పరిశీలించి, ఈ విషయాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. దీనిపై ప్రభుత్వం వెంటనే స్పందించి బాధితులకు అండగా నిలిచిందని తెలిపారు. తక్షణమే స్పందించిన డిప్యూటీ సీఎం, అధికారుల నుంచి అంచనా నివేదికలు తెప్పించుకుని యుద్ధప్రాతిపదికన ఈ నిధులను మంజూరు చేశారని వివరించారు.

గత పాలకుల నిర్లక్ష్యంపై ధ్వజం

– అధికారులకు ఆదేశాలు:

గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వ హయాంలో ఏనుగుల దాడితో రైతులు సర్వస్వం కోల్పోతున్నా నాటి పాలకులు కనీసం పట్టించుకోలేదని ఎమ్మెల్యే మండిపడ్డారు. రైతులు తమ కష్టాలను, నష్టపోయిన పంటల వివరాలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా.. ఏనుగుల దాడి వల్ల నష్టపోయిన ప్రతి రైతుకూ కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని, భవిష్యత్తులో ఇలాంటి నష్టాలు జరగకుండా అటవీ శాఖ అధికారులతో మాట్లాడి శాశ్వత చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో ఎక్కడ ఏనుగుల సంచారం ఉన్నా అటవీ శాఖ అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ, రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా తగిన రక్షణ చర్యలు చేపట్టాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వం అందించిన భరోసాతో కృతజ్ఞతలు తెలిపిన రైతులు... తమకు సకాలంలో పంట నష్టపరిహారం అందేలా ప్రత్యేక చొరవ చూపినందుకు రైతులు ఎమ్మెల్యే కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే కష్టకాలంలో తమను ఆదుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కి, ఎమ్మెల్యే నానికి రైతులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ పంపిణీ కార్యక్రమంలో పాకాల మండల తహశీల్దార్, ఎంపీడీఓ, అటవీ శాఖ అధికారులు, స్థానిక ఎంపీటీసీలు, సర్పంచులు, కూటమి ముఖ్య నేతలు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో లబ్ధిదారులైన బాధితుల రైతులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో మానవ మలమూత్ర వ్యర్థాల అక్రమ డంపింగ్‌ను అరికట్టి, ప్రతి జిల్లాలో శుద్ధి కేంద్రాలు ఏర్పాటు చేయాలి - దాసరి కార్పొరేషన్ డైరెక్టర్ ప్రేమ్ కుమార్ కొండేటి

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి రూరల్

భారతీయ జనతా పార్టీ చేపట్టిన "జనతా వారధి" కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రజలను కలిసి వారి సమస్యలను తెలుసుకుంటున్న సందర్భంగా, సెప్టిక్ ట్యాంకుల నుంచి సేకరిస్తున్న మానవ మలమూత్ర వ్యర్థాల నిర్వహణలో తీవ్ర నిర్లక్ష్యం చోటుచేసుకుంటోందని దాసరి కార్పొరేషన్ డైరెక్టర్ ప్రేమ్ కుమార్ కొండేటి ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతిరోజూ రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేటు, మున్సిపల్ సక్షన్ వాహనాల ద్వారా వేలాది లీటర్ల మానవ మలమూత్ర వ్యర్థాలు సేకరించబడుతున్నప్పటికీ, వాటిని శాస్త్రీయంగా శుద్ధి చేసే కేంద్రాల కొరత కారణంగా నదులు, చెరువులు, కాలువలు, సముద్ర తీరాలు, జనావాసాలకు సమీపంలోని ఖాళీ ప్రదేశాల్లో అక్రమంగా పారబోస్తున్న ఘటనలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ పరిస్థితి ప్రజారోగ్యానికి, భూగర్భ



జలాలకు, పర్యావరణానికి తీవ్రమైన ముప్పుగా మారిందన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న మలమూత్ర వ్యర్థాల శుద్ధి కేంద్రాలు, మురుగునీటి శుద్ధి కేంద్రాల సామర్థ్యం వాస్తవ అవసరాలకు ఏమాత్రం సరిపోవడం లేదని తెలిపారు. ఫలితంగా ప్రమాదకర వ్యర్థాలు శుద్ధి కాకుండానే బహిరంగ ప్రదేశాల్లో పడేయబడుతున్నాయని, దీనివల్ల అంటువ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న "నమస్తే" పథకం, "స్వచ్ఛ భారత్ మిషన్" లక్ష్యాలకు అనుగుణంగా మానవ మలమూత్ర వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణ జరగాల్సి ఉన్నప్పటికీ, క్షేత్రస్థాయిలో సంబంధిత అధికారులు మార్గదర్శకాలను సమర్థంగా అమలు చేయడం లేదని విమర్శించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఈ క్రింది చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. – జిల్లాల వారీగా ఉన్న మలమూత్ర వ్యర్థాల శుద్ధి కేంద్రాలు, మురుగునీటి శుద్ధి కేంద్రాల సామర్థ్యంపై సమగ్ర సమీక్ష నిర్వహించాలి.– మానవ మలమూత్ర వ్యర్థాలను తరలించే అన్ని సక్షన్ వాహనాలకు ప్రత్యక్ష జీపీఎస్ పర్యవేక్షణ వ్యవస్థను తప్పనిసరి చేయాలి. – కాలుష్య నియంత్రణ మండలి, మున్సిపల్ పరిపాలన శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖల సమన్వయంతో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేయాలి. – ప్రతి మున్సిపాలిటీ, ప్రతి మండల స్థాయిలో మలమూత్ర వ్యర్థాల శుద్ధి కేంద్రాలను ఏర్పాటు చేయాలి. – బయోగ్యాస్ ఉత్పత్తి, వనరుల పునర్వినియోగానికి ప్రత్యేక విధానాన్ని అమలు చేయాలి. – ప్రతిరోజూ ఎంత వ్యర్థం సేకరించబడింది, ఎంత శుద్ధి చేయబడింది అనే వివరాలను ప్రజలకు అందుబాటులో ఉండే డిజిటల్ డ్యాష్‌బోర్డ్‌లో పొందుపరచాలి. రాష్ట్ర ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా ఈ అంశాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని ప్రభుత్వం, సంబంధిత అధికారులు తక్షణమే సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని దాసరి కార్పొరేషన్ డైరెక్టర్ ప్రేమ్ కుమార్ కొండేటి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని రాష్ట్రంలో పారిశుధ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయాల్సిన అవసరాన్ని వివరించారు.

# వయస్సు మళ్లినా శ్రీవారిపై అచంచలమైన భక్తి

### 116 ఏళ్ల వయస్సులో కాలినడకన తిరుమలకు చేరుకున్న వృద్ధ భక్తురాలు - ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేసిన టీటీడీ

ప్రజా భూమి ప్రతినిధి తిరుమల

శ్రీవేంకటేశ్వర స్వామివారిపై అచంచలమైన భక్తితో 116 ఏళ్ల వయస్సులో కాలినడకన తిరుమలకు చేరుకున్న తమిళనాడుకు చెందిన వృద్ధ భక్తురాలు నవనీతమ్మకు టీటీడీ సోమవారం ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేసింది. ఇటీవల కాలినడకన తిరుమలకు వెళ్తున్న నవనీతమ్మ వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో ఆమె భక్తికి పలువురు ప్రశంసలు వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తమ సోషియల్ మీడియా ఖాతాల్లో భక్తికి వయస్సు



అడ్డురాలేదని, శ్రీవారిపై భక్తులకు ఉన్న విశ్వాసానికి ఈ వృద్ధురాలే నిదర్శనమని పోస్ట్ చేశారు. ఈ క్రమంలో వృద్ధురాలు, ఆమె కుటుంబ సభ్యుల వివరాలు తెలియజేయాలని టీటీడీ చైర్మన్ ఆదివారం ఎక్స్ వేదికగా విజ్ఞప్తి చేశారు. చైర్మన్ సూచనల మేరకు టీటీడీ విజిలెన్స్ అధికారులు వెంటనే చర్యలు చేపట్టి, తమిళనాడు చెన్నైకు చెందిన నవనీతమ్మను గుర్తించి వారిని సంప్రదించారు. చైర్మన్ ఆదేశాల మేరకు సోమవారం ఉదయం నవనీతమ్మతో పాటు ఆమె కుటుంబ సభ్యులకు వీఐపీ బ్రేక్ దర్శనం ఏర్పాటు చేశారు. టీటీడీ సిబ్బంది స్వయంగా ఆమెను బయోమెట్రిక్ కేంద్రం నుంచి దర్శనం వరకు వెంట ఉండి అన్ని ఏర్పాట్లు చేశారు. అనంతరం రంగనాయకుల మండపంలో టీటీడీ ఈఓ ముద్దాడ రవిచంద్ర వృద్ధ భక్తురాలికి వేదపండితులతో వేదాశీర్వచనం చేయించి, పట్టువస్త్రం కప్పి, శ్రీవారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా నవనీతమ్మ మనవడు శ్రీ దిక్పతి మాట్లాడుతూ శ్రీవారి రూపంలో టీటీడీ అధికారులు తమ అమ్మమ్మతో పాటు కుటుంబ సభ్యులకు ఎంతో గొప్ప దర్శన భాగ్యాన్ని కల్పించారని ఆనందం వ్యక్తం చేశారు. ఇందుకు టీటీడీ సిబ్బందికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

# 17 నుండి 19 వరకు శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి సాలకట్ల సాక్షాత్కార వైభవోత్సవాలు..!

### -జూలై 16న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం - జూలై 20న పార్వేట ఉత్సవం

ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:

శ్రీనివాసమంగాపురంలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో సాలకట్ల సాక్షాత్కార వైభవోత్సవాలు ఈ నెల జూలై 17 నుండి 19వ తేదీ వరకు అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో మూడు రోజుల పాటు విశేష పూజలు, స్నపన తిరుమంజనం, ఊంజల్ సేవలు, వాహనసేవలు భక్తిశ్రద్ధలతో జరగనున్నాయి. వీటిలో భాగంగా ప్రతిరోజూ ఉదయం 10 నుండి 11 గంటల వరకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఉత్సవమూర్తులకు శాస్త్రోక్తంగా స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. సాయంత్రం 5 నుండి 6 గంటల వరకు స్వామివారికి ఊంజల్ సేవ వైభవంగా జరుగుతుంది. మహోత్సవాల్లో భాగంగా జూలై 17న పెద్దశేష వాహనం, జూలై 18న హనుమంత వాహనం, జూలై 19న గరుడ వాహనంపై




స్వామివారు రాత్రి 7 నుండి 8 గంటల వరకు ఆలయ నాలుగు మాడవీధుల్లో విహరించి భక్తులను అనుగ్రహించనున్నారు. ఉత్సవాలకు ముందుగా జూలై 16న ఉదయం 6.30 నుండి 11.30 గంటల వరకు ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహిస్తారు. ఆలయ ప్రాంగణం, గర్భాలయం, పూజా సామగ్రిని పవిత్ర జలాలతో శుద్ధి చేసి, సుగంధ ద్రవ్యాలతో కలిపిన పవిత్ర తీర్థాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేస్తారు. అనంతరం మధ్యాహ్నం 12.30 గంటల నుండి భక్తులకు దర్శనం కల్పిస్తారు.సాక్షాత్కార వైభవోత్సవాల ముగింపు సందర్భంగా జూలై 20న శ్రీవారిమెట్టు సమీపంలోని మండపంలో ఉదయం 7 గంటలకు పార్వేట ఉత్సవం మరియు ప్రత్యేక ఆస్థానం ఘనంగా నిర్వహించనున్నారు. ఉత్సవాల దృష్ట్యా జూలై 16న తిరుప్పావడ సేవ, అలాగే జూలై 16 నుండి 20వ తేదీ వరకు ఆర్జిత కల్యాణోత్సవం సేవలను టీటీడీ రద్దు చేసింది.మహోత్సవాల సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్టు, ఎస్వీ సంగీత, నృత్య కళాశాల ఆధ్వర్యంలో ప్రతిరోజూ ఆధ్యాత్మిక భక్తి సంగీత కార్యక్రమాలు నిర్వహించనున్నారు. శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయానికి 14వ శతాబ్దం నుంచే విశిష్ట చారిత్రక ప్రాశస్త్యం ఉంది. విజయ నగర రాజుల కాలం నుండి వేదపారాయణం, పూజా కైంకర్యాలు వైభవంగా కొనసాగుతున్నాయి. అనంతరం శ్రీ తాళ్లపాక చిన తిరుమలాచార్యులు ఆలయాన్ని పునరుద్ధరించి పూజలను పునఃప్రా రంభించారు. 1940లో స్వామివారి దివ్య ఆదేశంతో ఆలయ పునరుద్ధరణ జరగగా, ఆషాఢ శుద్ధ షష్ఠి రోజున తొలి పూజ నిర్వహించబడింది. అప్పటి నుండి ఆ దివ్య ఘట్టాన్ని స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం "సాక్షాత్కార వైభవం" పేరిట ఈ మహోత్సవాలను టీటీడీ అత్యంత వైభవంగా నిర్వహిస్తోంది. బ్రహ్మోత్సవాలకు సమానమైన ప్రాధాన్యంతో జరిగే ఈ ఉత్సవాలు వేలాది మంది భక్తులను ఆధ్యాత్మిక అనుభూతికి చేరువ చేస్తున్నాయి.

# గూడూరులో ఘనంగా బాబు జగజీవన్ రామ్ వర్ధంతి వేడుకలు

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,

నెల్లూరు జిల్లా గూడూరు పట్టణంలోని కార్ స్టాండ్ వద్ద ప్రముఖ మహానాయకుల విగ్రహాలు వద్ద బాబు జగజీవనరామె 41వ వర్ధంతి. ఎమ్మార్పీస్ నాయకులు బిఎస్పి పార్టీ నాయకులు ప్రజా సంఘాల నాయకులు కలసి బాబు జగజీవనరామె వర్ధంతి సందర్భంగా నాయకులు జగజీవన్ రామెకి విగ్రహానికి పూలమాలవేసి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఆదూరురత్నం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఆదూరు రత్నం, యాళ్లపల్లి శ్రీనివాసులు. బీఎస్పీ పార్టీ రాష్ట్ర కార్యదర్శినాయకులు నాశిన భాస్కర్ గౌడ్ తదితరులు మాట్లాడుతూ సామాజిక సమానత్వం కోసం పాటుపడిన మహోన్నత నాయకుడని ఎదురులేని దళితనెత అని అనేక మంత్రి పదవులు అధోహరించిన రాజనీతి కోవిదుడు అని కుల రహిత సమాజం కోసం ఎనలేని కృషి చేసిన సమరయోధుడని. జాతీయ నాయకుడిగా వివిధ హోదాలలో పని చేశారని ఉపరాష్ట్రపతిగా పని చేశారని రక్షణ రైల్వే వ్యవసాయ శాఖ




మంత్రిగా పనిచేశారని అట్టడుగు వర్గాలతో వర్గాలకు తన శాఖ రైల్వే లో సఫారీలు గ్యాంగ్. మెనెలుగా నియమించేందుకుఅయున సహకరించారని మిలిటరీ సైనిక లలో రిజర్వేషన్ అమలకు అట్టడుగు వర్గాలకు ఉద్యోగ అవకాశాలు కల్పించారనీ వక్తలు మాట్లాడారు . జగజీవన్ రావు 41 వ వర్ధంతి సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఆదూరు రత్నం యాళ్లపల్లి శ్రీనివాసులు పోలేపల్లి రమణ రావు కాంగ్రెస్ నాయకులు వేమయ్యా. బి ఎస్ పి పార్టీ నాయకులు నాశీన భాస్కర్ గౌడ్ . జి వెంకటేశ్వరరాజు ఎల్వి సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాభూమి



# హత్య కేసులో ఇద్దరు నిందితులకు యావజ్జీవ శిక్ష 50000 జరిమానా

## గూడూరు ఏడవ అదనపు న్యాయమూర్తి తీర్పు

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,
కోర్టు మానిటరింగ్ సిస్టమ్ సమర్థవంతమైన పర్యవేక్షణతో హత్య కేసులో ఇద్దరు నిందితులకు జీవిత ఖైదు విధించారు. జిల్లా పోలీసుల సమర్థవంతమైన దర్యాప్తు, కోర్టు మానిటరింగ్ సిస్టమ్ పర్యవేక్షణతో నిందితులకు కఠిన శిక్ష జిల్లా ఎస్పీ డా. అజిత వెజెండ్ల, ఆదేశాల మేరకు, నెల్లూరు జిల్లా పోలీసు శాఖ కోర్టు మానిటరింగ్ సిస్టమ్ ను సమర్థవంతంగా అమలు చేస్తూ, విచారణలో ఉన్న కేసులను నిరంతరం పర్యవేక్షించడం వల్ల మరో కీలక హత్య కేసులో ఇద్దరు నిందితులకు జీవిత ఖైదు శిక్ష విధింపబడింది. గూడూరు వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన క్రైమ్ నెంబర్.45/2021, ఖ/గా 120(బీ), 302 తీ/ష 34 ఐపిసి కేసులో గూడూరు ఏడవ అదనపు జిల్లా న్యాయమూర్తి కె వెంకట నాగ పవన్




నిందితులు రవివర్మ ఏ రవి మరియు లికలత్తూరు మానస లకు జీవిత ఖైదుతో పాటు ఒక్కొక్కరికి రూ.50,000 జరిమానా విధించారు. జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా ఆరు నెలల కఠిన కారాగార శిక్ష విధించారు.

కేసు వివరాలు

మృతుడు రూపేష్ తన భార్య మానసతో కలిసి గూడూరులో నివసిస్తూ ప్రైవేట్ ఎలక్ట్రికల్ పనులు చేసుకుంటూ జీవనం సాగించేవాడు. మానసకు రవివర్మతో అక్రమ సంబంధం ఏర్పడడంతో, భర్త అడ్డు తొలగించుకోవాలని ఇద్దరూ కుట్ర పన్ని, 18-02-2021 రాత్రి రూపేష్‌ను ఇనుప రాడ్‌తో తలపై పలుమార్లు దాడి చేసి హత్య చేశారు. ఫిర్యాదు మేరకు అప్పటి గూడూరు వన్‌టౌన్ ఎస్‌ఐ సైదులు కేసు నమోదు చేయగా, అప్పటి సీఐ జి. దాశరధ రామారావు దర్యాప్తు చేపట్టి నిందితులను అరెస్టు చేశారు. అనంతరం సీఐ ఎం. నాగేశ్వరమ్మ సమగ్ర దర్యాప్తు పూర్తి చేసి చార్జిషీట్ దాఖలు చేశారు.

కోర్టు మానిటరింగ్ సిస్టమ్‌తో వేగవంతమైన న్యాయం

జిల్లా పోలీసు శాఖ అమలు చేస్తున్న కోర్టు మానిటరింగ్ సిస్టమ్ ద్వారా కేసును నిరంతరం పర్యవేక్షించడం, సాక్షులను సకాలంలో కోర్టుకు హాజరుపరచడం, ప్రాసిక్యూషన్‌తో సమన్వయం చేయడం వల్ల నిందితులకు కఠిన శిక్ష పడేలా చేయడంలో కీలక పాత్ర పోషించింది.
కేసును సమర్థవంతంగా వాదించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ కొత్తపల్లి వసంత కుమార్, సాక్షుల సమన్వయం చేసి కేసును పర్యవేక్షించిన గూడూరు వన్‌టౌన్ సీఐ కె. శేఖర్ బాబు, కోర్టు లైజన్ ఆఫీసర్ ఏఎస్‌ఐ డి. మల్లికార్జున్, కోర్టు హెడ్ కానిస్టేబుళ్లు యు.వి. రమణయ్య, పి.సుబ్రహ్మణ్యేశ్వరరావులను జిల్లా ఎస్పీ డా. అజిత వెజెండ్ల అభినందించారు.
నేరాలకు పాల్పడిన వారిని చట్టం నుంచి తప్పించనీయకుండా, బాధితులకు న్యాయం జరిగేలా కోర్టు మానిటరింగ్ సిస్టమ్ ద్వారా ప్రతి కేసును సమర్థవంతంగా పర్యవేక్షిస్తూ, నిందితులకు కఠిన శిక్షలు పడేలా జిల్లా పోలీసు శాఖ నిరంతరం కృషి చేస్తుందని జిల్లా ఎస్.పి తెలిపారు.

# ఈవో రవి శంకర్ అవినీతి అక్రమాలపై చర్యలు తీసుకోవాలి

## -జిల్లా కలెక్టర్ కి పిజిఆర్ఎస్ లో ఫిర్యాదు చేసిన శ్రీ మూలస్థానేశ్వర స్వామి ఆలయ చైర్మన్ బాలకృష్ణ నాయుడు

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,
గూడూరు పట్టణ,గూడూరు పరిసర ప్రాంతాల్లో దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న పలు దేవాలయాలకు కార్య నిర్వహణ శాఖ అధికారి గా విధులు నిర్వహిస్తున్న రవిశంకర్ ఆలయాలకు విరాళాల ద్వారా, హుండీలో భక్తులు వేసే సొమ్మును సొంత ఖర్చులకు వాడుకుంటూ ఆలయ సిబ్బందికి వేతనాలు ఇవ్వకుండా అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని ఆ ఈవో పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని గూడూరు శ్రీ మూలస్థానేశ్వర స్వామి ఆలయ చైర్మన్ ,జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు అరికట్ల బాలకృష్ణ నాయుడు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన పిజిఆర్ఎస్ లో బిజెపి నాయకులతో కలిసి కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ముఖ్యంగా గూడూరు పట్టణంలో వెలసి యున్న శ్రీ మూలస్థానేశ్వర స్వామి దేవస్థానానికి నూతన కమిటీ 2025 డిసెంబర్ 15 బాధ్యతలు చేపట్టి



నాటి నుండి అప్పటినుండి ఆలయ కార్యనిర్వహణాధికారి దేవాలయంలో పనిచేసే పూజారులకు జీతాలు, ధూప దీప నైవేద్యాలకు డబ్బులు కూడా ఇవ్వలేదని ఆయన ఆ ఫిర్యాదు లో తెలిపారు అంతేకాకుండా ఆలయ కమిటీ ఏర్పడిన ఆరు నెలల్లో నాలుగు సార్లు సమావేశాలు ఏర్పాటు చేశామని ఆ సమావేశాలకు ఈవో హాజరైనా మినిట్స్ బుక్ లో చర్చించిన అంశాలపై రాయడం గాని సంతకాలు పెట్టించుకోవడం కానీ జరగదు అన్నారు. నూతన కమిటీ ఏర్పడక ముందు డిసెంబర్ 5వ తేదీన శ్రీ మూలస్థానేశ్వర్ స్వామి ఆలయ హుండీ లెక్కింపు జరగగా వచ్చిన రాబడి 1,14,000 (ఒక లక్షా వద్నాలుగు వేల రూపాయలు), ఫిబ్రవరిలో వచ్చిన హుండీ డబ్బులు, శివరాత్రి రోజు భక్తుల ప్రవేశానికి విక్రయించిన టికెట్లు, స్వామివారికి హుండీ లెక్కింపుగా వచ్చిన డబ్బులు, టెంకాయలు పాలు విక్రయించగా వచ్చిన నగదు మొత్తం మూడు లక్షల యాభై ఆరు (3, 86000)వేల రూపాయల్లో 40 వేల రూపాయలు ఒకసారి, ఒక లక్ష రూపాయలు (1,00,000)మరొకసారి మొత్తం లక్ష ఇరవై వేల రూపాయలు మాత్రమే దేవాలయానికి వాడుకున్నారని తెలిపారు. ఆలయ కమిటీ భక్తుల నుండి విరాళాల ద్వారా ఆరు లక్షల రూపాయలు సేకరించి దేవాలయం అభివృద్ధి చేస్తున్నామని, విరాళాలు ఇచ్చే దాతలకు రసీదులు ఇస్తున్నామని అన్నీ కూడా ఆలయ ఈ ఓ కు వివరిస్తున్నామన్నారు. దేవస్థానానికి ఉన్న 4.11సెంట్లు ఆ భూమిని ఎవరికి పంపించారు కవులు డబ్బులు ఎంత వస్తుందో కమిటీకి తెలియజేయడం లేదని కలెక్టర్ కు ఇచ్చిన వినతిపత్రం లో ఫిర్యాదు చేశారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి దేవాలయానికి రావాల్సిన నిధులను కమిటీకి లెక్కలు చూపి పూజారులకు, ఇవ్వాల్సిన వేతనాలు ఇప్పించాల్సిందిగా ఆ వినతి పత్రంలో జిల్లా కలెక్టర్ ను కోరారు. జిల్లా కలెక్టర్ కి పిజిఆర్ఎస్ లో వినతి పత్రం ఇచ్చిన వారిలో రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు వనబాక కోటేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు పాపా రెడ్డి పురుషోత్తం రెడ్డి గూడూరు అర్బన్ మండల బిజెపి అధ్యక్షులు కే దయాకర్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా "డాక్టరు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ" జయంతి

## శ్రీకాళహస్తిలో వాడవాడలా శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ 135వ జయంతి వేడుకలు-కోలా ఆనంద్, రాష్ట్ర ఉపాధ్యక్షులు

ప్రజాభూమి ప్రతినిధి:శ్రీకాళహస్తి టౌన్
భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకుడు మరియు ప్రముఖ జాతీయవాది అయిన శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతిని శ్రీకాళహస్తి బెరివారి మండపం కూడలిలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోలా ఆనంద్ మాట్లాడుతూ ప్రతి ఏటా జూలై 6న ముఖర్జీ జయంతిని దేశం మొత్తం ఘనంగా జరుపుకుంటాము. 1901 జూలై 6న జన్మించిన ఆయన, అఖండ భారతదేశం మరియు జాతీయ సమైక్యత కోసం తన జీవితాన్ని అంకితం చేశారు. ఆయన నెహ్రూ మంత్రివర్గంలో పరిశ్రమల శాఖ



మంత్రిగా పనిచేసి, కాశ్మీర్ అంశంపై నెహ్రూ విధానాలను వ్యతిరేకించి, 1951లో భారతీయ జనసంఘ్ ( నేటి భారతీయ జనతా పార్టీ మాతృ సంస్థ )ను స్థాపించారు. కాశ్మీర్ భారతదేశంలో అంతర్భాగమని నొక్కి చెబుతూ "ఏక్ దేశ్ మే దో నిశాన్, దో ప్రధాన్, దో విధాన్ నహీ చలేగా..." అంటే ఒక దేశంలో రెండు జెండాలు, ఇద్దరు ప్రధానులు, రెండు రాజ్యాంగాలు ఉండవు అని బలంగా నినదించారు. ఆయన ఆలోచనలను ప్రస్తుత దేశ ప్రధాని నరేంద్ర మోదీ అమలు చేస్తున్నారని, ముఖర్జీ అడుగుజాడల్లో యువత పయనించాలని కోలా ఆనంద్ పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్, జిల్లా ఉపాధ్యక్షులు వేలూగాం సుబ్రమణ్యం రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి కొండేటి గోపాల్, మండల అధ్యక్షులు ఆర్ హరీష్ రెడ్డి, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు ప్రజ్ఞశ్రీ, , ఉపాధ్యక్షురాలు రామ్ ఉమా సింగ్, సీనియర్ నేతలు గరికపాటి రమేష్ బాబు, జివి అమర్నాథ్, కన్నా వెంకటేశ్వర్లు, మద్దు వాసు యాదవ్, పుణ్యం ఢిల్లీ కుమార్, ఇమ్మిడిశెట్టి మోహన్, లింగాలశెట్టి గోపాల్, తానికొండ భరత్ నాయుడు, పెద్దరాసి శివారెడ్డి, బొక్కసం కిరణ్మణి, చోటు, సుబ్బరామిరెడ్డి, వీరస్వామి, కుమార్ నాయుడు, గోవర్ధన్, మురళీ, యశ్వంత్, నాగశేషు, శివా యాదవ్, గాధిపాకుల యతీశ్, హంకీం సింగ్, కోలే షణ్ముగం, సజ్జా హరీష్, రాజు, ఢిల్లీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 443 అర్జీలు

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక ( పి జి ఆర్ ఎస్ ) కు వచ్చిన అర్జీదారుల సమస్యలపై సకాలంలో పరిష్కారం చూపాలి- :జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్

ప్రజా భూమి ప్రతినిధి,తిరుపతి,
ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) కు వచ్చిన అర్జీదారులకు గౌరవప్రదంగా కుర్చీలు ఏర్పాటుతో, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులకు త్రాగునీటి సౌకర్యం, మెడికల్ క్యాంప్, గ్రామాల నుండి వచ్చు అర్జీదారులకు టీ సరఫరా తదితర సౌకర్యాలను కల్పించి వారి సమస్యలను సావధానంగా వింటూ అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా పి జి ఆర్ ఎస్ లో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదని తెలిపారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ ఓపెనింగ్ లేకుండా అర్జిదారుడు సంతృప్తి చెందేలా అర్జీలకు పరిష్కారం చూపాలన్నారు. పి జి ఆర్ ఎస్ లో



వచ్చు అర్జీలపై నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా రెవెన్యూ అధికారి జి.నరసింహులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు శివశంకర్ నాయక్, భరత్ నాయక్, రోజ్ మాండ్, నాగార్జున లతో కలసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించి, ఆన్లైన్ నమోదుతో సిబ్బంది రసీదులు అందించారు.

శాఖల వారీగా అర్జీల వివరాలు: రెవెన్యూ -- 201, మున్సిపల్ పరిపాలన -- 62, సర్వే, సెటిల్మెంట్స్ ఆ భూ రికార్డులు -- 34, పంచాయతీ రాజ్ -- 23, పోలీసు శాఖ -- 18, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ -- 15, పాఠశాల విద్యాశాఖ -- 12, వ్యవసాయ శాఖ -- 7, ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ విద్యాసంస్థల సొసైటీ -- 6, పౌర సరఫరాల శాఖ -- 6, గ్రామీణ నీటి సరఫరా ఇంజినీరింగ్ శాఖ -- 6, దేవాదాయ శాఖ -- 5, ఏపీ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ -- 4, జలవనరుల శాఖ -- 4, రిజిస్ట్రేషన్ ఆ స్టాంపుల శాఖ -- 3, వైద్య విద్యాశాఖ -- 3, ప్రజారోగ్య శాఖ -- 3, సెకండరీ హెల్త్ డైరెక్టరేట్ -- 3, ఆర్థిక శాఖ -- 2, అటవీ శాఖ -- 2, దివ్యాంగులు , వృద్ధుల సహాయ సంస్థ -- 2, పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ శాఖ -- 2, రోడ్లు ఆ భవనాల శాఖ -- 2, గ్రామీణాభివృద్ధి శాఖ -- 2, సహకార శాఖ -- 1, నిషేధ ఆ ఎక్సైజ్ శాఖ -- 1, సమగ్ర శిక్ష -- 1, మెప్మా (పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ) -- 1, రవాణా శాఖ -- 1, ఎంజేపీఏపీబీసీడబ్ల్యూఆర్ఈఐఎస్ -- 1, ఏపీ టౌన్‌షిప్ , ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ -- 1, ఏపీ షెడ్యూల్ కులాల సహకార ఆర్థిక సంస్థ -- 1, దివ్యాంగులు, వృద్ధులు ఆ ట్రాన్స్‌జెండర్ సంక్షేమ శాఖ -- 1, క్రీడా ప్రాధికార సంస్థ -- 1, ఇంటర్మీడియట్ విద్యా మండలి -- 1, ఉద్యానవన శాఖ -- 1, కళాశాల విద్యాశాఖ -- 1, ఏపీ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ -- 1, ఏపీ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ -- 1, ఏపీ కాలుష్య నియంత్రణ మండలి -- 1. వెరసి మొత్తం 443 అర్జీలు రావడం జరిగిందని, సంబంధిత అధికారులు అందరు సదరు అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా పరిష్కరించాలని స్పందనను హాజరయిన వివిధ శాఖలకు సంబంధించిన జిల్లా అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# ఎల్ ని నో ను సమర్థవంతంగా ఎదుర్కోవడం పై అవగాహన బుక్లెట్ ఆవిష్కరణ

ప్రజా భూమి ప్రతినిధి, తిరుపతి
జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ వారు ముద్రించిన "ఎల్ ని నో ను సమర్థవంతంగా ఎదుర్కొందాం" అనే వ్యవసాయ, అనుబంధ శాఖల కార్యాచరణ ప్రణాళిక కు సంబంధించిన బుక్లెట్ ను విడుదల చేశారు. వ్యవసాయ శాఖ వారు తయారుచేసిన ఎల్ ని నో సంసిద్ధత పుస్తకాలను ఆర్ ఎస్ కె సిబ్బంది ద్వారా రైతులకు పంపిణీ చేయడం జరుగుతుంది. జిల్లాలో ఎల్ ని నో పరిస్థితులను ఎదుర్కోవడానికి తీసుకోవలసిన సన్నద్ధత మరియు వివిధ శాఖల సమన్వయం పై జిల్లా కలెక్టర్ వ్యవసాయ మరియు అనుబంధ



శాఖల అధికారులతో సమావేశాలు నిర్వహించి తగిన సూచనలు ఇవ్వటం జరిగింది. రైతులకు ఆర్ ఎస్ కె సిబ్బంది ద్వారా పంట మరియు వాతావరణ నిర్దిష్ట సలహాలు అందజేయడం, కరువును తట్టుకొనే మరియు స్వల్ప కాలిక , పంట రకాలను సాగు చేసేలా రైతులను ప్రోత్సహించడం జరుగుతోంది. ఏ ఎన్ జి ఆర్ ఏ యు సిఫార్సుల ప్రకారం ఆగస్టు 15వ తేదీ వరకు వర్షాలు కురవని పక్షంలో అమలు చేయాల్సిన ప్రత్యామ్నాయ ప్రణాళికను గురించి వ్యవసాయ శాఖ సిద్ధం చేయడం జరిగింది. కలెక్టర్ ఆదేశాల మేరకు గుళికల రూపంలోని పీఎండిఎస్ ను ప్రోత్సహించడం మరియు ద్రవజీవామృతం ఆకులపై పిచికారి చేయడం పోష్ మూన్ మరియు డి ఆర్ పి విధానాలను ఆర్ ఎస్ కె. ఏపీ సీ. ఎన్. ఎఫ్ సిబ్బంది విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ప్రసాదరావు, వ్యవసాయ శాఖ అధికారులు, ప్రకృతి వ్యవసాయ శాఖ ప్రాజెక్టు మేనేజర్ షణ్ముగం. తదితరులు పాల్గొన్నారు

# నెర్నూరు పాఠశాలలో విద్యాసామాగ్రి పంపిణీ



ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,
తాను చదివిన పాఠశాలకు ఏదో ఒకటి చేయాలన్న ఆలోచనతోనే విద్యా సామాగ్రి పంపిణీ చేసినట్లు గూడూరు మండలం నెర్నూరు గ్రామానికి చెందిన ఆ పాఠశాల పూర్వపు విద్యార్థి, ప్రస్తుత 104 ఉద్యోగి హరికృష్ణ చెప్పారు. ఈ పాఠశాలలో ఒకటవ తరగతి నుంచి ఐదవ తరగతి వరకు చదువుతున్న సుమారు 70 మంది విద్యార్థినీ విద్యార్థులకు నోట్ బుక్స్‌తో పాటు విద్యా సామాగ్రిని ఆయన ఆ పాఠశాలలో ఉపాధ్యాయుల సమక్షంలో అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇదే పాఠశాలలో గతంలో చదువుకున్నానని, ప్రస్తుతం తన పిల్లలు కూడా ఇక్కడే విద్యాభ్యాసం చేస్తున్నారని చెప్పారు. తాను చదివిన పాఠశాలకు చేతనైన సాయం అందించేందుకు విద్యా సమగ్రి పంపిణీ చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు వరలక్ష్మి, పలువురు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వాసన్ ఐ కేర్, వారిచే ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజా భూమి ప్రతినిధి,
శ్రీకాళహస్తి రూరల్
నియోజకవర్గంలో, వాసన్ ఐ కేర్, వారిచే ఉచిత కంటి వైద్య శిబిరం శ్రీకాళహస్తి మండలం గంగలపూడి గ్రామం అంగన్వాడీ స్కూల్‌లో వాసన్ ఐ కేర్ వారి చే కంటి పరీక్షలు చేసి క్యాంపు కు వచ్చిన వారికి ఆపరేషన్లు కూడా



ఆరోగ్య శ్రీ కార్డ్ ద్వారా పూర్తిగా ఉచితంగా చేయబడుతాయని తిరుపతి వాసన్ ఐ కేర్ హాస్పటల్ అసిస్టెంట్ మేనేజర్ ధర్మ, సిబ్బంది తెలిపారు. శ్రీకాళహస్తి మండలం తెలుగుదేశం పార్టీ కోశాధికారి వి. హరి బాబు ఆదేశాల మేరకు. గంగలపూడి యువజన సేవా సమితి అధ్యక్షులు చేమూరు సురేష్, గ్రామస్థులు ఆర్ అనిల్. కే గోపి. ఎం నాగభూషణం. రోశయ్య. రవి వినోద్ శ్రీనివాసులు చంద్రయ్య యువత పాల్గొని ఈ క్యాంపు ను విజయవంతం చేశారు .ఈ క్యాంపు కు మొత్తం 80 మంది పేషెంట్లు రాగా అందులో 40 మందికి ఆపరేషన్స్,20 మందికి అద్దాలు అవసరం అని చెప్పారు.ఆపరేషన్లు అవసరం ఉండి నా వారికి పూర్తిగా ఉచితంగా చేపిస్తామని హామీ ఇచ్చారు. మా గంగలపూడి గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించి, గ్రామ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందించిన వాసన్ ఐ కేర్ వైద్యులు, సిబ్బంది మరియు నిర్వాహకులకు గంగలపూడి గ్రామ ప్రజల తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు. మీ కార్యక్రమం ఎందరో పేద, మధ్యతరగతి ప్రజలకు ఎంతో ఉపయోగపడింది. ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో నిర్వహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ, మీ అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము.

# స్విమ్స్‌లో టీటీడీ క్యాంటీన్ వెంటనే ప్రారంభించాలి:సీఐటీయూ

ప్రజా భూమి ప్రతినిధి: తిరుపతి
స్విమ్స్ ఆసుపత్రి ప్రాంగణంలో టీటీడీ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న క్యాంటీన్‌ను వెంటనే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సీఐటీయూ డిమాండ్ చేసింది. ఈ మేరకు నేడు స్విమ్స్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ)



నాయకులు నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా సీఐటీయూ నగర ఉపాధ్యక్షులు కే. వేణుగోపాల్, స్విమ్స్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి జి. రవి, అధ్యక్షుడు వి. సూరి మాట్లాడుతూ, సుమారు రూ.9 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న టీటీడీ క్యాంటీన్ పనులకు నిర్ణీత గడువు ముగిసి నెలలు గడిచినా ఇప్పటికీ పూర్తి కాకపోవడం విచారకరమన్నారు. ప్రతిరోజూ స్విమ్స్‌కు వేలాది మంది రోగులు, వారి సహాయకులు, ఆసుపత్రి ఉద్యోగులు, కార్మికులు వస్తుంటారని, అయితే అందుబాటు ధరల్లో భోజనం లభించే సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఆసుపత్రి పరిసరాల్లో ఉన్న ప్రైవేట్ క్యాంటీన్లలో అధిక ధరలు ఉండటంతో పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన రోగులు, వారి సహాయకులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. టీటీడీ క్యాంటీన్ త్వరగా ప్రారంభమైతే రోగులు, వారి సహాయకులు, ఉద్యోగులు, కార్మికులు తక్కువ ధరకు నాణ్యమైన భోజనం పొందే అవకాశం ఉంటుందని, దీంతో వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులు చాలా వరకు తగ్గుతాయని పేర్కొన్నారు. అందువల్ల టీటీడీ ఈవో వెంటనే జోక్యం చేసుకుని నిర్మాణ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి, స్విమ్స్‌లో టీటీడీ క్యాంటీన్‌ను అత్యవసరంగా ప్రారంభించాలని సీఐటీయూ డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో సీఐటీయూ స్విమ్స్ వర్కర్స్ యూనియన్ నాయకులు మునికృష్ణ, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# విద్య క్రమశిక్షణ, నైతిక విలువలే విజయానికి పునాది -- జిల్లా విద్యాశాఖ అధికారి : కె.వి.ఎన్. కుమార్..!

ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి :
చంద్రగిరి మండలంలోని మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాల, కొత్త శానంభట్లలో సోమవారం నిర్వహించిన ప్రార్థనా సమావేశానికి జిల్లా విద్యాశాఖ అధికారి కె.వి.ఎన్. కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఆప్యాయంగా ముచ్చటించిన ఆయన, విద్య యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ విద్య, క్రమశిక్షణ, పరిశుభ్రత, నైతిక విలువలను



జీవితంలో అలవర్చుకోవాలని సూచించారు. ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు నిరంతరం శ్రమించాలని, విద్య ద్వారానే ఉన్నత భవిష్యత్తును నిర్మించుకోవచ్చని విద్యార్థులకు ప్రేరణాత్మక సందేశాన్ని అందించారు.అనంతరం తరగతి గదులను సందర్శించి విద్యార్థుల అభ్యాస స్థాయిని పరిశీలించారు. ఉపాధ్యాయుల బోధన విధానం, విద్యార్థుల అభ్యాస పురోగతిని సమీక్షించడంతో పాటు ఉపాధ్యాయుల హాజరును పరిశీలించారు. పాఠశాల నిర్వహణ, విద్యా ప్రమాణాల మెరుగుదలకు అవసరమైన పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ, విద్యార్థుల సమగ్రాభివృద్ధే ప్రతి ఉపాధ్యాయుడి ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందేలా అంకితభావంతో పనిచేయాలని, విద్యార్థుల్లో విద్యా నైపుణ్యాలతో పాటు విలువలు, బాధ్యతాయుతమైన వ్యక్తిత్వాన్ని పెంపొందించే దిశగా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు.

# తిరుపతి జిల్లాలో వైఎస్సార్‌సీపీకి గట్టి షాక్..!

## జనసేనలో చేరిన యువ నేత మోహన్ కుమార్..

ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి :



నియోజకవర్గ పరిధిలోని చిన్నగొట్టిగల్లు మండలంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. చిట్టేచర్ల గ్రామానికి చెందిన వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి, నియోజకవర్గ యూత్ ప్రెసిడెంట్ బెల్లంకొండ మోహన్ కుమార్ ఆ పార్టీకి గుడ్ బై చెప్పారు. నియోజకవర్గంలో కీలకమైన యువ నాయకుడిగా గుర్తింపు తెచ్చుకున్న ఆయన, వైఎస్సార్‌సీపీని వీడాలని తీసుకున్న నిర్ణయం స్థానిక రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. సోమవారం చంద్రగిరిలోని జనసేన పార్టీ కార్యాలయంలో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో బెల్లంకొండ మోహన్ కుమార్ తన ముఖ్య అనుచరులతో కలిసి జనసేన పార్టీలో చేరారు. చంద్రగిరి నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జ్ దేవర మనోహర్ సమక్షంలో ఆయన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా దేవర మనోహర్.. మోహన్ కుమార్‌కు జనసేన కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పవన్ కళ్యాణ్ ఆశయాలు, జనసేన పార్టీ సిద్ధాంతాలు నచ్చి, చంద్రగిరి నియోజకవర్గ అభివృద్ధికి భాగస్వాములు కావాలనే ఉద్దేశంతోనే తాము జనసేనలో చేరుతున్నట్లు ఈ సందర్భంగా బెల్లంకొండ మోహన్ కుమార్ ప్రకటించారు. మోహన్ కుమార్ వంటి క్రియాశీలక యువ నాయకుడు పార్టీలోకి రావడం వల్ల చంద్రగిరి నియోజకవర్గంలో జనసేన పార్టీ మరింత బలోపేతం అవుతుందని, రాబోయే రోజుల్లో ప్రజా సమస్యలపై మరింత ఉధృతంగా పోరాడుతామని ఇన్‌చార్జ్ దేవర మనోహర్ ధీమా వ్యక్తం చేశారు.

# సిఐ వెంకటేష్ ని కలిసిన తలపా దామోదరం రెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్



శ్రీకాళహస్తి ఒకటవ పట్టణ వలయాధికారిగా బాధ్యతలు చేపట్టినటువంటి వెంకటేష్ శ్రీకాళహస్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి, కాంగ్రెస్ నేతలతో కలిసి దూశాలువతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ శ్రీకాళహస్తి పట్టణం నందు జటిలంగా మారినటువంటి ట్రాఫిక్ సమస్యలను క్రమబద్ధీకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి కరీముల్లా, శ్రీకాళహస్తి మండలం అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, రేణిగుంట మండలం అధ్యక్షులు రాహుల్ రాయల్, శ్రీకాళహస్తి పట్టణ యువజన అధ్యక్షులు ఆంటోనీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాగూర్ షేక్, ముని కృష్ణయ్య, చందు, అరుణ్, చరణ్, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు అధైర్య పడకండి మీ వెన్నంటే మేముంటాం : ఎమ్మెల్యే పులివర్తి నాని..!

ప్రజా భూమి ప్రతినిధి,చంద్రగిరి:

కూటమి ప్రభుత్వం రైతుల పక్షపాతి ... ఏనుగుల దాడులలో పంట నష్టపోయిన రైతులకు తక్షణ పరిహారం అందిస్తున్నాం అని ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. చంద్రగిరి మండల పరిధిలోని చిన్నరామాపురం, కందులవారి పల్లి పంచాయతీలలో ఏనుగుల దాడిలో పంట నష్టపోయిన 39 రైతులకు నష్ట పరిహారం అందించడానికి డి.ఎఫ్.ఓ వి.సాయి బాబా , చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని చేతుల మీదుగా మొత్తం 8 లక్షల 48 వేల 650 రూపాయల చెక్కులను రైతులకు అందించారు.



అలాగే ఆ ప్రాంత యువ నాయకుడు రాకేష్ చౌదరి గతంలో ఏనుగుల దాడిలో మరణానికి సంతాపంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఏనుగులు పంట పొలాలపై రాకుండా అడవులలోని వాగులు, కుంటలు ఉన్న ప్రాంతంలో ఆహారం దొరికేలా చర్యలు తీసుకుంటామని డిఎఫ్ ఓ సాయిబాబా తెలిపారు. ఏనుగుల సంచారం మా సిబ్బందికి ఎప్పటికప్పుడు తెలియజేయండి.. మీకు మా సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని: డీఎఫ్ఓ తెలిపారు. ఏనుగులు పంట పొలాల పైకి రాకుండా శాశ్వత పరిష్కార మార్గాలను అన్వేషిస్తున్నాం అన్నారు. శేషాపురం నుండి మూలపల్లి వరకు సోలార్ ఫెన్సింగ్ కి 52 లక్షల రూపాయలతో ప్రతిపాదనలు పంపామని ఎమ్మెల్యే పులివర్తి నాని తెలిపారు. అటవీ సమీపంలో పూడిపోయిన ట్రెంచులు నా సొంత నిధులతో బాగు చేస్తామన్నారు. రెండు సంవత్సరాల నుండి మూడు సంవత్సరాల లోపు ఏనుగుల నుండి పంటలకు రక్షణ కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# పారదర్శకమైన ఓటర్ల జాబితా తయారీకే 'సర్' కార్యక్రమం

## ఓటరు నమోదు అధికారి శారదా దేవి.

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి

167 – తిరుపతి అసెంబ్లీ నియోజకవర్గంలో పారదర్శకమైన ఓటర్ల జాబితా సిద్ధం చేసేందుకు ఓటర్ల జాబితా యొక్క ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను నిర్వహిస్తున్నామని ఓటరు నమోదు అధికారి శారదా దేవి తెలిపారు. సోమవారం ఎస్.టి.వి నగర్, ఎస్.జి.ఎస్. కళాశాల ఏరియా, ఆటో నగర్, ముత్యాల రెడ్డి పల్లి, 12,13 వార్డు సచివాలయం తదితర ప్రాంతాల్లో జరుగుతున్న ప్రత్యేక ఓటర్ల సవరణ కార్యక్రమాన్ని ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకుని, వారికి ఎన్యూమరేషన్ ఫారాలు అందాయా అని అడిగి తెలుసుకున్నారు. 2002 తరువాత ఈ ప్రత్యేక ఓటర్ల సవరణ నిర్వహిస్తున్నామని తెలిపారు. పారదర్శకమైన ఓటర్ల జాబితా సిద్ధం చేసేందుకు ఈ ప్రక్రియ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎన్నికల కమిషన్ నేతృత్వంలో నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటర్ల సవరణకు ప్రజలందరూ సహకరించాలని తెలిపారు. మీకు ఇచ్చిన ఫారాలను పూర్తిగా నింపి వీలైనంత త్వరగా సంబంధిత సిబ్బందికి అందజేసి సహకరించాలని ఓటర్లకు సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో నమోదు అయ్యేలా నిబంధనలకు అనుగుణంగా, పారదర్శకంగా ప్రక్రియను నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ ఆఫీసర్ గుణశేఖర్, డి. ఈ. లు మహేష్, లలిత, స్వర్ణ వార్డు కార్యదర్శులు, బూత్ లెవల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారమే అజెండాగా పాకాల మండల సర్వసభ్య సమావేశం..!

- ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే పులివర్తి నాని
- పదవీ కాలం ముగియనున్న జడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీటీసీ లకు ఎమ్మెల్యే ఘన సత్కారం..!

ప్రజా భూమి ప్రతినిధి,పాకాల:





పాకాల మండల ప్రజా పరిషత్ (ఎంపీడీవో) కార్యాలయంలో మండల పరిషత్ అధ్యక్షులు (ఎంపీపీ) లోకనాథం ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం సుదీర్ఘంగా, ప్రశాంత వాతావరణంలో జరిగింది. ఈ సమావేశానికి చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నియోజకవర్గంలో ఏళ్ల తరబడి పరిష్కారానికి నోచుకోని ప్రజా సమస్యలను పరిష్కరించడమే ధ్యేయంగా ఈ సమావేశం సాగింది. వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు లేవనెత్తిన ప్రశ్నలకు క్షేత్రస్థాయిలో వివరణలు ఇస్తూ, రాబోయే కార్యాచరణను సభ ముందు ఉంచారు.

**అధికారులు బెదిరింపులకు భయపడాల్సిన పనిలేదు:**

సమావేశంలో ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ.. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని అడ్డుకునేందుకు కొందరు రౌడీ శక్తులు పలు రకాల బెదిరింపులకు, ప్రలోభాలకు పాల్పడుతున్నారు. అధికారులు, ప్రజలు ఎవరూ ఇలాంటి వాటికి భయపడాల్సిన అవసరం లేదు. కూటమి ప్రభుత్వం మీకు పూర్తి అండగా ఉంటుంది అని స్పష్టం చేశారు. పార్టీలకు అతీతంగా అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు సమన్వయంతో పనిచేసి చంద్రగిరి నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలబెట్టాలని పిలుపునిచ్చారు.

**మామిడి రైతులకు భరోసా -- వ్యవసాయ ప్రగతి:**

సమావేశంలో మామిడి రైతులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా ఆయన సానుకూలంగా స్పందించారు. 2019 నుండి 2024 వరకు గత ప్రభుత్వ హయాంలో మామిడి రైతులను పట్టించుకున్న దాఖలాలే లేవు. కానీ, 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు అండగా నిలబడి, క్వింటాలుకు నాలుగు రూపాయల చొప్పున చెల్లించడం జరుగుతోంది అని వివరించారు. ఇదే సమయంలో వ్యవసాయ శాఖ అధికారులు మాట్లాడుతూ.. ఉపాధి హామీ పథకం ద్వారా గోకులం షెడ్లు, నీటి తొట్టెల నిర్మాణాలు చేపడుతున్నామని తెలిపారు. అలాగే ఒక ఎకరంలో 60 వరకు కొబ్బరి చెట్లు నాటుకునే రైతులకు రూ. 1.40 లక్షల ఆర్థిక సాయం అందిస్తున్నట్లు సభకు వివరించారు.

**రూ. కోట్ల నిధులతో అభివృద్ధి పనుల జోరు:**

నియోజకవర్గంలో రోడ్ల విస్తరణ, మౌలిక వసతుల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు మంజూరయ్యాయని, ఇప్పటికే పలు పనులు ప్రారంభం కాగా, మరికొన్ని ప్రారంభ దశలో ఉన్నాయని ఎమ్మెల్యే తెలిపారు. నేంద్రగుంట – పెనుమూరు రోడ్డు, దామలచెరువు – కొమ్మిరెడ్డిపల్లి రోడ్ల నిర్మాణ పనులకు పరిపాలనా అనుమతులు లభించాయి. అలాగే ప్రజల సాగునీటి అవసరాల కోసం 'కళ్యాణి డ్యామ్'కు నీటి అనుసంధానం చేసే ప్రక్రియ కూడా వేగంగా జరుగుతోందన్నారు. గత ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల ప్రగతికి నోచుకోని సుబ్రహ్మణ్యస్వామి గుడి, శంఖంపల్లి ఆంజనేయస్వామి ఆలయం, సామిరెడ్డిపల్లి ఆలయాలను రూ. లక్షల నిధులతో అత్యద్భుతంగా అభివృద్ధి చేయనున్నట్లు వెల్లడించారు. అంతర్గత రహదారులు, అండర్ డ్రైనేజీలు, సైడ్ కాల్వలు, చెరువుల పూడికతీత, సోలార్ విద్యుత్ ఏర్పాటు మరియు అన్ని సామాజిక వర్గాలకు (కమ్యూనిటీలకు) అవసరమైన స్మశాన వాటికల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించామని, ఈ ప్రయోజనాలను ప్రత్యేక అధికారులు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ సోదరుల ఇళ్లకు చంద్రగిరి మండలంలో పైలట్ ప్రాతిపదికన ఇంటింటికీ సోలార్ విద్యుత్ అందించామని, రాష్ట్రవ్యాప్తంగా కూడా దీనిని విస్తరిస్తున్నామని తెలిపారు.

**రానున్న వర్షాకాలంపై ముందస్తు అప్రమత్తత:**

రానున్నది వర్షాకాలం కావడం వల్ల వాగులు, వంకలు, కాలువలు, విద్యుత్ తీగలు ఉన్న



ప్రాంతాల్లో ప్రమాదాలు జరగకుండా విద్యుత్ మరియు రెవెన్యూ శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎమ్మెల్యే ఆదేశించారు. వర్షాల కారణంగా సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు రక్షణ చర్యలు చేపట్టాలన్నారు.

**ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు -- ఘన సత్కారం:**

త్వరలోనే ఎంపీటీసీల పదవీ కాలం ముగియనున్న నేపథ్యంలో.. జెడ్పీటీసీ నంగా పద్మజా రెడ్డి, ఎంపీపీ లోకనాథంతో పాటు ఎమ్మెల్యే పులివర్తి నాని మండలంలోని ఎంపీటీసీలకు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. పార్టీలతో సంబంధం లేకుండా అభివృద్ధికి సహకరించిన సర్పంచులకు కృతజ్ఞతలు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు పార్టీలకు అతీతంగా నియోజకవర్గ అభివృద్ధికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ఎమ్మెల్యే పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. మీ పదవీ కాలం ముగిసినప్పటికీ, గ్రామాల అభివృద్ధి కోసమో లేదా వ్యక్తిగత సమస్యల కోసమో ఎప్పుడైనా నేరుగా వచ్చి నన్ను సంప్రదించవచ్చని ప్రజాప్రతినిధులకు ఎమ్మెల్యే పులివర్తి నాని భరోసా ఇచ్చారు.లి ఈ సమావేశంలో మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు కూటమి నాయకులు, ఇతరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్న ఎమ్మెల్యే ఆదిమూలం

## - పెద్ద పాలవేడు సీసీ రహదారి ప్రారంభోత్సవానికి పోటెత్తిన ప్రజలు, నాయకులు

ప్రజాభూమి ప్రతినిధి, బుచ్చినాయుడు కండ్రిగ



తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గంలో ఇటీవల చోటుచేసుకున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మరింత చురుకుగా అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి సారిస్తున్నారు. ఇటీవల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నియోజకవర్గ పర్యటన అనంతరం అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని అధికార యంత్రాంగానికి సూచించిన నేపథ్యంలో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా మారినట్లు కనిపిస్తోంది. నియోజకవర్గంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనుల వివరాలను ఇప్పటికే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే ఆదిమూలం, ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో తిరుపతి జిల్లా బి.ఎన్. కండ్రిగ మండలంలోని పెద్ద పాలవేడు గ్రామంలో రూ.70 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రహదారిని ఆయన ఘనంగా ప్రారంభించారు. కార్యక్రమానికి ముందు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం బి.ఎన్. కండ్రిగ మాజీ మండల అధ్యక్షుడు ఎం. సుధాకర్ నాయుడు స్వగృహానికి చేరుకుని కొద్దిసేపు స్థానిక రాజకీయ పరిస్థితులు, అభివృద్ధి కార్యక్రమాలు, పార్టీ భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. అనంతరం సుధాకర్ నాయుడు తన అనుచర వర్గంతో కలిసి ఎమ్మెల్యేతో భారీ వాహన శ్రేణిలో పెద్ద పాలవేడు గ్రామానికి బయలుదేరి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. దశాబ్దాలుగా దామా నెల్లూరు ప్రధాన రహదారి నుంచి పెద్ద పాలవేడు గ్రామానికి సరైన రహదారి సౌకర్యం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నగ్రామస్తుల చిరకాల కోరిక ఈ రహదారి నిర్మాణంతో నెరవేరింది. దీంతో గ్రామంలో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి. ఈ కార్యక్రమానికి మాజీ సింగిల్ విండో చైర్మన్ యాచమనేని మునయ్య నాయుడు తన అనుచరులతో కలిసి సుమారు యాభై కార్లతో భారీ వాహన శ్రేణిలో హాజరుకావడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మాజీ మండల అధ్యక్షుడు ఎం. సుధాకర్ నాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. కార్యక్రమంలో కేవీబీపురం మాజీ మండల అధ్యక్షుడు రామానుజుల నాయుడు, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. గ్రామస్తులు ఎమ్మెల్యే ఆదిమూలానికి ఘన స్వాగతం పలికి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిమూలం మాట్లాడుతూ, తనకు అవకాశం కల్పించి ప్రజాసేవకు దారి చూపిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల సమయంలో తన విజయానికి కృషి చేసిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, కూటమి శ్రేణులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధే తన తొలి లక్ష్యమని, అధికారులతో సమన్వయం చేసుకుంటూ ప్రతి గ్రామానికి మౌలిక సదుపాయాలు అందేలా కృషి చేస్తానని పేర్కొన్నారు. పెద్ద పాలవేడు సీసీ రహదారి ప్రారంభోత్సవానికి ఊహించని స్థాయిలో నాయకులు, కార్యకర్తలు, ప్రజలు హాజరుకావడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. ఎమ్మెల్యే ఆదిమూలం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజల నుంచి లభిస్తున్న ఆదరణకు ఈ కార్యక్రమం నిదర్శనంగా నిలిచిందని పలువురు అభిప్రాయపడ్డారు. "ఇది ఆరంభం మాత్రమే... సత్యవేడు నియోజకవర్గ అభివృద్ధిలో మరిన్ని మైలురాళ్లు సాధించాల్సి ఉంది" అని కార్యక్రమానికి హాజరైన నాయకులు, కార్యకర్తలు విశ్వాసం వ్యక్తం చేశారు. నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ఎమ్మెల్యే ఆదిమూలం ముందుకు సాగుతున్నారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ హరిప్రసాద్, తహసిల్దార్ లక్ష్మీనారాయణ, ఎంపీడీవో వెంకటరత్నమ్మ, మండలంలోని ఉన్నతాధికారులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ప్రజాప్రతితులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# నగరపాలక సంస్థకు 32వినతులు- కమిషనర్ (ఎఫ్.ఏ.సి) శారదా దేవి

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి



నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 32 వినతులు వచ్చాయని కమిషనర్ (ఎఫ్.ఏ.సి) శారదా దేవి తెలిపారు. సోమవారం తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయంకు నేరుగా వచ్చి 24మంది వినతులు సమర్పించగా, ఎనిమిది మంది ఫోన్ ద్వారా తమ సమస్యలు తెలిపారు. కాగా సుందరయ్య నగర్ నందు త్రాగునీటిలో మురుగునీరు కలుస్తోంది పరిష్కరించాలని, ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద మురుగునీటి కాలువ బ్లాక్ అయ్యింది పరిష్కరించాలని, తుడా అపార్ట్మెంట్ నందు అనదికారికంగా గుడి నిర్మిస్తున్నారు పరిశీలించాలని, ఒకే ఇంటికి రెండు వాటర్ బిల్లులు వస్తున్నాయని, రైల్వే కాలనిలో రోడ్డు తవ్వి వదిలేశారు శుభ్రం చేయించాలని, వెంకటరమణ లేఔట్ నందు కాలువ పై జరుగుతున్న నిర్మాణాన్ని అడ్డుకోవాలని, పూల వీధిలో చెత్త తొలగించక పోవడం వలన పురుగులు పడి దుర్వాసన వస్తోందని, టిడిఆర్ బాండ్లు ఇప్పించాలని, మాలవ్యాజీ స్కూల్ పక్కన అంగన్వాడీ సెంటర్లో మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని, మారుతీ నగర్ లో చెత్త తొలగించి, కాలువలు శుభ్రం చేయించాలని, ఈట్ స్ట్రీట్ లో బోరు మరమ్మతులు చేపించాలని కోరారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, రెవిన్యూ ఆఫీసర్ సేతు మాధవ్, డి.ఈ.లు వెంకట ప్రసాద్, రమణ, ఏసీపీ పార్వతి ప్రియ, సర్వేయర్లు కోటేశ్వరరావు, గురువారెడ్డి, మేనేజర్ హాసీమ్, శానిటరీ సూపర్ సూపర్ వైజర్లు చెంచయ్య, సుమతి తదితరులు పాల్గొన్నారు.

# రేణిగుంట బాలికల ఇంటర్మీడియట్ విద్యార్థులకు పూర్తిస్థాయిలో ఫ్యాకల్టీ

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.



రేణిగుంట పట్టణ పరిధిలోని గర్ల్స్ హైస్కూల్ ప్లస్‌లో పూర్తి స్థాయి ఫ్యాకల్టీ బైపిసి,ఎంపిసి,సిఈసి విద్యార్థినులు మంచి బోధన గ్యారెంటీ – కుప్పస్వామి తెలిపారు. రేణిగుంట హైస్కూల్ ప్లస్ లో ఇంటర్మీడియట్ ఫ్యాకల్టీ పూర్తిస్థాయిలో వచ్చిన సందర్భంగా జనవిజ్ఞాన వేదిక మండల కార్యదర్శి కుప్పస్వామి మాట్లాడుతూ " సిఈసి గ్రూప్ కు గత సంవత్సరం నుండి ఫ్యాకల్టీ లేకపోవడంతో అనేక సార్లు మండల, జిల్లా విద్యాధికార్లకు కలెక్టర్ కు విన్నవించినా సిఈసి గ్రూప్ ఎత్తివేయాలని స్థితికి వచ్చినా వదిలి పెట్టకుండా జనవిజ్ఞాన వేదిక కమిటీ, హెచ్, యం శ్యామలా మేడమ్ మరియు ఉపాధ్యాయ బృందం, ప్రత్యేకించి సనుకులంగా పోస్టులు మంజూరు చేయించిన డివైఈవో ఇందిరా మేడమ్, పూర్వ విద్యార్థుల సంఘం జబ్బార్ తదితరులు కృషిచేసిన అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఇంకా సిఈసి లో చేరాలనుకునే వాళ్లను చేర్చమని పత్రికా ముఖంగా తెలియచేస్తున్నా మని" అన్నారు. హెచ్, యశీ శ్యామలా మాట్లాడుతూ " రేణిగుంట బాలికల పాఠశాల ప్లస్ సిఈసి విద్యార్థినులు ఇష్టంగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని" కోరారు. ఎంసెట్ మంచి ర్యాంకు సాధించిన విద్యార్థిని దరహాసిని మాట్లాడుతూ" తను ఆడుతూ పాడుతూ చదువు కొన్నాను. ఇక్కడ విద్యా బుద్ధులు నేర్చుకున్ననని" తెలిపింది. కొత్త ఫ్యాకల్టీ లు, సుభాషిణి, వాసు దేవయ్య, చంద్రశేఖర్,భువనేశ్వ రాచారిలు తాము తమ శాయి శక్తులా మంచిగా బోధిస్తాం " అనితెలిపారు. ఈకార్యక్రమంలో అధ్యాపకులు మోహన్,గురప్ప జనవిజ్ఞాన వేదిక అధ్యక్షుడు అల్లాబకష్ ,పూర్వ విద్యార్థుల సంఘం కార్యదర్శి జబ్బారు ప్రసంగించారు. ఓ వెంకట రమణ ధన్యవాదాలు తెలియచేసారు.

# జిల్లా పోలీస్ కార్యాలయంలో పి.జి.ఆర్.ఎస్. కార్యక్రమం నిర్వహణ -- జిల్లా వ్యాప్తంగా వచ్చిన 73 పిటిషన్ల స్వీకరణ

## - ప్రతి ఫిర్యాదుపై ప్రాధాన్యతతో విచారణ చేపట్టి త్వరితగతిన పరిష్కారానికి ఆదేశాలు

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి



తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., ఆదేశాల మేరకు సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పి.జి.ఆర్.ఎస్. కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుంచి మొత్తం 73 పిటిషన్లను స్వీకరించి, వారి సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఫిర్యాదుదారుల వినతులను ఓర్పుగా విన్న అధికారులు, ప్రతి ఫిర్యాదును నిష్పక్షపాతంగా విచారించి చట్టపరమైన చర్యలను వేగవంతంగా చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి బాధితుడికి సకాలంలో న్యాయం జరిగేలా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. అందిన ప్రతి పిటిషన్‌ను వెంటనే సంబంధిత అధికారులకు పంపించి, ప్రాధాన్యత ఆధారంగా విచారణ పూర్తి చేసి నిర్ణీత గడువులో పరిష్కారం చూపాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో జాప్యం, నిర్లక్ష్యానికి ఎట్టి పరిస్థితుల్లోనూ తావు ఉండకూడదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు మాట్లాడుతూ, ప్రజల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును బాధ్యతాయుతంగా పరిశీలించి, చట్టబద్ధంగా న్యాయం జరిగేలా అధికారులు కట్టుబడి పనిచేయాలని సూచించారు. ప్రజలకు సత్వర, పారదర్శక పోలీసు సేవలు అందించడం జిల్లా పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఆర్బీ డీఎస్పీ రమణ, పి.జి.ఆర్.ఎస్. సీఐ సుదర్శనరావు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది మరియు ఫిర్యాదుదారులు పాల్గొన్నారు.

# మాది రైతు సంక్షేమ ప్రభుత్వం - మామిడి రైతులకు రూ.4 సబ్సిడీ ప్రకటించి చిత్తశుద్ధిని నిరూపించుకున్న కూటమి ప్రభుత్వం

- మామిడి రైతులను ఆదుకునేందుకు పటిష్ట చర్యలు --
- ఉనికి కోసమే కూటమి ప్రభుత్వంపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విమర్శలు
- చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు



ప్రజా భూమి ప్రతినిధి చిత్తూరు
అన్నదాతల అభ్యున్నతే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, మామిడి రైతులకు కిలోకు రూ.4 సబ్సిడీ ప్రకటించి రైతులకు అండగా నిలిచి తన చిత్తశుద్ధిని నిరూపించుకుందని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, చిత్తూరు పార్లమెంట్ సభ్యుడు దగ్గుమళ్ళ ప్రసాదరావు పేర్కొన్నారు. రైతుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటోందని, అందుకే ఇది రైతు సంక్షేమ ప్రభుత్వమని అన్నారు. సోమవారం చిత్తూరులోని ఎంపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, పనిచేస్తున్న కూటమి ప్రభుత్వంపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న విమర్శలను ఆయన ఖండించారు. మామిడి రైతుల ఇబ్బందులను గుర్తించిన ప్రభుత్వం ముందుచూపుతో కిలోకు రూ.4 సబ్సిడీ ప్రకటించి రైతులకు అండగా నిలిచిందని చెప్పారు. రైతుల పక్షపాతిగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరోసారి నిరూపించుకున్నారని, ఈ నిర్ణయం ఆయన పాలనా దక్షతకు నిదర్శనమని పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వ పాలనను చూసి ఓర్వలేకనే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు నిరసనల పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. మామిడి రైతులను ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.281 కోట్ల ఆర్థిక సహాయం అందించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా లేఖ రాశారని గుర్తు చేశారు. దీనికి స్పందించిన కేంద్ర వ్యవసాయ శాఖ, తోతాపురి మామిడి ధరలు తగ్గడానికి గల కారణాలను గుర్తించి, రైతుల ఆదాయాన్ని పెంచే మార్గాలను సూచించేందుకు ఐసీఏఆర్ ఆధ్వర్యంలో ప్రత్యేక నిపుణుల కమిటీని ఏర్పాటు చేసిందని తెలిపారు. ఈ పరిస్థితుల్లో గిట్టుబాటు ధర లేదంటూ ప్రతిపక్షాలు ఆందోళనలు వ్యక్తం చేయడం విడ్డూరంగా ఉందన్నారు. మామిడి రైతులను పూర్తిగా నిర్లక్ష్యం చేసిన ఘనత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీదేనని ఆరోపించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కేంద్రంపై ఒత్తిడి తీసుకువచ్చి ప్రత్యేక పథకాలను సాధిస్తూ, అమలు చేస్తోందని, రైతుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు నిరంతరం కృషి చేస్తోందని స్పష్టం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి అశోక్ కుమార్, ఏపీ మాల ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ బాబు పాల్గొన్నారు.

# 'బూతు--రోత' ఎమ్మెల్యే నానిని వెంటనే అరెస్టు చేయాలి

- ఎస్పీ కార్యాలయానికి ఫిర్యాదుకు వెళ్తే అరెస్టా..? • చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి నేతృత్వంలో వైఎస్ఆర్‌సీపీ ఆందోళన ఉద్రిక్తం
- ఎస్పీ కార్యాలయంలోకి రానీయకుండా అడ్డుకున్న పోలీసులు • ప్రధాన గేటు ఎదుట బైఠాయింపు.. తోపులాట.. లాఠీచార్జి ఆరోపణలు • పలువురు నేతలకు గాయాలు.. చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, హర్షిత్‌రెడ్డితో పాటు పలువురి అరెస్టు







ప్రజా భూమి ప్రతినిధి,తిరుపతి రూరల్:
చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని 'బూతు మాటలు.. రోత పనులు' చేస్తూ గలీజు భాషతో బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపిస్తూ, ఆయనపై వెంటనే కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం తిరుపతి జిల్లా ఎస్పీ కార్యాలయం వద్ద వైఎస్ఆర్‌సీపీ చేపట్టిన ఆందోళన తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. చంద్రగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి నేతృత్వంలో భారీ సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎస్పీకి ఫిర్యాదు అందించేందుకు ర్యాలీగా బయలుదేరగా, వారిని పోలీసులు మార్గమధ్యంలోనే అడ్డుకున్నారు. ఫిర్యాదు చేసేందుకు వస్తున్న వారిని ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నించినా పోలీసులు వినిపించుకోకుండా ఎక్కడికక్కడ బ్యారికేడ్లు ఏర్పాటు చేసి ముందుకు వెళ్లనీయలేదు. పోలీసుల అడ్డంకులను దాటుకుని ఎస్పీ కార్యాలయం వద్దకు చేరుకున్న తర్వాత కూడా ప్రధాన గేట్లు మూసివేసి లోపలికి వెళ్లకుండా నిలువరించారు. దీంతో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ప్రధాన ద్వారం ఎదుటే రోడ్డుపై బైఠాయించడంతో అక్కడ పరిస్థితి ఒక్కసారిగా ఉద్రిక్తంగా మారింది. ప్రజాస్వామ్యబద్ధంగా ఫిర్యాదు చేసే హక్కును కూడా కాలరాస్తున్నారని చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి మండిపడ్డారు. ఆయనతో పాటు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు గేటు ఎదుటే నిరసనకు దిగగా, పోలీసులు వారిని చెదరగొట్టేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో రెండు వర్గాల మధ్య తోపులాట చోటుచేసుకుంది. కొందరు పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శిస్తూ పార్టీ నాయకులు, కార్యకర్తలను లాఠీలతో కొట్టడం, బూటు కాళ్లతో తొక్కడం, ఈడ్చుకెళ్లడం జరిగిందని వైఎస్ఆర్‌సీపీ ఆరోపించింది. మహిళా కార్యకర్తలను కూడా తాడుతో బిగించి అదుపులోకి తీసుకున్నారని విమర్శించింది. ఈ ఘటనలో పలువురు నాయకులకు రక్తగాయాలు కావడంతో వారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

ఫిర్యాదు చేయడానికి వస్తే... అరెస్టులా?

అనంతరం చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి మాట్లాడుతూ, "చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ఒక రిటైర్డ్ జడ్జిని, మాజీ ఎమ్మెల్యే కుటుంబాన్ని అసభ్య పదజాలంతో దూషించి బెదిరించిన ఘటనపై చంద్రగిరి నియోజకవర్గంలోని ఏడు పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదులు చేసి వారం రోజులు గడిచినా కేసు నమోదు చేయలేదు. అందుకే ఎస్పీని కలిసి ఫిర్యాదు చేయడానికి వచ్చాం. ఫిర్యాదు చేసేందుకు వచ్చిన వారినే అరెస్టు చేయడం ఏ చట్టంలో ఉంది? ప్రజలకు సేవ చేస్తున్నారా... లేక బూతుల ఎమ్మెల్యేను కాపాడుతున్నారా?" అని పోలీసులను ప్రశ్నించారు.

చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి అరెస్టు

బైఠాయింపును విరమింపజేసేందుకు పోలీసులు బలవంతంగా ప్రయత్నించగా పరిస్థితి మరింత ఉద్రిక్తమైంది. స్వల్ప లాఠీచార్జి చేస్తూ కార్యకర్తలను చెదరగొట్టేందుకు యత్నించినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ క్రమంలో చంద్రగిరి డీఎస్పీ ప్రసాద్ వైఎస్ఆర్‌సీపీ నేత శివశంకర్‌రాజుపై దాడి చేశారని పార్టీ ఆరోపించింది. అనంతరం చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి, శివశంకర్‌రాజుతో పాటు పలువురు నాయకులను పోలీసులు అరెస్టు చేసి ఎస్వీ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్టులను అడ్డుకునేందుకు పార్టీ కార్యకర్తలు పోలీసు వాహనాలను అడ్డుకోవడంతో మరోసారి ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

"పోలీసులా... పసుపు చొక్కాలు వేసుకున్న కార్యకర్తలా?"

పోలీసుల నుంచి విడుదలైన అనంతరం మీడియాతో మాట్లాడిన చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "బూతులు మాట్లాడిన ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోని పోలీసులు... ఫిర్యాదు చేయడానికి వచ్చిన వారినే లాఠీలతో కొట్టి అరెస్టు చేయడం ఏ చట్టంలో ఉంది? మీరు యూనిఫాం వేసుకున్న పోలీసులా... పసుపు చొక్కాలు వేసుకున్న కార్యకర్తలా? ప్రతిపక్షాన్ని అణచివేయడమే ప్రభుత్వ లక్ష్యంగా కనిపిస్తోంది. లేదంటే ప్రజాస్వామ్యబద్ధమైన ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తాం" అని హెచ్చరించారు.

# ఓటరు జాబితా ప్రత్యేక సవరణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి...!

## స్వయం సహాయక సంఘాల సభ్యులకు పిలుపునిచ్చిన జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

ప్రజాభూమి ప్రతినిధి,కడప, : భారత ఎన్నికల సంఘం చేపడుతున్న ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో స్వయం సహాయక సంఘాల సభ్యులు చురుకుగా పాల్గొని ఓటరు జాబితాను మరింత ఖచ్చితంగా రూపొందించేందుకు సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఒక ప్రకటన ద్వారా కోరారు. ఇప్పటికే ఎన్యుమరేషన్ ఫారం (ఈఎఫ్) పూరించిన వారు ఆలస్యం చేయకుండా తమ ఆర్‌పీ/యానిమేటర్ ద్వారా లేదా నేరుగా బూత్ స్థాయి అధికారి (బీఎల్ఓ)కి అందజేయాలని సూచించారు. ఫారం సమర్పించని పక్షంలో డ్రాఫ్ట్ ఓటరు జాబితాలో పేరు నమోదుకాకపోయే అవకాశం ఉంటుందని తెలిపారు. ఇంకా ఫారం పూరించని వారు వెంటనే ఆర్‌పీ, యానిమేటర్ సహాయంతో పూర్తి చేసి బీఎల్ఓకు సమర్పించాలని సూచించారు. ఫారం పూరించేందుకు బీఎల్ఓ అందించిన ఈఎఫ్ ఫారం, పాస్‌పోర్ట్ సైజు ఫోటో, మొబైల్ నంబర్, ఆధార్ నంబర్ (ఐచ్ఛికం), అలాగే 2002లో కుటుంబ సభ్యులు ఓటరుగా నమోదై ఉంటే వారి వివరాలు అందుబాటులో ఉంచాలని తెలిపారు. 2002 నాటి ఓటరు వివరాలు తెలియకపోయినా, అప్పట్లో ఓటు వేసిన గ్రామం లేదా పట్టణం పేరు తెలిస్తే బీఎల్ఓ సహకారం అందిస్తారని పేర్కొన్నారు. ఫారంలో పుట్టిన తేదీ, తల్లిదండ్రుల వివరాలు, మొబైల్ నంబర్ వంటి వ్యక్తిగత వివరాలను పూర్తిగా నమోదు చేయాలని, ఓటరు లేదా కుటుంబంలోని వయోజన సభ్యుడి సంతకం లేదా బొటనవేలు ముద్ర తప్పనిసరిగా ఉండాలని, ఫోటో సక్రమంగా అతికించి పూర్తి చేసిన ఫారాన్ని బీఎల్ఓకు అందజేయాలని సూచించారు. ఇంకా ఓటరుగా నమోదు కాని అర్హులు అవసరమైన గుర్తింపు పత్రాలు, ఫోటోతో బీఎల్ఓను సంప్రదించి కొత్తగా ఓటరుగా నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. ప్రతి అర్హత కలిగిన పౌరుడు ఈ కార్యక్రమంలో భాగస్వామి కావడం ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తుందని, అందరూ బాధ్యతగా సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు.

# జనసేన పార్టీ పదవికి దరఖాస్తు సమర్పించిన యారవ దివ్య

## - పార్టీ అప్పగించే బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తానని వెల్లడి



ప్రజాభూమి, కడప
జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పార్టీ పదవుల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం ఆదివారం కడప నగరంలోని హరిత హోటల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ పార్లమెంట్ నిర్మాణ సారధుల సమాచార సేకరణ కమిటీ సభ్యురాలు యారవ దివ్య పార్టీ పదవి కోసం తన దరఖాస్తును జనసేన పార్టీ నిర్మాణ సారధుల సమాచార సేకరణ కమిటీ పార్లమెంట్ పర్యవేక్షకులు చిలకం మధుసూదన్ రెడ్డికి సమర్పించారు. ఈ సందర్భంగా యారవ దివ్య మాట్లాడుతూ, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాలకు అనుగుణంగా పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. పార్టీ అప్పగించే ఏ బాధ్యతనైనా సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజలకు మరింత చేరువయ్యేలా పనిచేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉమ్మడి కడప జిల్లా అధ్యక్షుడు సుంకర శ్రీనివాస్, జనసేన పార్టీ పార్లమెంట్ నిర్మాణ సారధుల సమాచార సేకరణ కమిటీ సభ్యురాలు తాతంశెట్టి తులసి, జిల్లా ప్రచార కమిటీ కో-ఆర్డినేటర్ పత్తి విశ్వనాథ్, తదితరులు పాల్గొన్నారు.

# పని చేయని వారికి గ్రామ పంచాయతీలో జీతాలా?

## - విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి
## - బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్



ప్రజాభూమి, వేంపల్లె
వేంపల్లి గ్రామపంచాయతీలో విధులు నిర్వహించకుండా కొందరు ఉద్యోగులకు జీతాలు చెల్లిస్తున్నారనే ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం కడప కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా పంచాయతీ అధికారి వెంకటసుబ్బయ్యకు వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గాలి హరిప్రసాద్ మాట్లాడుతూ, గ్రామపంచాయతీలో ఒక వ్యక్తి అధికారిక ఉత్తర్వులు లేకుండానే శానిటరీ ఇన్‌స్పెక్టర్‌గా వ్యవహరిస్తున్నారని, అధికారులను, సిబ్బందిని ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. గతంలో విధుల పట్ల నిర్లక్ష్యం కారణంగా అతడిపై సస్పెన్షన్ చర్యలు కూడా తీసుకున్నట్లు తెలిపారు. అలాంటి వ్యక్తికి ఇటీవల పది నెలల జీతం చెల్లించడం వల్ల గ్రామపంచాయతీ నిధులకు నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు. వేంపల్లి గ్రామపంచాయతీలో విధులు నిర్వహించకుండా జీతాలు పొందుతున్న వారిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి, అక్రమంగా చెల్లించిన వేతనాలను రికవరీ చేయడంతో పాటు బాధ్యులపై చర్యలు తీసుకోవాలని అధికారులను కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పుష్పలత నాయక్, బీజేపీ నాయకులు కాకర్ల భాస్కర్ రెడ్డి, చంద్రఓబుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భక్తుల హృదయాల్లో జ్ఞానాన్ని వెలిగించేందుకు అఖండ జ్యోతి

## - సత్యసాయి సేవా సమితి కన్వీనర్ కుంచా సాయినాథ్





ప్రజాభూమి, వేంపల్లె
శ్రీ సత్య సాయి సేవా ఆర్గనైజేషన్స్ చేపట్టిన శ్రీ సత్యసాయి అఖండ జ్యోతి – స్పిరిట్ ఆఫ్ యూనిటీ రన్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు సత్యసాయి సేవా సమితి కన్వీనర్ కుంచా సాయినాథ్ వెల్లడించారు. సోమవారం వేంపల్లెలో అఖండ జ్యోతి (దీపాన్ని), కాగడా దీపంతో పాటు స్వామివారి చిత్రపటాన్ని మోస్తూ ఊరేగింపు నిర్వహించారు. అనంతరం శ్రీషిర్డీ సాయిబాబా ఆలయంలోని భజన మందిరంలో అఖండ జ్యోతిని కొలువుతీర్చి పూజలు, భజనలు చేశారు. ఆయన మాట్లాడుతూ భక్తుల హృదయాల్లో జ్ఞానాన్ని వెలిగించేందుకు ఈ అఖండ జ్యోతిని గ్రామంలోని భక్తులకు దర్శింపజేశామని, పుట్టపర్తిలోని ప్రశాంతి నిలయంలో 2025, ఆగస్టు17న అఖండ జ్యోతిని ప్రారంభించుకొని, దేశంలోని 5 ప్రాంతాలకు పంపారన్నారు. పుట్టపర్తిలో ఈ నెల 26న జ్యోతితో పాటు స్పిరిట్ ఆఫ్ యూనియన్ రన్ నిర్వహించ బడుతుందన్నారు. అలాగే భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు మాచిరెడ్డి రవికుమార్ రెడ్డి, రాయవరం శివరావు, పుల్లగూర గోవర్ధన్, శంకర్ రెడ్డి పాల్గొన్నారు.

# ఈ నెల 10వ తేదీకి జడ్పీ సర్వసభ్య సమావేశం వాయిదా..!

ప్రజాభూమి ప్రతినిధి,కడప: ఉమ్మడి వైఎస్ఆర్ కడప జిల్లా ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశాన్ని అనివార్య కారణాల వల్ల ఈ నెల 10వ తేదీకి వాయిదా వేసినట్లు జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి (సీఈఓ) సుబ్రమణ్యం ఒక ప్రకటనలో తెలిపారు. తొలుత ఈ సమావేశాన్ని జూన్ 18న నిర్వహించాలని నిర్ణయించినప్పటికీ, అధ్యక్షుల ఆదేశాల మేరకు వాయిదా వేస్తున్నట్లు వెల్లడించారు. వాయిదా పడిన ఈ సమావేశాన్ని జూలై 10 (శుక్రవారం) ఉదయం 10 గంటలకు జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సమాచారాన్ని గుర్తెరిగి... ఉమ్మడి వైఎస్ఆర్ కడప జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ (జెడ్పీటీసీ) సభ్యులు, వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలకు చెందిన సంబంధిత శాఖల అధికారులు తప్పనిసరిగా సమావేశానికి హాజరుకావాలని ఈ సందర్భంగా సీఈఓ కోరారు

# గడువులోగా ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తి చేయాలి- తహసీల్దార్ శివశంకర్ రెడ్డి



ప్రజాభూమి, వేంపల్లె
ఎన్నికల కమిషన్ నిర్దేశించిన గడువులోగా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను పూర్తి చేయాలని తహసీల్దార్ శివశంకర్ రెడ్డి బీఎల్ఓలకు ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ఎస్ఐఆర్ కార్యక్రమంలో ఆయన పాల్గొని ఓటర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ శివశంకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి బీఎల్ఓ తమ పరిధిలోని ఓటర్ల వివరాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, అర్హత కలిగిన ఒక్క ఓటరు పేరు కూడా జాబితా నుంచి మిస్ కాకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. మ్యాపింగ్ ప్రక్రియను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. అలాగే అవసరమైన పత్రాలతో ఓటర్లు తమ దరఖాస్తులను బీఎల్ఓలకు అందజేసి ఎస్ఐఆర్ ప్రక్రియకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఎల్ఓ గంగిరెడ్డి, ఎంపీటీసీ కటిక చంద్రశేఖర్, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నేడు పులివెందులకు రానున్న మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి

## నేడు ప్రజాదర్బార్, రేపు జయంతి వేడుకల్లో పాల్గొన్న జగన్



ప్రజాభూమి,పులివెందుల
మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మంగళవారం ఉదయం 11:30 నిమిషములకు పులివెందులకు చేరుకొనున్నారు. భాకరాపురంలోని క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల సమస్యలను తెలుసుకుని వారి నుంచి వినతులను స్వీకరించనున్నారు. రాత్రికి అక్కడే ఉన్న నివాసములో బస చేయరున్నారు. అక్కనుండి 8వ తేదీ బుధవారం ఉదయం ఏడు గంటల 30 నిమిషాలకు ఇడుపులపాయ చేరుకుని ఆయన తండ్రి దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి వేడుకల్లో పాల్గొని వైయస్సార్ ఘాట్ వద్దనివాళులు అర్పించి, ప్రత్యేక ప్రార్థనల్లో ఉన్నారు. అనంతరం అక్కడినుండి వైఎస్ జగన్ తిరిగి ప్రయాణం బెంగళూరుకు వెళ్ళనున్నారు.

# భక్తిశ్రద్ధల తో ప్రదోష కాలం పూజలు



ప్రజా భూమి ప్రతినిధి
రామచంద్రపురం
సాయం సంధ్య వేల దోష నివారణకు ప్రదోషకాలం పూజలు ఆది దంపతులకు అత్యంత ప్రీతికరమని మండల టిడిపి మండల అధ్యక్షుడు తిరుమలరెడ్డి అన్నారు. శివపార్వతుల మీద భక్తి శ్రద్ధలతో 16వ సోమవారాల ప్రదోక్షకాల పూజ దీక్షను నిర్వహించారు. చివరి సోమవారంఅత్యంత భక్త శ్రద్ధలతో తమ గృహంలో మాడభూషి ప్రదీప్ అయ్యంగార్ అర్చక బృందం చే శివలింగానికి, నందీశ్వరులకు పాలు గంధం తేనె పెరుగు విభూది సుగంధ ద్రవ్యాలతో అభిషేకాలు చేసి ప్రత్యేక పూజలు చేశారు . అనంతరం స్వామి అమ్మవార్ల చిత్రపటానికి శివలింగానికి విశేషాలంకరణ చేసి ధూప దీప నైవేద్యాలు సమర్పించి మొక్కలు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయలచెరువు గ్రామస్తులు, మండల ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో జీవించాలని ప్రార్థించానన్నారు. మేకల మాధవి తిరుమలరెడ్డి దంపతులు పూజలో పాల్గొన్న మహిళ భక్తులకు పొందరు పసుపు కుంకుమ తాంబూలాలిచ్చి ఆశీర్వాదం పొందారు. వేద పండితులు తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వచనం ఇచ్చారు. భక్తులందరికీ అన్నదాన వితరణ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మహిళలు అధిక సంఖ్యలో పూజలో పాల్గొన్నారు.

# ఘనంగా శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు







ప్రజాభూమి, వేంపల్లె
భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని మై భారత్ కడప కేంద్రం, వైఎస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం స్థానిక పట్టణంలోని వైఎస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. ఉషాశ్రీ అధ్యక్షతన జరిగిన సభలో మై భారత్ కడప జిల్లా యువజన అధికారి దీపక్ జేమ్స్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి మాట్లాడుతూ దేశభక్తి, జాతీయ సమైక్యత, దేశ నిర్మాణంలో డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీ అందించిన విశిష్ట సేవలను స్మరించుకుంటూ, యువత జాతీయ విలువలను ఆచరిస్తూ దేశాభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. అనంతరం నిర్వహించిన క్విజ్ పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో చరిత్ర విభాగ ఆచార్యులు డా. బి. గంగాధర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారులు ఓబుల్ రెడ్డి, మల్లేశ్వరి, అధ్యాపకులు, మై భారత్ సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణ విద్యార్థి విజయానికి మూలస్తంభం

మచిలీపట్నం రూరల్ ప్రజాభూమి ప్రతినిధి
ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు కేవలం పాఠ్యాంశాలపై అవగాహన కలిగి ఉండటం మాత్రమే సరిపోదు. జీవితంలో ఉన్నత స్థాయి చేరుకోవాలంటే క్రమశిక్షణ, బాధ్యత, నైతిక విలువలు మరియు సమయపాలన వంటి లక్షణాలు కూడా ఎంతో అవసరం. వీటిలో ముఖ్యమైనది క్రమశి క్షణ. క్రమశిక్షణ విద్యార్థి వ్యక్తిత్వ వికాసానికి, విద్యా ప్రగతికి మరియు భవిష్యత్ వృత్తి జీవితానికి బలమైన పునాది వేస్తుంది.విద్యా సంస్థలు కేవలం పట్టాలను అందించే కేంద్రాలు మాత్రమే కాకుండా, మంచి పౌరులను తయారు చేసే ప్రతిష్ఠాత్మక ఆలయాలు. విద్యార్థులు తమ లక్ష్యాలను చేరుకోవాలంటే తరగతులకు మొదటి నుండి హాజరు కావడం, అధ్యాపకులను గౌరవించడం, సమయానికి అసైన్మెంట్లను పూర్తి చేయడం, సంస్థ నియమ నిబంధనలను పాటించడం వంటి అలవాట్లను పెంపొందించుకోవాలి.

### జెఎన్టియుకె ( JNTUK ) పరీక్షా విధానం – క్రమశిక్షణకు బాట

జవహర్లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ కాకినాడ (జెఎన్టియుకె) విద్యార్థులకు సమగ్రంగా మూల్యాంకనం చేసే పరీక్షా విధానాన్ని అనుసరిస్తుంది. ప్రతి సెమిస్టర్కు రెండు మిడ్ టర్మ్ పరీక్షలు నిర్వహించబడతాయి, ఇవి అంతర్గత మూల్యాం కనంలో భాగం. ఈ మిడ్ టర్మ్ పరీక్షలు ఆబ్జె క్టివ్ మరియు డిస్క్రిప్టివ్ ప్రశ్నలతో కూడి ఉంటాయి, విద్యార్థుల సాంకేతిక పరిజ్ఞానం మరియు విశ్లేషణాత్మక సామర్థ్యాలను పరీక్షిస్తాయి. సెమిస్టర్ చివరిలో ఎండ్-సెమిస్టర్ పరీక్షలు నిర్వహించబడతాయి, ఇవి మొత్తం పాఠ్యాంశాలపై సమగ్ర అవగాహనను అంచనా వేస్తాయి. జెఎన్టియుకెలో ప్రాక్టికల్ కోర్సుల పరీక్షలు కూడా క్రమశిక్షణకు ప్రతిబింబంగా నిలుస్తాయి. ప్రయోగ శాలలో రోజువారీ ప్రయోగాల వ్రాతపూర్వక సమర్పణ, వైవా-వాయిస్, ప్రయోగాత్మక నైపుణ్యాలు మరియు ఫలితాల విశ్లేషణ ఆధారంగా మూల్యాంకనం జరుగుతుంది. ఈ విధానం విద్యార్థులలో స్థిరమైన అధ్యయనం, సమయపాలన మరియు వివరాల పట్ల శ్రద్ధ వంటి లక్షణాలను పెంపొందిస్తుంది.

### పరిశ్రమల అవసరాలు – అనుగుణంగా కరిక్యులం ( curriculum ) లో మార్పులు

భారతదేశంలో ప్రతి సంవత్సరం సుమారు 15 లక్షల మంది ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్లు తయార వుతున్నా, వారిలో సగం కంటే తక్కువ మంది మాత్రమే పరిశ్రమలలో పనిచేయడానికి వెంటనే సిద్ధంగా ఉన్నారని అధ్యయనాలు చెబుతున్నాయి. పరిశ్రమలు నేడు సాంకేతిక పరిజ్ఞానం కలిగిన వారికంటే, క్రమశిక్షణతో కూడిన బాధ్యతాయుతమైన యువతను ఎక్కువగా కోరుకుంటున్నాయి. సుమారు 73 శాతం మంది సంస్థ యజ మానులు అకడమిక్ గ్రేడ్ల కంటే ప్రాక్టికల్ అనుభవం మరియు సమస్యా పరిష్కార నైపుణ్యాలు కలిగిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఇస్తున్నారు.ఆధునిక ఇంజినీరింగ్ కేవలం సాంకేతిక పనులకు పరిమితం కాదు; ఇది సహకార, డిజిటల్, డేటా-ఆధారిత మరియు విభాగాల మధ్య లోతుగా అనుసంధానించబడి ఉంది. క్రమ శిక్షణ విద్యార్థులలో ఏకాగ్రతను పెంపొం దించడమే



డా. బి. అమర్ నాగేంద్రం,
బి.ఇ., ఎం.టెక్., పి-ఎచ్.డి.,ప్రొఫెసర్ (మెకానికల్ ఇంజినీరింగ్),
27 సంవత్సరాల బోధనా అనుభవం,
క్రమశిక్షణ కమిటీ & ఎం.టెక్. ప్రోగ్రామ్ ఇన్చార్జ్,వైజేఆర్ డీఎంఎస్ ఇంజినీరింగ్ కళాశాల, మచిలీపట్నం

కాకుండా, వారిని పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దుతుంది. పరిశ్రమలు సాంకేతిక పరిజ్ఞానంతో పాటు సమయపాలన, సమర్థవంతమైన సమాచార మార్పిడి, జట్టుకృషి మరియు సమస్యా పరిష్కార సామర్థ్యాలను ఆశిస్తాయి.



### వైజేఆర్ డీఎంఎస్ ఇంజినీరింగ్ కళాశాల విధానం

ఇంజినీరింగ్ మరియు సాంకేతిక విద్యలో క్రమశిక్షణ మరింత ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రయోగశాలలు, వర్క్షాపులు, ప్రాజెక్టులు మరియు పారిశ్రామిక శిక్షణ వంటి అంశాలలో విద్యార్థులు నిబద్ధతతో పాల్గొనాలి. క్రమశిక్షణతో కూడిన విద్యార్థి సాంకేతిక నైపుణ్యాలను మాత్రమే కాకుండా, సమస్యలను పరిష్కరించే సామర్థ్యాన్ని, నాయకత్వ లక్షణాలను మరియు జట్టు భావనను కూడా అభివృద్ధి చేస్తుంటాడు.వైజేఆర్ డీఎంఎస్ ఇంజినీరింగ్ కళాశాల విద్యతో పాటు క్రమశిక్షణకు అత్యున్నత ప్రాధాన్యతను ఇస్తుంది. కళాశాలలో విద్యార్థులు విద్యా ప్రగతితో పాటు నైతిక విలువలను అలవరచుకునేలా ప్రత్యేక వాతావరణం కల్పించబడింది. అధ్యాపకులు విద్యార్థులకు మార్గదర్శకులుగా వ్యవహరిస్తూ, వారి వ్యక్తిత్వ వికాసానికి తోడ్పడుతు న్నారు. ఎంబెడెడ్ ఇండస్ట్రీ ప్రాక్టీస్ కోసం, కళాశాలలో సుదీర్ఘ ఇంటర్న్షిప్లు, పరిశ్రమ-ఆధారిత ప్రాజెక్టులు మరియు ఎక్స్పర్ట్ లెక్చర్స్ నిర్వహించబడుతున్నాయి. విద్యార్థులకు ప్రాజెక్ట్-ఆధారిత అభ్యాసం, డిజైన్ థింకింగ్ మరియు నిజ-ప్రపంచ సమస్యల పరిష్కారంలో అవకాశాలు కల్పించబడుతున్నాయి.కళాశాలలో సమయపాలన, తరగతులకు మొదటి నుండి హాజరు, మర్యాదపూర్వక ప్రవర్తన, పరిశుభ్రత, బాధ్యతాయుతమైన నడవడి వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించబడుతోంది. విద్యార్థుల్లో స్వీయ క్రమశిక్షణ పెంపొందించేందుకు మెంటరింగ్ కార్యక్రమాలు, అవగాహన సదస్సులు, వ్యక్తిత్వ వికాస శిక్షణలు మరియు విద్యార్థి సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.క్రమశిక్షణతో కూడిన విద్యా వాతావరణం విద్యార్థులలో ఏకాగ్రతను పెంపొందిస్తుంది. ఇది వారి విద్యా ఫలితాలను మెరుగుపరచడమే కాకుండా, ఉన్నత విద్య మరియు ఉద్యోగ అవకాశాలకు కూడా దోహదపడుతుంది. పరిశ్రమలు నేడు సాంకేతిక పరిజ్ఞానం కలిగిన వారికంటే, క్రమశిక్షణతో కూడిన బాధ్యతాయుతమైన యువతను ఎక్కువగా కోరుకుంటున్నాయి.నేటి డిజిటల్ యుగంలో విద్యార్థులు సోషల్ మీడియా, మొబైల్ ఫోన్లు మరియు ఇతర ఆకర్షణల మధ్య తమ లక్ష్యాలపై దృష్టి నిలుపుకోవాలంటే స్వీయ క్రమశిక్షణ అత్యంత అవసరం. సమయాన్ని సద్వినియోగం చేసుకోవడం, మంచి అలవాట్లను పెంపొందించుకోవడం మరియు సామకూల దృక్పథాన్ని కలిగి ఉండడం ద్వారా విద్యార్థులు జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించగలరు.వైజేఆర్ డీఎంఎస్ ఇంజినీరింగ్ కళాశాల కేవలం డిగ్రీలు అందించే సంస్థగా కాకుండా, నైపుణ్యం కలిగిన, క్రమశిక్షణ గల మరియు సమాజానికి ఉపయోగపడే బాధ్యతాయుత పౌరులను తీర్చిదిద్దే విద్యా సంస్థగా నిలుస్తోంది. విద్యార్థుల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దడంలో క్రమశిక్షణ ప్రధాన పాత్ర పోషిస్తుందని కళాశాల యాజమాన్యం విశ్వసిస్తోంది."క్రమశిక్షణ విజయానికి వారధి. నేడు క్రమశిక్షణను అలవరచుకున్న విద్యార్థి రేపటి విజయవంతమైన వృత్తి నిపుణుడు మరియు ఆదర్శ పౌరుడు."

# మీకోసం ద్వారా ప్రజా సమస్యలకు చట్ట పరిధిలో పరిష్కారం



**జిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడు**
**బాధిత ప్రజల పట్ల ఆత్మీయత, సహానుభూతితో వ్యవహరించాలి**
**అధికారులకు జిల్లా ఎస్పీ ఆదేశం'మీకోసం' వేదికలో 50 ఫిర్యాదుల స్వీకరణ**

మచిలీపట్నం క్రైమ్ ప్రజాభూమి ప్రతినిధి
కృష్ణాజిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన మీకోసం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల ఫిర్యాదులను జిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడు స్వయంగా స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడు మాట్లాడుతూ, తమ సమస్యల పరిష్కారం కోసం పోలీసు కార్యాలయానికి వచ్చే బాధితులతో అధికారులు ఆత్మీయత, మర్యాద, సహానుభూతితో వ్యవహరించాలని సూచించారు. ఫిర్యాదుదారుల సమస్యలను చిరునవ్వుతో స్వీకరించి, వారి బాధను ఓర్పుతో వింటే బాధితులు మానసికంగా ఎంతో ఊరట పొందుతారని ఆయన అన్నారు."ప్రతి ఫిర్యాదుదారునితో మనస్ఫూర్తిగా మాట్లాడి, సమస్యను పూర్తిగా తెలుసుకోవాలి. చట్ట పరిధిలో ఖచ్చితంగా న్యాయం జరుగుతుందనే నమ్మకాన్ని వారిలో కలిగించాలి. ప్రజలకు పోలీసు శాఖపై విశ్వాసం మరింత పెరిగేలా ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలి."– వి. విద్యాసాగర్ నాయుడు, జిల్లా ఎస్పీ ఈరోజు నిర్వహించిన మీకోసం కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుంచి ఎస్పీ ఫిర్యాదులను స్వీకరించారు. బాధితుల సమక్షంలోనే ఆయా సమస్యలను పరిశీలించి, ప్రతి ఫిర్యాదును వెంటనే సంబంధిత పోలీస్ అధికారులకు పంపించారు. చట్ట ప్రకారం తక్షణమే విచారణ జరిపి తగిన పరిష్కారం అందిస్తామని బాధితులకు ఎస్పీ హామీ ఇచ్చారు. ఈ విడత "మీకోసం" కార్యక్రమంలో మొత్తం 50 ఫిర్యాదులు నమోదయ్యాయి.

# జనసేన సిద్ధాంతమే శ్వాసగా.. సొంత నిధులతో ప్రజాసేవే ధ్యేయంగా సాగుతున్న లింగం నరసింహస్వామి




**MLC, ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్కు 'మెంబర్షిప్ టు లీడర్షిప్' దరఖాస్తు అందజేత**

పెడన/ప్రజాభూమి ప్రతినిధి
రాజకీయాలంటే కేవలం పదవులు, అధికార మే కాదు.. అంతకుమించి సమాజానికి సేవ చేయడం, కష్టాల్లో ఉన్నవారికి అండగా నిలబడడమేనని నిరూపిస్తున్నారు పెడన నియోజకవర్గం కాకర్లమూడి గ్రామానికి చెందిన జన సేన పార్టీ క్రియాశీలక నాయకులు లింగం నరసింహ స్వామి. జనసేన పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలకు, పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై, పార్టీ స్థాపించిన మొదటి రోజు నుండి నేటి వరకు ప్రతి కార్యక్రమంలోనూ ఆయన క్రియాశీలక పాత్ర పోషిస్తు న్నారు. కరోనా కష్టకాలంలో ఆపద్బాంధవుడిగా..విపత్తుల సమయంలో ప్రజలు అల్లాడుతున్న వేళ, తనవంతు సామాజిక బాధ్యతగా సొంత నిధులతో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారు నరసింహస్వామి. మొదటి విడత కరోనా సమయంలో: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పేద విద్యార్థుల ఆరోగ్యాన్ని కాపాడాలనే సంకల్పంతో, సొంత ఖర్చులతో ఆర్గానిక్ సబ్బులను కొనుగోలు చేసి విద్యా ర్థులకు ఉచితంగా పంపిణీ చేశారు.రెండవ విడత కరోనా సమయంలో: ప్రాణవాయువు (ఆక్సిజన్) దొరక్క జనం విలవిల్లాడుతున్న తరుణంలో, తక్షణమే స్పందించి సొంత నిధులతో 23 మంది బాధితులకు ఆక్సిజన్ సిలిండర్లను అందించి వారి ప్రాణాలను కాపాడారు.నిరంతర అన్నదానం - సేవా పథంఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడమే పరమావధిగా భావించి, పార్టీ స్థాపించినప్పటి నుండి నిరంతరాయంగా ఎన్నో అన్నదాన కార్యక్రమాలను తన సొంత నిధులతోనే నిర్వహిస్తూ ఎందరికో ఆకలి తీర్చారు. అలాగే చిpенкоజీవి హెల్పింగ్ ఫౌండేషన్ ప్రతినిధి చక్రి గారితో కలిసి, మెగాస్టార్ చిరంజీవి గారి సేవా స్ఫూర్తితో అనేక సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యులై తనవంతు ఆర్థిక, శారీరక సహాయాన్ని అందించారు.విద్యార్థులకు ప్రోత్సాహంతమ స్వగ్రామమైన కాకర్లమూడి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు ఆయన ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. పాఠశాల విద్యార్థుల కోసం ముగ్గుల పోటీలు, డాన్స్ ప్రోగ్రాములు నిర్వహించి, గెలుపొందిన వారికే కాకుండా పాల్గొన్న విద్యార్థులందరికీ సొంత ఖర్చులతో బహుమతులు అందజేసి వారిలో ఉత్సాహాన్ని నింపారు. పార్టీ సిద్ధాంతాలను జనాల్లోకి బలంగా తీసుకెళ్లడమే కాకుండా, మాటల్లో కాక చేతల్లో సేవ చేసి చూపించడమే జనసేనాని ఆశయం. అదే బాటలో నేను పయనిస్తున్నాను. లింగం నరసింహస్వామిపార్టీ పట్ల అచంచల విశ్వాసం.. 100% హాజరుజనసేన పార్టీ ఆవిర్భావం నుండి నేటి వరకు అధినేత పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చిన ప్రతి మీటింగ్కు, ధర్నాలకు, నిరసన కార్యక్రమాలకు ఒక్కటి కూడా తప్పకుండా 100% హాజరవుతూ వస్తున్నారు. జనసేన సిద్ధాంతాలను ప్రతి ఇంటికీ తీసుకెళ్లడంలో నిరంతరం శ్రమిస్తూ, నిఖార్సైన జనసైనికుడిగా, నిస్వార్థ సేవకుడిగా కాకర్లమూడి పరిసర ప్రాంతాల్లో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకు న్నారు. ప్రభుత్వ విప్, MLC పిడుగు హరిప్రసాద్ మర్యాదపూర్వక భేటీజనసేన పార్టీ సంస్థాగత పునర్వ్యవస్థీకరణ కార్యక్రమంలో భాగంగా చేపట్టిన "మెంబర్షిప్ టు లీడర్ షిప్" ప్రక్రియకు సంబంధించిన దరఖాస్తును ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాజకీయ కార్యదర్శి, శాసన మండలి సభ్యులు (MLC), ప్రభుత్వ విప్ మరియు మచిలీపట్నం పార్లమెంట్ పరిశీలకులు పిడుగు హరి ప్రసాద్ గారికి లింగం నరసింహస్వామి మర్యాదపూర్వకంగా కలిసి అందజేశారు.ఈ సందర్భంగా పిడుగు హరి ప్రసాద్ దరఖాస్తును స్వీకరించి, లింగం నరసింహస్వామిని ప్రత్యేకంగా అభినందించారు. పార్టీ సిద్ధాంతాలను విశ్వసిస్తూ గత కొన్నేళ్లుగా ఎన్నికల ప్రచార కార్యక్రమాలు, వారాహి యాత్ర, సేవా కార్యక్రమాలు, పార్టీ సంస్థాగత కార్యక్రమాల్లో చురుకుగా సేవలందిస్తున్న నరసింహస్వామి, పార్టీ బలోపేతానికి మరింత సమర్థవంతంగా సేవలందించాలనే లక్ష్యంతో ఈ దరఖాస్తును సమర్పించినట్లు ఈ సందర్భంగా తెలిపారు.

# ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణను గడువులోగా పూర్తి చేయాలి

**పురోగతిపై బూత్ స్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్ డీకే బాలాజి సమీక్ష**



మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి
ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పకడ్బందీగా, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలె క్టర్ డీకే బాలాజి బూత్ స్థాయి అధికారులకు (బీఎల్వోలు) ఆదేశించారు.సోమవారం సాయంత్రం కలెక్టరేట్లోని మచిలీపట్నం ఆర్డీఓ కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్, మచిలీపట్నం నగరపాలక సంస్థ పరిధిలో జరుగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం పురోగతిని సమీక్షించారు. నగరంలోని అన్ని డివిజన్ల వారీగా ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ, సేకరణ, వాటి డిజిటైజేషన్ పురోగతిని బీఎల్వోలతో సమీక్షించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా తక్కువ పురోగతి నమోదైన బీఎల్వోలతో జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా మాట్లాడారు. పనుల పురోగతి మందగించడానికి గల కారణాలు, ఎదురవుతున్న సమస్యలు ఏమిటో అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి అవసరమైన సూచనలు చేశారు.ఎన్యుమరేషన్ ఫారాలను ఓటర్లకు అందించే సమయంలో వారు ఇంట్లో అందుబాటులో లేకపోతే, పక్కింటి వారిని లేదా స్థానికులను సంప్రదించి వారి ఆచూకీ తెలుసుకోవాలని సూచించారు. ఓటరు అందుబాటులోకి వచ్చే వరకు కనీసం మూడుసార్లు సంబంధిత ఇంటిని సందర్శించాలని, ప్రతి సందర్శనకు సంబంధించిన వివరాలను నమోదు చేయడంతో పాటు, ఇంటిని సందర్శించినట్లు పక్కింటి వారి సంతకాలు కూడా తీసుకోవాలని ఆదేశించారు.భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన నిబంధనలు, మార్గదర్శకాలను కచ్చితంగా పాటిస్తూ ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని పారదర్శకంగా నిర్వహించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి అర్హ ఓటరుకు ఎన్యుమరేషన్ ఫారం చేరేలా చర్యలు తీసుకుని, ఫారాల డిజిటైజేషన్ ప్రక్రియను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేయాలని బీఎల్వోలకు సూచించారు.సమావేశంలో బందరు ఆర్డిఓ కే సాంబశివరావు, మచిలీపట్నం నగరం మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, బి ఎల్ వో లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం సహించేది లేదు: జాయింట్ కలెక్టర్ ఎం నవీన్



మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి
ప్రజా అర్జీల పెండింగ్ కేసులు పేరుకుపోయే పరిస్థితిని ఏమాత్రం సహించబోమని, ప్రజల నుంచి అందుతున్న ఫిర్యాదులను నిర్ణీత గడువులోగా నాణ్యతతో పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ ఎం నవీన్ అధికారులను ఆదేశించారు. ప్రతి శాఖ వారానికోసారి సమీక్ష నిర్వహించి, పెండింగ్ ఫిర్యాదులను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.సోమవారం ఉదయం కలెక్టరేట్లోని పీజీఆర్ఎస్ సమావేశపు మందిరంలో జాయింట్ కలెక్టర్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక – మీకోసం కార్యక్రమం నిర్వహించి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ మేరకు ఆయన ఇంచార్జ్ డిఆర్ఓ పి పోతురాజు, కెఆర్ఆర్సి ఎస్డిసి నీలకంటేశ్వరరెడ్డి, మెప్మా పీడీ సాయిబాబు, డీఎస్పీ శ్రీనివాసరావుతో కలసి ప్రజల విజ్ఞప్తులు స్వీకరించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, చాలా కాలంగా పీజీఆర్ఎస్ సమీక్షలు సక్రమంగా నిర్వహించకపోవడం వల్ల ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం చోటుచేసుకుంటోందన్నారు. ప్రతి శని, ఆదివారాల్లో సంబంధిత అధికారులు పిజిఆర్ఎస్ పోర్టల్ లో "యెట్-టు-వ్యూ"లో ఉన్న దరఖాస్తులను తప్పనిసరిగా పరిశీలించి సంబంధిత అధికారులకు కేటాయించాలని ఇప్పటికే పలుమార్లు సూచించినప్పటికీ, ఆదేశాలు అమలులో నిర్లక్ష్యం కనిపిస్తోందని అసంతృప్తి వ్యక్తం చేశారు. పంచాయతీరాజ్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, ఆర్డబ్ల్యూఎస్, ఆర్అండ్బీ, సర్వే అండ్ సెటిల్మెంట్ తదితర శాఖల్లో పెండింగ్ కేసులు ఆందోళన కలిగించే స్థాయిలో ఉన్నాయని చెప్పారు.ఫిర్యాదుల పరిష్కారంలో కేవలం సంఖ్య తగ్గించడం మాత్రమే కాకుండా నాణ్యతకు కూడా ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. పీజీఆర్ఎస్లో ఫిర్యాదులు అందుతున్న శాఖలన్నీ బాధ్యతాయుతంగా వ్యవహరించి నిర్ణీత గడువులోగా పరిష్కారం చూపాలని ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్లు, జిల్లా పంచాయతీ అధికారి, ఇంజినీరింగ్ అధికారులు తదితరులు తమ శాఖల్లో పెండింగ్లో ఉన్న ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించాలని జాయింట్ కలెక్టర్ సూచించారు.అర్జీలలో కొన్ని:* కృష్ణా జిల్లా కోడూరు మండలం ఉల్లిపాలెం గ్రామం 11, 12వ వార్డులలో నివసిస్తున్న సుమారు 150 మత్స్యకార కుటుంబాలు రాత్రివేళ చేపల వేటకు వెళ్లే సమయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, కొప్పునాతి జగన్నాథం ఇంటి నుంచి లింగన్నకోడు వంతెన వరకు సుమారు 500 మీటర్ల మేర విద్యుత్ స్తంభాలు, వీధి దీపాలు లేకపోవడంతో చీకటిలో ప్రమాదాలకు గురవుతున్నామని నడకుదిటి ఆంజనేయులు జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో సదరు రోడ్డుపై విద్యుత్ స్తంభాలు, వీధి దీపాలను తక్షణమే ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.* జిల్లా కలెక్టర్కు ఘంటసాల మండలం చాట్రవాని గూడెంకు చెందిన కుంపటి వరలక్ష్మి సమర్పించిన ఫిర్యాదులో, భర్త మరణానంతరం ఆయన రాసిచ్చిన వీలునామా ప్రకారం ఆస్తి పంపకాలు జరగడం లేదని పేర్కొన్నారు. ముఖ్యంగా తన ఐదుగురు కుమారులలో 3వ, 5వ కుమారులు సహకరించకుండా బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆస్తి వివాదాల కారణంగా కుటుంబంలో ఘర్షణలు చోటుచేసుకుంటున్నాయని, తనకు ప్రాణహాని ఏర్పడే అవకాశం ఉందని తెలిపి, వీలునామా ప్రకారం ఆస్తి పంపకాలు జరిగేలా చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ను కోరారు.కార్యక్రమంలో జెడ్పీ డిప్యూటీ సీఈవో డాక్టర్ ఆనంద్ కుమార్, డిపిఓ ధనలక్ష్మి, ఆర్ అండ్ బి ఈఈ లోకేశ్వరావు, డ్రైనేజీ శాఖ ఈఈ కిరణ్, ఎల్డిఎం రవీంద్రారెడ్డి, మత్స్య శాఖ అధికారి అయ్యా నాగరాజా, ఐసిడిఎస్ పిడి ఎంఎన్ రాణి, వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులు జ్యోతి రమణి, జె జ్యోతి, డిఎం అండ్ హెచ్ ఓ డా. యుగంధర్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.



# పెండింగ్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలి..




**మెస్ ఛార్జీలు ₹3000కి పెంచాలి**
**మచిలీపట్నం కలెక్టరేట్ వద్ద ఎస్ఎఫ్ఐ (SFI) భారీ నిరసన ధర్నా**
**డిమాండ్లు నెరవేర్చకుంటే విద్యాశాఖ మంత్రి కార్యాలయాన్ని ముట్టడిస్తాం**
**కృష్ణా జిల్లా కమిటీ హెచ్చరిక**

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి
రాష్ట్రంలో సుదీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల విద్యార్థుల మెస్ ఛార్జీలను ₹3000లకు పెంచాలని డిమాండ్ చేస్తూ భారత విద్యార్థి ఫెడరేషన్ (SFI) కృష్ణా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మచిలీపట్నం కలెక్టరేట్ ధర్నా చౌక్ వద్ద భారీ నిరసన ధర్నా నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కేంద్ర పిలుపులో భాగంగా చేపట్టిన ఈ నిరసనలో విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.విద్యార్థుల సమస్యలపై ఉక్కుపాదం తగదు: ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సమరంఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ కృష్ణా జిల్లా కార్యదర్శి సమరం మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. నారా లోకేష్ గారు తన 'యువగళం' పాదయాత్రలో విద్యా ర్థులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. విద్యా ర్థి సంఘాలు శాంతియుతంగా సమస్యలను అడుగుతుంటే, ఈ రాష్ట్ర ప్రభుత్వం పోలీ సుల ద్వారా అణిచివేసే ధోరణిని అవలంబించడం దుర్మార్గమని అన్నారురాబోయే రోజుల్లో విద్యార్థుల సత్తా ఏంటో ప్రభుత్వానికి రుచి చూపిస్తాం. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు ఇప్పటికైనా స్పందించి సమస్యలు తీర్చాలి. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలను ఉధృతం చేసి, అవసరమైతే విద్యాశాఖ మంత్రి కార్యాలయాన్ని ముట్టడిస్తాం."— సమరం (ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి)ఎస్ఎఫ్ఐ ప్రధాన డిమాండ్లు:ఫీజు బకాయిలు: రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలి.
మెస్ & కాస్మోటిక్ ఛార్జీలు: హాస్టల్ విద్యార్థుల మెస్ ఛార్జీలను ₹3000లకు పెంచడంతో పాటు, నిలిచిపోయిన కాస్మోటిక్ చార్జీలను విడుదల చేయాలి.జీవో నెం. 77 రద్దు: పీజీ విద్యార్థులకు నష్టం చేకూరుస్తున్న జీవో నెంబర్ 77ను తక్షణమే రద్దు చేసి, వారికి కూడా ఫీజు రీయింబర్స్మెంట్ వర్తింపజేయాలి.డిగ్రీ అడ్మిషన్లు: ఆలస్యం చేయకుండా డిగ్రీ అడ్మిషన్ల ప్రక్రియను వెంటనే ప్రారంభించాలి.DRO కి వినతిపత్రం సమర్పణధర్నా అనంతరం ఎస్ఎఫ్ఐ నాయకత్వ బృందం కలెక్టరేట్లో డీఆర్ఓ (DRO) పోతురాజు ని కలిసి విద్యారంగ సమస్యలు, విద్యార్థుల డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించి సమస్యలను సీఎం, విద్యాశాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. పాల్గొన్న నాయకులు, విద్యార్థులు:ఈ నిరసన కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కృష్ణా జిల్లా సహాయ కార్యదర్శి ఎమ్. హారిక, జిల్లా ఉపాధ్యక్షులు నాగేంద్ర, జిల్లా సహాయ కార్యదర్శి ఎండి. అమీర్, ఎస్ఎఫ్ఐ నాయకులు విజయ్, సాయినాథ్, గౌస్ మహమ్మద్, జగదీష్, పి. తారక్, శ్రీకాంత్లతో పాటు పెద్ద సంఖ్యలో ఎస్సీ, బీసీ హాస్టల్ విద్యార్థులు మరియు డిగ్రీ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.


Printed by Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at and published at DOOR NO. 19-4-378, S T V NAGAR, NEAR OLD TVS SHOW ROOM, OPPOSITE TIRUPATHI (URBAN) editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .PRGINo. "APTEL/25/A2316,Phone No. Cell : 9502116677

# బిజెపి ఆధ్వర్యంలో శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి

## నూజివీడు పట్టణ కార్యవర్గ సమావేశం



**ప్రజాభూమి ప్రతినిధి–నూజివీడు**

జనసంఘ్ వ్యవస్థాపకులు, బిజెపి సిద్ధాంతకర్త డాక్టర్ శ్యామ ప్రసాద ముఖర్జీ 125 వ జయంతి ఉత్సవాలను భారతీయ జనతా పార్టీ శ్రేణులు నూజివీడులో ఘనంగా నిర్వహించారు. సోమవారం బిజెపి సీనియర్ నాయకుడు, పట్టణ పార్టీ కార్యనిర్వాహక కన్వీనర్ మల్లెపూడి రాజశేఖర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖర్జీ చిత్ర పటానికి పార్టీ నాయకులు పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతు దేశ సమగ్రత, సమైక్యత కోసం ప్రాణ త్యాగం చేసిన మహనీయుడు ముఖర్జీ అని కొనియాడారు. అయన ఆశయానికి అనుగుణంగా 370 ఆర్టికల్ ని రద్దు చేసి జమ్ము కాశ్మీర్ భారత్ లో అంతర్భాగం చేసిన ఘనత ప్రధాని నరేంద్ర మోదీ కి దక్కుతుందన్నారు. మూఢ నమ్మకాలు, సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు నడిపిన అదర్శప్రాయుడని రాజశేఖర్ కొనియాడారు. బిజెపి పట్టణ కార్యవర్గ సమావేశం పోలింగ్ బూత్ స్థాయిలో సంస్థాగత నిర్మాణం దిశగా బూత్ కమిటీలను ఏర్పాటుచేయాలనీ రాజశేఖర్ పార్టీ శ్రేణులను కోరారు. సోమవారం జరిగిన బిజెపి పట్టణ కార్యవర్గ సమావేశానికి అయన అధ్యక్షత వహించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేయటానికి సంసిద్ధులై ఉండాలని కోరారు. సర్ కార్యక్రమంలో పార్టీ నాయకులు విస్తృతంగా పాల్గొనాలని సూచించారు. సమావేశంలో బిజెపి మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపూడి రాజశేఖర్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బోను అప్పారావు, శివరాజు వసుంధరదేవి, కొండయ్య సత్రం చైర్మన్ మాటూరి ప్రసాద్, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మాగంటి వాసు మాస్టారు, ఓబీసీ జిల్లా మీడియా కన్వీనర్ మానూరు ప్రసాద్, ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు టీ. రాజేంద్రప్రసాద్, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యురాలు రాయపాటి లీలా విజయ జ్యోతి, పట్టణ ప్రధాన కార్యదర్శులు దద్దనాల రవికిషోర్, దోసపాటి మల్లిఖార్జున జగదీష్, ఉపాధ్యక్షులు అంబటి మల్లేశ్వరావు, సాయిన సత్య నారాయణ, దూస సూర్యనారాయణ, కార్యదర్శి చాట్రాతి సూర్య ప్రకాష్ కుమార్, మైనార్టీ మోర్చా అధ్యక్షుడు షేక్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ఉప ప్రధాని బాబు జగజ్జీవన్ రామ్ వర్ధంతి

**ప్రజాభూమి ప్రతినిధి–నూజివీడు**



నూజివీడు రాష్ట్ర మంత్రివర్యులు కొలుసు పార్థ సారధి క్యాంపు కార్యాలయంలో మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ దేశంలో దీర్ఘకాలం 30 సంవత్సరాలు కేంద్ర మంత్రి గా చేసిన నాయకుడు బాబు జగ్జీవన్ రామ్ అన్నారు. ఆనాడు కేంద్రంలో వ్యవసాయ, కార్మిక, రక్షణ శాఖ మంత్రిగా పనిచేసి ఎన్నో సంస్కరనలు తెచ్చిన గొప్ప నాయకుడు జగ్జీవన్ రామ్ అని అన్నారు. ఆనాడు కార్మికులకు పని గంటలు 12 గంటల నుండి 8 గంటలుగా తీర్చిదిద్దిన గొప్పనాయకుడని గుర్తుచేశారు. ఆనాడు అంటరాని తనం అస్పృశ్యతను ఎదుర్కొని ఉన్నత చదువులు చదివి ఉన్నత పదవులు చేపట్టిన జగ్జీవన్ రామ్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఆనాడు ప్రభుత్వం ఇచ్చే స్కాలర్ షిప్ ను వదులుకొని మెరిట్ తో ఉన్నత చదువులు చదివిన వ్యక్తి జగ్జీవన్ రామ్ అన్నారు. అంబేద్కర్ యొక్క ఆశయాలు ఆలోచనలు ముందుకు తీసుకెళ్లి ప్రభుత్వంలో అనేక సంస్కరణలు అమలు చేసి బడుగు బలహీన వర్గాలకు ఆశా జ్యోతిగా నిలిచిన గొప్ప నాయకుడు జగజ్జీవన్ రామ్ అన్నారు. ఆయన ఆశయాలు ఆలోసనలు నెరవేరాలంటే దళితులంతా ఉన్నత చదువులు చదివి ఉన్నత పదవులు ఉన్నత ఉద్యోగాలు సాధించాలని కోరారు. దళితులంతా ఆర్థికంగారాజకీయంగా ఎదిగినప్పుడే ఆయన కల నెరవేరుతుందన్నారు. నేడు కూటమి ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు అనేక సంక్షేమ ఆర్థిక పథకాలు అందిస్తుందని వాటిని అందరూ అందిపుచ్చుకోవాలని కోరారు. దళితులు తలెత్తుకొని జీవించేలా ఎన్నో సంస్కరణలు తెచ్చిన గొప్ప నాయకుడన్నారు. ఎస్,సి, సబ్ ప్లాన్ కు సహకరించిన తెలుగుదేశం పార్టీని మీరంతా ఎన్నడూ మర్చిపోకూడదని అండగా నిలవాలని తెలిపారు. బాబుజగ్జీవన్ రామ్ అంటే ఆయన ఆశయాలు ఆలోసనలు సంస్కరణలు మనకు స్ఫూర్తినిచ్చే దిక్సూచి అన్నారు. ఆయన ఆలోసన, ఆశయాలు నెరవేర్చినప్పుడే ఆయనకు మనం ఇచ్చే గొప్ప నివాళి అన్నారు. నియోజకవర్గములో కూటమి ప్రభుత్వంలో దళితులంతా తలెత్తుకొనిజీవిస్తున్నారన్నారు. దళితుల అంటేనే ప్రేమ నమ్మకం, విశ్వాసానికి మారు పేరని పేర్కొన్నారు. మీ హక్కులు మీ వాటా మీకు ఇవ్వమని బ్యాంకులను ప్రశ్నించే విదంగా మీరంతా కలిసి మెలిసి పోరాడాలని అన్నారు. నియోజకవర్గ ములో ఏ ఒక్క పేదవాడికి ఏదైనా సమస్య వస్తే కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళలు, దళిత సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### ర్యాలి జగన్మోహని కేశవ స్వామి గోపాలస్వామి అన్నదాన పథకానికి రూ.10,116 విరాళం

**ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట.**

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలోని శ్రీ జగన్మోహిని కేశవ ఙ గోపాల స్వామి వారి దేవస్థానంలో జరుగుచున్న అన్నదాన పథకానికి భక్తులు ఉదారంగా విరాళం అందజేశారు. తాడేపల్లి వాస్తవ్యులు కల్లం శేషారెడ్డి–పద్మావతి దంపతులు, జొన్నల శ్రీనివాసరెడ్డి–లక్ష్మి దంపతులు స్వామివారిని దర్శించుకుని, అన్నదాన పథకానికి చెరొక రూ.5,058 చొప్పున మొత్తం రూ.10,116 విరాళంగా సమర్పించారు. ఈ సందర్భంగా దేవస్థానం అధికారులు దాతలకు వేద ఆశీర్వచనం చేయించి, శ్రీ స్వామివారి శేషవస్త్రంతో సత్కరించారు.

### ప్రపంచ సంక్రమిత వ్యాధుల దినోత్సవం సందర్భంగా

# జీలుగుమిల్లిలో ఉచిత రాబీస్ టీకాల కార్యక్రమం

**ప్రజా భూమి ప్రతినిధి–జీలుగుమిల్లి**



జూలై 6న ప్రపంచ సంక్రమిత వ్యాధుల దినోత్సవం సందర్భంగా జీలుగుమిల్లి ప్రాంతీయ పశు వైద్యశాలలో పెంపుడు జంతువులకు ఉచిత రాబీస్ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డా. ఎం. సాయి బుచ్చారావు, సహాయ సంచాలకులు (పశు సంవర్ధక శాఖ), రైతులు మరియు పెంపుడు జంతువుల యజమానులకు సంక్రమిత వ్యాధులపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ "చికిత్స కన్నా నివారణే మేలు" అనే సందేశాన్ని ప్రజలకు అందించారు. పశువుల పెంపకంలో సరైన యాజమాన్య పద్ధతులు పాటించడం, సమతుల్యమైన మేత అందించడం, కాలానుగుణంగా వ్యాధి నిరోధక టీకాలు వేయించడం ద్వారా పశువుల ఆరోగ్యాన్ని సంరక్షించడమే కాకుండా, పశువుల నుంచి మనుషులకు సంక్రమించే రాబీస్ వంటి ప్రమాదకర వ్యాధులను నివారించవచ్చని వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో జంతు–మానవ ఆరోగ్య పరిరక్షణకు సంబంధించిన "వన్ హెల్త్" పై అవగాహన పెంపొందించబడింది. అదేవిధంగా, జీలుగుమిల్లిలో లైవ్‌స్టాక్ అసిస్టెంట్‌గా సేవలందించిన శ్రీ ఎన్. రాజుకు జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ ( జే ఈ ఓ)గా పదోన్నతి లభించి పశ్చిమ గోదావరి జిల్లాకు బదిలీ అయిన సందర్భంగా సిబ్బంది, రైతులు కలిసి ఘనంగా వీడ్కోలు పలికారు. ఆయన అందించిన సేవలను కొనియాడుతూ, నూతన బాధ్యతల్లో మరింత ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, శ్రీ రత్నకుమార్, అమ్ములు, రాజు, భవాని, రైతులు జగబతుల సత్యనారాయణ, పనికుమార్, వేంద్ర రమేష్, నాగేశ్వరరావు, గంగాధర రెడ్డి తదితరులు మరియు పశు సంవర్ధక శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యానికి తావు లేకుండా వ్యవహరించాలి

## జె. సి:వైకోమ్ నైదియాదేవి

**ప్రజాభూమి ప్రతినిధి–అమలాపురం**



అర్జీల పరిష్కారంలో నాణ్యత, జవాబుదారీతనంపై దృష్టి పెట్టి నిర్లక్ష్యానికి తావు లేకుండా అధికారులు వ్యవహరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ వైఖోశీ నైదియాదేవి అన్నారు. సోమ వారం స్థానిక కలెక్టరేట్ నందు నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్, డి.ఆర్.ఓ. వి. సుబ్బారావు, ఎస్. డి. సి. అచ్చుత కుమారి, డి. ఆర్. డి. ఎ. పి.డి.టి. రాంబాబులు, అర్జీ దారుల నుండి సుమారుగా 225 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రజల సంతృప్తే అధికారుల పనితీరుకు అసలైన గీటు రాయని, సేవల నాణ్యతే సుపరిపాలనకు సరైన ప్రామాణికమని ఆమె స్పష్టం చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో అధికారులు జవాబు దారీతనంతో వ్యవహరించాలని, నిర్లక్ష్యం లేదా బాధ్యతా రాహిత్యం కనబరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమానికి ముందు శాఖల వారీగా అర్జీల పరిష్కారంపై సమీక్ష నిర్వహించి, అందిన దరఖాస్తులు, పరిష్కరించిన అర్జీలు, పరిష్కార నాణ్యత తదితర అంశాలను పరిశీలించారు. ప్రతి అర్జీని నిర్దేశిత గడువులోగా పరిష్కరించేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మరింత పారదర్శకంగా, ప్రజాస్నేహపూర్వకంగా తీర్చిదిద్దేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలన్నారు. ఫిర్యాదు పరిష్కారం అనంతరం జిల్లా స్థాయి అధికారులు స్వయంగా ఫిర్యాదుదారులతో మాట్లాడి సమస్య పరిష్కారంపై వారి అభిప్రాయాలను తెలుసుకోవాలని సూచించారు. ఫిర్యాదుల పరిష్కార నాణ్యతపై పూర్తి బాధ్యత సంబంధిత అధికారులదేనని స్పష్టం చేశారు. అదే సమస్యపై మళ్లీ మళ్లీ అర్జీలు రాకుండా శాశ్వత పరిష్కారాలపై దృష్టి పెట్టాలని సూచించారు. ప్రజలతో వ్యవహరించే ప్రతి అధికారి మర్యాద కూడా నిబద్ధతతో పనిచేయాలని, ప్రజల విశ్వాసాన్ని పెంపొందించే విధంగా సేవలు అందించడం ప్రభుత్వ యంత్రాంగం ప్రధాన బాధ్యత అన్నారు. ప్రతి అర్జీని నాణ్యతతో, గడువులోగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆమె అధికారులను ఆదేశించారు. అర్జీలు రీఓపెన్ కాకుండా నాణ్య మైన పరిష్కారం చూపాలన్నారు. పిజిఆర్ఎస్ మరియు రెవెన్యూ క్లినిక్ ద్వారా అందిన అర్జీలు పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాల న్నారు. అర్జీదారులు కార్యాలయాలు చుట్టూ తిరగ కుండా, వారికి సంతృప్తి కలిగే విధంగా నాణ్యమైన పరిష్కారం చూపాలని పేర్కొన్నారు. ఏదైనా కారణంగా ఫిర్యాదు పరిష్కారం సాధ్యం కాకపోతే, దానికి గల కారణాలను లబ్ధిదారులకు అర్థమయ్యే విధంగా ఎండార్స్మెంటు ఇవ్వాలని సూచించారు. ప్రజా సమస్యలు పరిష్కా రంలో ఎటువంటి నిర్లక్ష్యం చూపకూడదని, సమస్యలు పరిష్కారంలో ఆలస్యం జరిగితే సంబంధిత అధికారులకు శాఖాపరమైన చర్యలు తప్పవన్నారు. అమరావతి ఛాంపియన్షిప్ 2026 ప్రచార పత్రికను ఆమె ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిఎస్డివో ఆర్. రుద్ర జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్యాన్ని కాపాడుకోవడానికి పరిసరాల పరిశుభ్రత కీలకం

- ఈ కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములై తమ కర్తవ్యాన్ని నిర్వహించాలి.
- కొత్తపేటలో పారిశుధ్య నిర్వహణకు రిక్షాలను అందజేసిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.

**ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట**



ప్రజారోగ్యాన్ని, పరిసరాల పరిశుభ్రతను, గ్రామాల్లో పారిశుధ్యాన్ని మెరుగుపరిచి స్వచ్ఛ కొత్తపేట నియోజకవర్గంగా మార్చే లక్ష్యంతో పని చేస్తున్నట్లు ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు. సోమవారం కొత్తపేట గ్రామ పంచాయతి కార్యాలయం వద్ద భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా కొత్తపేట మండలంలో అవిడి –2, బిళ్ళకుర్రు –1, గంటి – 1, ఖండ్రిగ –1, కొత్త పేట–2, మోడేకుర్రు – 2, పలివెల – 1 గాను 10 రిక్షాలు, డస్ట్ బిన్ లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో తడి చెత్త, పొడి చెత్త సేకరణ, హానికర వ్యర్థాలు, ప్రమాదకర వ్యర్థాలు పేరుకుపోకుండా శానిటేషన్ నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు ఎమ్మెల్యే తెలిపారు. తద్వారా ప్రజారోగ్య రక్షణకు కృషి చేస్తున్నామన్నారు. పారిశుధ్య నిర్వహణలో భాగస్వాములు అవుతున్నవారందరినీ అభినందించారు. అధికారులతో కూడా చర్చించడం జరిగిందని, బ్యాటరీ ఆపరేటెడ్ హైడ్రాలిక్ ఈ ఆటోలు కనీసం 50 ఆటోలు అయినా నియోజకవర్గంలోని గ్రామాలకు సమకూర్చాలని నిధులు కోరడం జరిగిందన్నారు. కేవలం పారిశుధ్య నిర్వహణ అనేది అధికారుల బాధ్యత మాత్రమే కాదు మా బాధ్యత కూడా ఉంది అని అందరూ ఇందులో భాగస్వామ్యం కావాలన్నారు. సొంత ఇంటిని శుభ్రం చేసుకున్నట్లుగా వీధి నుంచి మొదలు పెట్టి గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకుంటామన్న దృక్పథం రావాలన్నారు.

# ఏజెన్సీ ఆదివాసీల అవస్థలు పాలకులకు కనిపించవా?

## వైస్ ఎంపీపీ కొమరం పెంటయ్య ఆగ్రహం




**ప్రజా భూమి ప్రతినిధి–కూనవరం**

పోలవరం జిల్లా కూనవరం మండలంలోని మార్త శ్రీరామమూర్తి భవనంలో నిర్వహించిన సమావేశంలో వైస్ ఎంపీపీ కొమరం పెంటయ్య మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లోని ఆదివాసీల సమస్యలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. కుటూరు పంచాయతీ పరిధిలోని కారుమాను కొండ గ్రామానికి చెందిన చంద్రు లక్ష్మణ్ రెడ్డి కుమార్తె చంద్రు సమ్మక్క ప్రియ (18) పాము కాటుకు గురై ప్రాణాపాయ స్థితిలో ఉన్నప్పటికీ, గ్రామానికి సరైన రహదారి లేక డోలీ మోతలతో 7 కిలోమీటర్ల దూరంలో ఉన్న కూటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించాల్సిన పరిస్థితి నెలకొనడం అత్యంత దురదృష్టకరమని అన్నారు. ఇది పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. ఒకవైపు ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధి పేరుతో వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నామని ప్రభుత్వం ప్రకటిస్తుండగా, మరోవైపు క్షేత్రస్థాయిలో ఆదివాసీల జీవన పరిస్థితుల్లో ఎలాంటి మార్పు కనిపించడం లేదని అన్నారు. అభివృద్ధి పేరుతో నిధులు దుర్వినియోగం అవుతున్నాయని, గిరిజనుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆదివాసీలకు కేటాయించిన నిధులను పూర్తిగా వారికే వినియోగించి, గ్రామాల్లో రహదారులు, విద్యుత్, మంచినీటి సౌకర్యం, వైద్యం, విద్య వంటి మౌలిక వసతులు కల్పించి అభివృద్ధి బాటలో నడిపించాలని డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో సీపీఎం పార్టీ ప్రజాప్రతినిధులు పెద్దర్కూర్ ఎంపీటీసీ అమ్మాజీ, చుచి రేవుల గూడెం ఎంపీటీసీ జయసుధ, కుటూరు మాజీ సర్పంచ్ వెంకమ్మ, పెద్దర్కూర్ మాజీ సర్పంచ్ నాగమణి, లింగాపురం మాజీ సర్పంచ్ సోడి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

### బాబు జగ్జీవన్ రామ్‌కు ఘన నివాళులు

**ప్రజా భూమి ప్రతినిధి–ఆగిరిపల్లి**



ఆగిరిపల్లి బస్టాండ్ సెంటర్‌లో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 40వ వర్ధంతి సందర్భంగా జగ్జీవన్ రామ్ యువసేన ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు బాబు జగ్జీవన్ రామ్ సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతికి చేసిన సేవలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో భట్టుమర్తి జయరాజు, బొబ్బర్ల ఆశీర్వాదం, చౌటుపల్లి సురేష్, ఐ.వి రవికుమార్, చౌటుపల్లి విక్టర్ బాబు, ఎమ్మార్పీఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ భట్టుమర్తి రాము, ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి బొబ్బర్ల సురేష్ దొండపాటి ప్రేమానందం టీ నరేష్ మరియు జగజ్జీవన్ రామ్ యువసేన తదితరులు పాల్గొన్నారు.

### ఏలూరు పార్లమెంట్ నుంచి 2,423 జనసేన సారథుల దరఖాస్తులు కేంద్ర కార్యాలయానికి తరలింపు



**ప్రజా భూమి ప్రతినిధి–ఏలూరు**

జనసేన పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచనల మేరకు నిర్వహించిన "జనసేన సారథుల సమాచార కమిటీ" దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ఏలూరు పార్లమెంట్ పరిధిలో విజయవంతంగా పూర్తైంది. ఏలూరు పార్లమెంట్ అబ్జర్వర్ బత్తుల బలరామకృష్ణ నేతృత్వంలో ఏడు నియోజకవర్గాల నుంచి రికార్డు స్థాయిలో వచ్చిన 2,423 దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేసి, సీల్ చేసిన బాక్సుల్లో భద్రపరిచి కేంద్ర కార్యాలయానికి తరలించారు. ఈ సందర్భంగా దరఖాస్తుల స్వీకరణ, నమోదు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించిన కమిటీ సభ్యులు, ఐటీ విభాగం సిబ్బందిని శ్రీ బత్తుల బలరామకృష్ణ అభినందించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు రెడ్డి అప్పలనాయుడు, కరాటం సాయి, మేక ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

### బాబూ జగ్జీవన్ రామ్ ఆశయాలే స్ఫూర్తి అరుంధతి యువజన సంక్షేమ సంఘం



**ప్రజా భూమి ప్రతినిధి–జీలుగుమిల్లి**

జీలుగుమిల్లి మండలం దర్భగూడెం గ్రామంలో సామాజిక న్యాయ సాధనకు, అణగారిన వర్గాల అభ్యున్నతికి జీవితాంతం కృషి చేసిన మహనీయుడు డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అరుంధతి యువజన సంక్షేమ సంఘం ప్రెసిడెంట్ కలపాల రాము , బాబూ జగ్జీవన్ రామ్ యూత్ ప్రెసిడెంట్ ఆదూరి రాంబాబు సభ్యులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన సేవలను స్మరించుకుంటూ మౌనం పాటించారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ , కుల వివక్ష లేని సమాజ నిర్మాణం, సమాన హక్కులు, సామాజిక న్యాయం కోసం డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ చేసిన కృషి భావితరాలకు ఆదర్శమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని, యువత సమాజ సేవలో ముందుండి బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, ప్రజలు పాల్గొని మహనీయుడికి ఘనంగా నివాళులర్పించారు.

### ముందస్తు వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలి

**ప్రజాభూమి ప్రతినిధి–వి.ఆర్.పురం.**



రాబోయే మూడు రోజుల్లో భారీ వర్షాలు పడతాయని వాతావరణ హెచ్చరికలు వస్తున్నాయి కనుక, తక్షణమే కూటమి ప్రభుత్వం ముందస్తు వైద్యైబిరాలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పిస్తే బాగుంటుందని చిన్న మట్టపల్లి మాజీ సర్పంచ్ పిట్ట రామారావు, ఎస్టీ సెల్ అధ్యక్షుడు కోటం జయరాజు సోమవారం ఒక ప్రకటనలో సూచించారు. వర్షాలు వల్ల డెంగ్యూ జ్వరాలు, టైఫాడ్, మలేరియా వంటివి రాకుండా గ్రామాల్లో బ్లీచింగ్ చల్లించి, అలాగే దోమతెరలు ప్రజలకు ముందస్తుగా ఇస్తే, దోమల బారి నుండి ప్రజలను కొంత వరకైనా ఆరోగ్య సమస్యలు రాకుండా ముందస్తు జాగ్రత్త పాటిస్తారని, అందుకే ఎలాంటి ఆరోగ్య సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలిని ఈ కూటమి ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు.

## జివో 369 రద్దు కోరుతూ దస్తావేజు లేఖర్లు ఆందోళన.



ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం.

పట్టణంలో స్థానిక సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్ద ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దస్తావేజు లేఖర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో లేఖర్లు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈమేరకు సోమవారం రామచంద్రపురం పట్టణంలో గల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. దివంగత ఎన్టీఆర్ ప్రభుత్వ హయాం నుంచి దస్తావేజు లేఖర్ల పరిస్థితి అగమ్యగోచరంగానే ఉందని, ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా తమపై ఆంక్షలు విధించింది తమ ఆర్థిక మూలాలు దెబ్బ తినే జీవో తీసుకొచ్చి లేఖర్ల పొట్టకొట్టే ప్రయత్నం చేస్తున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజల ఆస్తులకు భద్రత కల్పించాలని, రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాలను ఏర్పాటు చేయొద్దని ,రిజిస్ట్రేషన్ శాఖ ప్రైవేట్ పరం చేయొద్దని, జీవో నెంబర్ 396 రద్దు చేయాలని, లేఖర్ల వ్యవస్థ పునరుద్ధరించాలని దస్తవేజు లేఖలు డిమాండ్ చేశారు. దస్తావేజు లేఖర్లు మాట్లాడుతూ తమకు జీవ ఉపాధిగా ఉంటున్న దస్తావేజు లేకర్లు వృత్తిని ప్రైవేటుపరం చేసి మాకు పొట్ట కొట్ట వద్దని, లేకర్లు జీవితాలు వీధిన పాలు చేయొద్దని, రాష్ట్రంలో లక్షలాదిమంది దస్తావేజు లేకర్లు వృత్తితో జీవిస్తున్నారని అన్నారు. ఈకార్యక్రమంలో దస్తావేజు లేఖర్లు, స్టాంప్ వెండర్లు,డిటిపి ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## రామచంద్రపురం పట్టణంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం

రామచంద్రపురం పట్టణ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ చొరవతో మంజూరైన రూ. 25 లక్షలతో 6 అభివృద్ధి పనులకు ఆయన తండ్రి వాసంశెట్టి సత్యం, మున్సిపల్ కమిషనర్ కె వి ఆర్ ఆర్ రాజు, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ లు సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మంత్రి సుభాష్ రామచంద్రపురం పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల్లోనే సుమారు రూ.60 కోట్లతో పట్టణంలో రహదారులు, సీసీ డ్రైన్లు, పారిశుద్ధ్య వసతులు, ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులు చేపట్టి పట్టణ రూపురేఖలను మార్చివేశామని తెలిపారు. ప్రస్తుతం ప్రారంభించిన పనులు పూర్తయితే ఆయా వార్డుల ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం, వర్షపు నీటి పారుదల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం నెరవేరుస్తూ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతోందన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ డి ఈ శ్రీకాంత్, పట్టణ టిడిపి అధ్యక్షులు ఉండవల్లి శివ, కూటమి పార్టీ ముఖ్య నాయకులు, మున్సిపల్ అధికారులు, స్థానిక ప్రజలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేదమంత్రాల సాక్షిగా..
## లోవ క్షేత్రంలో రాజగోపుర శిఖర ప్రతిష్ఠా వేడుకలు ప్రారంభం..





ప్రజాభూమి ప్రతినిధి-తుని

ప్రముఖ పుణ్యక్షేత్రమైన లోవ గ్రామంలో వేంచేసియున్న శ్రీ తలుపులమ్మ అమ్మవారి దేవస్థానంలో సుమారు 108 దేవీ అవతారముల విగ్రహములతో నూతనంగా నిర్మించిన ఐదు అంతస్తుల రాజగోపురంపై శిఖర ప్రతిష్ఠా కార్యక్రమములు స్మార్తాగమయోక్తంగా, అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆలయ ఈఓ పి. విశ్వనాథ రాజు, ధర్మకర్తల మండలి అధ్యక్షులు పెంటకోట భాస్కర సత్యనారాయణ మరియు పాలకవర్గ సభ్యుల ఆధ్వర్యంలో సోమవారం విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనం, కంకణ ధారణ, పంచగవ్యప్రాశన, మండపారాధనలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. రాజగోపురంపై ప్రతిష్ఠించే 9 కలశాలకు ప్రత్యేక పూజలు చేసి, అగ్నిప్రతిష్ఠాపన, క్షీరాధివాసం, జలాధివాస ఘట్టాలను పూర్తి చేశారు.మంగళవారం ఆలయంలో మండపారాధనలు, శిఖర యంత్ర హవనములు, విశేష హోమములు జరగనుండగా.. బుధవారం (08-07-2026) ఉదయం గం. 09:55 నిమిషాలకు ప్రధాన ఘట్టమైన శిఖర కలశ స్థాపన కార్యక్రమం జరుపనున్నారు. వేదమంత్రాల ఘోషతో లోవ క్షేత్రం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకోగా, భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుంటున్నారు. భక్తులందరూ ఈ మహోత్సవానికి విచ్చేసి తరించాలని ఆలయ కమిటీ పిలుపునిచ్చింది.

## పైడిమెట్ట జగ్జీవన్ సమైక్య ఆధ్వర్యంలో బాబూజీ కి ఘన నివాళి



ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి

సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న దళిత నేత, భారత దేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా పైడిమెట్ట జగ్జీవన్ రామ్ సమైక్య సభ్యులు పైడిమెట్ట జంక్షన్ లో ఉన్న బాబూజీ విగ్రహానికి పూల మాలను వేసి ఘనంగా నివాళులు అర్పించారు. గ్రామ పెద్దలు డి డి రావు, కొడమంచిలి చంద్రశేఖర్, కొప్పాక రాజు, డా జె వి ప్రమోద్ కుమార్, గెడ్డం గణేష్, కొల్లి చినబాబు తదితరులు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య పోరాటంలో జగ్జీవన్ రామ్ పాత్రను, కేంద్ర మంత్రిగా అయన చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు.

# పోలవరం పేరుతో రైతుల నెత్తి మీద పెనుబారం

- దేవుడు కరుణించిన ప్రభుత్వం కరుణించడం లేదు..
- గత ప్రభుత్వంలో రైతులకు ఇచ్చిన పథకాలు నేటి ప్రభుత్వంలో ...




ప్రజా భూమి ప్రతినిధి-కూనవరం

చింతూరు సబ్ డివిజన్ పరిధిలో ఉన్న నాలుగు పోలవరం ముంపు మండలాల రైతులకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి పోలవరం నిర్మాణం కోసం భూములు ఇచ్చిన రైతులకు ఒక వరాన్ని ప్రకటించడం జరిగింది. పోలవరం నిర్మాణం పూర్తయ అంతా వరకు ఎవరి పొలాలు వారు చేసుకోవాలని వారికి ప్రభుత్వము నుండి అందే ప్రతి సబ్సిడీని రైతులకు అందించాలని ఆనాడు వారు తెలియజేశారు ఈరోజు వారి మాటను పక్కనపెట్టి నేడు రైతులకు పోలవరం శాపంగా మారనున్నది వివరాల్లోకి వెళితే దేముడు రైతులకు సరైన సమయంలో వర్షాలు లేక తీవ్ర ఎండలతో సతమతమవుతున్న రైతులకు కొంత పోరాటం కల్పించే విధంగా ఇప్పుడిప్పుడే వర్షాలు పడటంతో రైతులు కంటిలో ఆనంద భాష్యవలు కనిపిస్తున్నాయి అలా అని వ్యవసాయ శాఖ కార్యాలయానికి వెళ్లి విత్తనాలు ఎరువులు వ్యవసాయ పరికరాల అడిగితే భూమి ఎవరి పేరు మీద అయితే పాస్ పుస్తకం అడంగల్ ఫానిలో ఎవరి పేరైతే ఉంటుందో వారు వచ్చి తాంబు వేస్తేనే వారికి విత్తనాలు ఎరువులు సబ్సిడీ యంత్రాలు అందుతాయని వ్యవసాయ శాఖ అధికారులు తెలియజేస్తున్నారు ముంపు ప్రాంతంలో సుమారు 60 శాతం పోలవరం పరిహారం పొంది ఉన్న పొలాలు ఉన్నాయి అవి కాకుండా మిగతా 40 శాతం తాతలు తండ్రులు పేర్లు మీద ఉన్నాయి వారు ప్రస్తుతం భూమి మీద లేరు అయినా 1/70 పేరుతో ఎవరి పట్టా పాస్ పుస్తకాలు పేర్లు మార్పులు జరగలేదు ఇప్పుడు చనిపోయిన వారు వచ్చి తంబు వేస్తేనే వ్యవసాయానికి సంబంధించిన అన్ని సబ్సిడీలు వ్యవసాయ రుణాలు అన్నదాత సుఖీభవ అన్నీ కూడా అందుతాయి మరి వారిని చనిపోయిన వారిని ఎలా తీసుకురావాలి కనుక అధికారులు స్పందించి పోలవరం ముంపులో ఉన్న ప్రతి భూమికి ఉన్న రైతులు ఎవరు పంట వేస్తున్నారు వారిని గుర్తించి ప్రతి ఒక్కరికి విత్తనాలు ఎరువులు వ్యవసాయక యంత్రాలు అందించాలని సంబంధిత అధికారులను అలాగే గత ప్రభుత్వంలో అందిన పథకాలు నేటి ప్రభుత్వంలో ఇబ్బందులు నేడు ఎందుకు వస్తున్నాయని అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు కావున కూటమి ప్రభుత్వ ప్రజాప్రతినిధులు నాయకులు చొరవా తీసుకుని ప్రతి రైతుకు ప్రభుత్వం నుండి వచ్చే అన్ని సబ్సిడీలు అన్ని అందే విధంగా చూడాలని రైతులు కోరుకుంటున్నారు .

# రామచంద్రపురం పట్టణంలో కుక్కలకు ఉచిత ర్యాబిస్ టీకాలు.

ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం.

ప్రపంచ జోనోసిస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని రామచంద్రపురం పశువైద్యశాలలో సోమవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జంతువుల నుంచి మనుషులకు సంక్రమించే వ్యాధులపై ప్రజల్లో చైతన్యం పెంపొందించడం, ర్యాబిస్ వంటి ప్రాణాంతక వ్యాధులను నివారించడంపై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని వక్తలు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అమలాపురం ఉపసంచారకులు డాక్టర్ ఎన్. అనిత హాజరై ర్యాబిస్ అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రజారోగ్య పరిరక్షణలో పశువైద్య శాఖ నిర్వహిస్తున్న సేవలు అభినందనీయమని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ అధినేత వాసంశెట్టి సత్యం, జనసేన నియోజకవర్గ ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారుఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ పెంపుడు కుక్కలు, పిల్లులు వంటి జంతువులకు తప్పనిసరిగా ర్యాబిస్ నివారణ టీకాలు వేయించాలని, జోనోసిస్ వ్యాధులపై ప్రతి కుటుంబానికి అవగాహన ఉండాలన్నారు.ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం, పశువైద్య శాఖ చేపడుతున్న కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ సహకరించాలి. అవగాహనతోనే ర్యాబిస్ వంటి ప్రాణాంతక వ్యాధులను పూర్తిగా నివారించగలం అని అన్నారు.కార్యక్రమంలో భాగంగా రామచంద్రపురం పశువైద్యశాలలో సుమారు 80 కుక్కలకు ఉచితంగా ర్యాబిస్ నివారణ టీకాలు వేశారు. ర్యాబిస్ వ్యాధి నివారణకు టీకాలే శాశ్వత రక్షణ అని పశువైద్య నిపుణులు వివరించారు.ఈ కార్యక్రమంలో, పశువైద్యులు ఒ.రామకృష్ణ, జి. విజయదుర్గ,టిడిపి పట్టణ అధ్యక్షులు ఉండవల్లి శివ, పారావెటర్నరీ సిబ్బంది, పశుసంవర్ధక సహాయకులు, శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




### రాష్ట్రాన్ని అనుచర గణానికి దత్తత చేసేశారు..

# జగన్ పై యనమల రామకృష్ణుడు నిప్పులు చెరిగారు

ప్రజాభూమి ప్రతినిధి-తుని

'ఒక్క అవకాశం' అనే నినాదంతో అధికారంలోకి వచ్చిన వైఎస్ జగన్మోహన్ రెడ్డి, రాష్ట్రాన్ని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి, తన అనుచర గణానికి దత్తత చేసేశారని మాజీ ఆర్థిక మంత్రి, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు తీవ్రంగా ఆరోపించారు. తూర్పుగోదావరి జిల్లా తేటగుంట క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్ విధానాలపై నిప్పులు చెరిగారు. ఎన్నికలకో నినాదం ఎత్తుకునే జగన్ చెప్పే కాకమ్మ కబుర్లను నమ్మే స్థితిలో ప్రజలు ఎవరూ సిద్ధంగా లేరని, ఆయన అరాచక పాలనను చూసే గత ఎన్నికల్లో వైసీపీని ప్రజలు ఘోరంగా ఓడించారని



పేర్కొన్నారు. ఆనాడు మూడు రాజధానుల జపం చేసినప్పుడే జగన్ కు రాజకీయ పతనం ప్రారంభమైందని, ఇక వైసీపీకి నూకలు చెల్లినట్లేనని ఎద్దేవా చేశారు. ప్రస్తుతం నిస్సహాయ స్థితిలో ఉన్న జగన్మోహన్ రెడ్డికి రాజకీయ భవిష్యత్తు ఉండబోదన్నారు.ఒకవైపు రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా పారిశ్రామికవేత్తలను బెదిరిస్తూ ఏపీ అభివృద్ధికి జగన్ మోకాలడ్డుతున్నారని యనమల మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో వనరులను అన్ని విధాలా సమీకరిస్తూ, ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వాన్ని సక్సెస్‌ఫుల్‌గా నడుపుతుంటే జగన్ జీర్ణించుకోలేకపోతున్నారన్నారు. ప్రజల దృష్టిని మరల్చడానికి సరికొత్త నినాదాలతో మరోసారి మోసం చేయడానికి చూస్తున్నారని విమర్శించారు. అసలు రాజధాని ప్రాంత విస్తరణ, అభివృద్ధి ఎలా జరుగుతుందో జగన్ ముందుగా తెలుసుకుని మాట్లాడితే బాగుంటుందని హితవు పలికారు. ఈ సందర్భంగా హైదరాబాద్ నగరం ఎలా విస్తరించిందో ఆయన వివరించారు. గోల్కొండ నుంచి హైదరాబాద్, ఆ తర్వాత రెండవ నగరంగా సికింద్రాబాద్ కంటోన్మెంట్, చంద్రబాబు పునాది వేసిన హైటెక్ సిటీతో భాగ్యనగరం నలుదిశలా విస్తరించిందని... అమరావతి కూడా అదే రేంజ్‌లో మరో అద్భుత నగరంగా అభివృద్ధి చెందుతుందని ధీమా వ్యక్తం చేశారు. సీఆర్డీఏ (జ=ణూ) పరిధిలో గుంటూరు, విజయవాడ, మచిలీపట్నంతో పాటు ఏలూరు కూడా ఇమిడి ఉందన్నారు. ప్రశ్నించే వారిని అరెస్టు చేస్తున్నారని గగ్గోలు పెడుతున్న జగన్, అసెంబ్లీకి వచ్చి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే బాగుంటుందని, చట్టసభలకు వెళ్లకుండా వారం వారం బెంగళూరు ప్యాలెస్‌కు ఎందుకు వెళ్తున్నారని నిలదీశారు. ఆ ప్యాలెస్‌లోని రహస్యాలను జగన్ ప్రజల ముందు ఉంచాలని యనమల రామకృష్ణుడు డిమాండ్ చేశారు.

## మాంటిస్సోరి స్కూల్లో ఎస్పీఎల్ ఎన్నికలు ఘనంగా నిర్వహణ

ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి

విద్యార్థులకు ఓటు హక్కు విలువ, ప్రజాస్వామ్య ఎన్నికల విధానం గురించి అవగాహన కల్పించే లక్ష్యంతో తాళ్లపూ డి మాంటిస్సోరి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌లో సోమ వారం స్టూడెంట్ ప్రిఫెక్ట్ లీడర్ (ఎస్పీఎల్) ఎన్నికలను ఘనంగా నిర్వహించారు.పాఠశాల కరెస్పాండెంట్ వి.వి. అనీష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఎన్నికలకు ఎడ్యు కేంపస్ రూపొందించిన ప్రత్యేక ఎన్నికల సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించారు. నిజమైన ఎన్నికల ప్రక్రియను పోలి ఉండే విధంగా ఓటింగ్ నిర్వహించడంతో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తం పోటీలో ఎస్ పి ఎల్ అభ్యర్థులు గా పది మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలో బాలికలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రాముఖ్యత, బాధ్యతాయుతమైన నాయకత్వాన్ని ఎన్నుకునే విధానం గురించి వివరించారు. అనంతరం ఓట్ల లెక్కింపు పూర్తి చేసి విజేతలను ప్రకటించి ఎస్పీఎల్‌గా ఎంపిక చేశారు. పాఠశాల యాజ మాన్యం, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందిస్తూ, ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యతాయుతమైన పౌరస్ఫూర్తిని పెంపొందిస్తాయని తెలిపారు.







## శ్రీ విజేత లో
## భారత మాజీ ఉప ప్రధాని వర్ధంతి.

ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి

భారత దేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా శ్రీ విజేత హై స్కూల్ లో ప్రధానోపాధ్యాయులు డా జె వి ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులు బాబూజీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం బాబూజీ జీవిత విశేషాలను విద్యార్థులకు వివరించారు. మహనీయుల జీవితం విద్యార్థుల కు ఆదర్శనీయం అని తెలిపారు. కార్యక్రమం లో విద్యార్థులు, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

# సర్ ప్రక్రియపై సందేహాలు అయోమయంలో ఓటర్లు

- ఇంకా పలువురుకి అందని ఎమ్యునరేషన్ ఫారాలు.
- డోర్ టు డోర్ సర్వే చేపట్టాలంటున్న ఓటర్లు.

ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం.

రామచంద్రపురం నియోజకవర్గంలో అధికారుల ప్రకటనతో సర్ ప్రక్రియ పారదర్శకతపై నియోజకవర్గ ఓటర్లలో అయోమయ పరిస్థితి నెలకొంది. నియోజకవర్గ పరిధిలో చాలామంది ఓటర్లకు నేటికీ ఎమ్యునరేషన్ ఫారాలు అందకపోవడం పంపిణీలో బిఎల్ఓల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుంది . అయితే అధికారులు మాత్రం నియోజకవర్గ పరిధిలో చాలావరకూ సర్ ప్రక్రియ పూర్తి అయ్యిందని ప్రకటించడంతో అసలు ఏరీతిలో సర్ ప్రక్రియ జరిగిందని పలువురు ఓటర్లు ప్రశ్నిస్తున్నారు. అసలు ఎన్నికల అధికారుల నిబంధనలు పాటిస్తున్నారా అనే సందేహాలు వ్యక్తం మౌతున్నాయని ఇప్పటికీ పలుచోట్ల ఎమ్యునరేషన్ ఫారాలు అందని ఓటర్లు సందేహాలను వ్యక్తం చేస్తున్నారు.అధికారులు డోర్ టు డోర్ తిరిగి పంచవలసిన ఎమ్యునరేషన్ ఫారాలు అన్ని డోర్ల వద్దకు రావట్లేదని ఓటర్ల గుర్రుగా ఉన్నారు.సర్ ప్రోగ్రాం చేసే విధానాలు ఎలక్షన్ కమిషన్ ఆదేశాలు తూచా తప్పకుండా పాటించట్లేదని రాజకీయ పార్టీల సైతం గగ్గోలు పెడుతున్న పరిస్థితి రామచంద్రపురం నియోజకవర్గం పలుచోట్ల వెలుగు చూస్తోంది. జిల్లాలో ఆన్లైన్లో ఎంత శాతం డిస్ట్రిబ్యూషన్ అయిందని చూసుకోవడం తప్ప ఓటర్ల చెంతకు చేర్చాల్సిన ఎమ్యూనిరేషన్ ఫారాలు నిబంధన మేరకు పారదర్శకంగా చేరిందా లేదా అన్న విషయంపై అధికారులు దృష్టి సాధించాల్సి ఉండగా అది నియోజవర్గంలో పలు చోట్ల జరగటం లేదని తెలుస్తోంది. గత మూడవతేదినాటికే అందించాల్సిన ఎమ్యునరేషన్ ఇప్పటికీ పలుచోట్ల ఫారాల అందని కుటుంబాలకు సంబంధించిన ఓటర్లు గందరగోళం పరిస్థితిలో ఉన్నారు. ఈ సర్ ప్రక్రియ కార్యక్రమంలో ఫారం సిక్స్ సెవెన్ ఎయిట్ లు విషయంలో ఏ సవరణలు జరగక పోయినప్పటికిని, ఉన్న ఎమ్యూనరేషన్ ఫారం పూర్తి చేసి ఇవ్వడం కూడా విధివిధానాల ప్రకారం జరగట్లేదని ఈ ప్రకారం సర్ ప్రక్రియ తెలియజేస్తోందని పలువురు రాజకీయ నేతలు బాహాటంగానే చెబుతున్నారు. నియోజకవర్గంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ 2026 లో భాగముగా గతనెల 15 వతేది నుండి ఈనెల 14వ తేదీ వరకు ఈ సర్ ప్రక్రియ జరగవలసి ఉండగా ఇక కేవలం ఎనిమిది రోజులు మాత్రమే ఉండటంతో ఇప్పటికీ పలుచోట్ల ఎమ్యునరేషన్ ఫారాలు అందరని ఓటర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి సర్ ప్రక్రియపై నియోజకవర్గ పరిధిలో ఏ గ్రామంలో ఎక్కడ ఎమ్యూనిరేషన్ ఫారాలు అందింది లేదా అన్న విషయంపై డోర్ సర్వే చేసి ఆయా ఫరాలు అందించాలని ఓటర్లు కోరుతున్నారు. 42-రామచంద్రపురం అసెంబ్లీ నియోజకవర్గమునకు సంబందించి మొత్తము 239 పోలింగ్ కేంద్రాల పరిధిలోని మొత్తం ఓటర్లు 2,03,690 లకు బూత్ లెవెల్ అధికారులు ఈఫారాలు డిస్ట్రిబ్యూషన్ చేయాల్సిఉంది. అయితే అధికారులు చేసిన ప్రకటనలో బూత్ లెవెల్ అధికారులు హౌస్ టూ హౌస్ వెరిఫికేషన్ చేపట్టటం జరిగిందని తెలపడంతో ఈ విషయంపై ఫారాలు అందని పలువురు ఓటర్లు అయోమయ పరిస్థితిలో ఉన్నారు.

## ఓటర్ల జాబితా సవరణలో తాళ్లపూడి మండలం 66% పూర్తి

మిగిలిన 8 రోజుల్లో ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించాలని తహసీల్దార్ లక్ష్మీ లావణ్య విజ్ఞప్తి

ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి

ప్రత్యేక ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా తాళ్లపూడి మండలంలోని అన్ని గ్రామాల్లో ఇప్పటివరకు 66 శాతం ఎన్యూమరేషన్ ప్రక్రియ పూర్తయిందని మండల తహసీల్దార్ లక్ష్మీ లావణ్య తెలి పారు.మిగిలిన 8 రోజుల్లో ఓటర్ల పేర్ల చేర్పు, మార్పు, తొలగింపు ప్రక్రియ పూర్తి చేసుకునే అవకాశం ఉన్నందున అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. గ్రామాల్లో ఇంటింటికీ వస్తున్న బీఎల్‌వోలు, వీఎల్‌వోలు, సచివాలయ సిబ్బం దికి సహకరించి ఎన్యూమరేషన్ ఫారాలను పూర్తి చేసి అందజేయాలని విజ్ఞప్తి చేశారు. భారతదేశ పౌరుడిగా అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండాలని, నిర్ల క్ష్యం వల్ల ఓటు గల్లంతు కాకుండా అవసర మైన వివరాలను గడువులోపు అధికారులకు అందించాలని సూచించారు. పూర్తి సమాచా రం కోసం సంబంధిత బీఎల్‌వోలు, సచివాల య అధికారులు లేదా తహసీల్దార్ కార్యాల యాన్ని సంప్రదించాలని తెలిపారు.